

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 268 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, డిసెంబర్, 31, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో
# సీఎం రేవంత్ భేటీ

- సీఎం వెంట సీఎస్, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సత్య నాదెళ్ల నివాసంలో కలిసిన ముఖ్యమంత్రి
- స్కిల్ యూనివర్సిటీ మధ్య వారి మధ్య చర్చ...

**హైదరాబాద్,డిసెంబర్,30, తెలంగాణ పత్రిక :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని సత్యనాదెళ్ల నివాసానికి వెళ్లి నసీఎం ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.స్కిల్ యూనివర్సిటీ, ఏఐ క్లౌడ్ కంప్యూటింగ్‌పై వారి మధ్యచర్చ జరిగింది.
స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంపైసత్యనాదెళ్లతో చర్చించారు. అలాగే ఏఐ సిటీలోఆర్అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై కూడా చర్చ జరిగింది. క్లౌడ్‌కంప్యూటింగ్‌లో సెంటర్ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై చర్చజరిగింది. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ఎక్సలెన్స్‌లో కీలకపాత్ర పోషించాలని సీఎం కోరారు.
ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్స్ ఇవ్వాలని సీఎంవిజ్ఞప్తి చేశారు. అదేసమయంలో తెలంగాణలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రం విస్తరణపై కూడా చర్చ జరిగింది.

## పంజాబ్‌లో ఉద్రిక్తతలకు దారి తీసిన..
# రైతుల బంద్..
## 163 ట్రైన్స్ రద్దు..



- తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసిన పంజాబ్ రైతులు చేపట్టిన బంద్..
- రహదారులని నిర్బంధించి ఆందోళన చేస్తున్న రైతు సంఘాలు..
- 35 రోజులుగా నిరహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్

**చండీగఢ్,డిసెంబర్, 30 :** పంజాబ్ రైతులు చేపట్టిన బంద్ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. దీంతో చాలా చోట్ల రహదారులను బంద్ చేసి రైతులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు పోలీసులు నిరసనకారులను అడ్డుకుంటున్నారు. అయితే,రైతుల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం రియాక్ట్ కాకపోవడంతో సంయుక్త కిసాన్ మోర్చా,కిసాన్ మజ్దూర్ మోర్చా ఈబంద్‌కు పిలుపునిచ్చాయి. నేటి ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ బంద్ కొనసాగుతుందని రైతు సంఘాల ప్రతినిధులు చెప్పుకొచ్చారు..

ఇక,పటియాల-చండీగఢ్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల దగ్గర రైతులు ధర్నాకు దిగడంతో ఆ రూట్ లో భారీగా వాహనాలు ఆగిపోయాయి. అమృత్‌సర్ గోల్డెన్ గేట్ దగ్గర రైతులు పెద్ద సంఖ్యలో ఆందోళనకు దిగారు. బటిండాలోని రాంపుర్‌లో ప్రవేశ పాయింట్ల వద్ద రైతులు నిరసన చేస్తున్నారు. దీంతో పట్టణంలోకి రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. అలాగే, బంద్ నేపథ్యంలో అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలిగించమని రైతు సంఘాల నేతలు ఇప్పటికే ప్రకటించారు.ఎయిర్ పోర్టులకు వెళ్లే వారిని, జాబ్ ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి, ఆస్పత్రులకు వెళ్లేవారిని తాము అడ్డుకోమని తేల్చి చెప్పారు. మరోవైపు,రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దలేవాల్ చేపట్టిన నిరహార దీక్ష ఈరోజుకి 35కు చేరింది. వైద్య పరీక్షలకు దలేవాల్ నిరాకరిస్తున్నారు. ఇక, రైతుల బంద్‌తో ట్రైన్ సర్వీసుల పైనా పడింది. దీంతో పంజాబ్- ఢిల్లీ మధ్య 163 రైళ్లను క్యాన్సిల్ చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. దీంతో పంజాబ్‌లోని రైల్వే స్టేషన్లలో సరైన సమాచారం లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. టోల్‌ప్లాజా దగ్గర రైతులు ధర్నా చేయడంతో పాటియాల-చండీగఢ్ జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా బస్సులు రోడ్డెక్కలేదు. దుకాణాలు మూతపడ్డాయి. అమృత్‌సర్ పట్టణం ఎంట్రీపాయింట్‌గా ఉన్న గోల్డెన్‌గేట్ వద్ద రైతులు ఆందోళనకు దిగారు.భటిండాలో రోడ్ల దిగ్బంధం చేశారు. కేంద్రం రైతుల డిమాండ్లపై స్పందించడం లేదని నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత దల్లేవాల్‌కు మద్దతుగా బంద్ నిర్వహిస్తున్నారు. రైల్వే శాఖ వందేభారత్ సహా 150దాకా రైళ్లను రద్దు చేసింది. రైతు నేత దలేవాల్ పంజాబ్,హర్యానా సరిహద్దులో నెలరోజులుగానిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్షపై రైతు సంఘం నాయ కులపై ఇటీవల సుప్రీంకోర్టు మండిపడింది.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌లో
# యువతపై డబుల్ దాడులు..

- బిహార్ విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడాన్ని ఖండించిన ప్రియాంక గాంధీ..
- పరీక్షల్లో అవినీతి, పేపర్ లీక్‌లను అరికట్టడం డబుల్ ఇంజిన్ సర్కార్ మర్చిపోయింది: ప్రియాంక గాంధీ..



**పట్నా,డిసెంబర్, 30:** బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద ఆందోళన చేపట్టారు. వారిని అడ్డుకోవడానికి పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించింది. డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ చలిలో విద్యార్థులపై జల ఫిరంగులు ఉపయోగించడం, లాఠీఛార్జ్ చేయడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండు సార్లు స్టూడెంట్స్ పై దాడులకు దిగిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం నితీష్ ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా అభ్యర్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ యత్నిస్తుందని ప్రియాంక గాంధీ దుయ్యబట్టారు.

## మన్మోహన్ సింగ్‌కు
# భారతరత్న ఇవ్వాలి..
## అసెంబ్లీలో రేవంత్ సర్కార్ తీర్మానం


- మద్దతు తెలిపిన విపక్ష బీఆర్ఎస్ పార్టీ
- దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి
- భారతరత్న అవార్డుకు పూర్తి అర్హులన్న కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్, 30, తెలంగాణ పత్రిక :** వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల కన్నుమూసిన భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న' ప్రకటించాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి విపక్ష బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదారని ప్రశంసించారు.
1991-96 మధ్య దేశఆర్థిక వ్యవస్థను వృద్ధిబాట పట్టించారని కొనియాడారు. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని,వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖమంత్రిగా, ఆర్బీఐ గవర్నర్‌గా ఎనలేని సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా పనిచేశారని చెప్పారు. దేశానికి విశిష్ట సేవలు అందించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. విపక్షనేత,మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ప్రకటించారు. దేశఅత్యున్నత పౌరపురస్కారానికి మన్మోహన్ సింగ్ పూర్తి అర్హులు అని పేర్కొన్నారు.

## పుతిన్ క్షమాపణతో సంతృప్తి చెందని అజర్ బైజాన్ అధ్యక్షుడు

కజకిస్తాన్ లో కూలిపోయిన అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం
అజర్ బైజాన్ అధ్యక్షుడు అలియేవ్‌కు క్షమాపణ
నేరాన్ని అంగీకరించాల్సిందే: అలియేవ్



**గ్రోజ్నీ,డిసెంబర్, 30:** గ్రోజ్నీ నగరంలోని పరిస్థితుల కారణంగా అజర్ బైజాన్ ఎయిర్ లైన్స్ విమానం కూలిపోవడం పట్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అజర్ బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ కు క్షమాపణలు చెప్పడం తెలిసిందే. అయితే, పుతిన్ క్షమాపణల పట్ల అలియేవ్ ఏమాత్రం సంతృప్తి చెందినట్టు కనిపించడంలేదు. రష్యా గడ్డపై నుంచి జరిగిన కాల్పుల కారణంగానే తమ విమానం కూలిపోయిందని ఆయన ఆరోపించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందే అయినా, ఆ ప్రమాదానికి గల కారణాన్ని దాచేందుకు రష్యా ప్రయత్నించిందని అన్నారు. పైగా, ప్రమాద ఘటనపై తప్పుదారి పట్టించే కథనాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. చేసిన తప్పును రష్యా అంగీకరించాల్సిందేనని అలియేవ్ స్పష్టం చేశారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడి
# 43 మంది మృతి



**న్యూఢిల్లీ, డిసెంబర్, 30:** హమాస్ ఉగ్రవాదులపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగు తున్నాయి. ఉత్తర గాజాలోని హమాస్ చివరి కమాండ్ కంట్రోల్‌గా భావిస్తున్న కమల్ అద్వాన్ఆసుపత్రిపై నిన్న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్)భీకర దాడులు జరిపింది. అలాగే,జబా లియా,హెూనస్,లాహియా ప్రాంతాల్లోనూ దాడులకు దిగింది. ఈదాడుల్లో మొత్తం గా 43మంది మృతిచెందారు

## రేవంత్ రెడ్డికి అల్లు అర్జున్‌కు
# ఎక్కడో చెడినట్లుగా ఉంది...
## ఎవరూ చెప్పడం లేదు: బండి సంజయ్



**హైదరాబాద్,డిసెంబర్, 30, తెలంగాణ పత్రిక :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, సినీ నటు డు అల్లు అర్జున్‌కు ఎక్కడో చెడినట్లుగా తనకు అనుమానం కలుగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కానీ ఎక్కడ చెడిందో ఇద్దరిలో ఎవరూ చెప్పడం లేదన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... సంధ్య థియేటర్ ఘటన, నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని, అలాంటప్పుడు అసెంబ్లీలో చర్చ ఎందుకని ప్రశ్నించారు. పుష్ప-3 సినిమా రాకముందే సీఎం రేవంత్ రెడ్డి పుష్ప-3ని చూపించారని చురక అంటించారు. ఈ సినిమాకు 1,700 కోట్ల కలెక్షన్లు వచ్చాయని, జాతీయస్థాయిలోనూ ఈ సినిమాకు పేరు వచ్చిందన్నారు. తెలంగాణలో చాలామంది హీరోలు ఉన్నారని... కానీ అల్లు అర్జున్ పట్ల ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. వారి మధ్య ఎక్కడో చెడిందన్నారు.

## దయచేసి కేసీఆర్ ప్రస్తావన వద్దు..
# సభలో హరీష్‌కు పొన్నం వినతి

*కేసీఆర్ నాయకత్వంలో పీవీకి భారతరత్న ఇవ్వాలని ఇదే అసెంబ్లీలో తీర్మానం..*
*కేంద్రం కూడా స్పందించి పీవీకి భారతరత్న ఇచ్చింది..*
*మన్మోహన్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ చించేసినా ప్రధానిగా ఆయన మాట్లాడలేదు..*
*మన్మోహన్ హయాంలోనే తెలంగాణ ఆవిర్భావం: హరీష్ రావు*



**హైదరాబాద్,డిసెంబర్, 30, తెలంగాణ పత్రిక :** దేశానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి అనూహ్యంగా ఎదిగారన్నారు. అసెంబ్లీలో మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానం సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో పీవీకి భారతరత్న ఇవ్వాలని ఇదే అసెంబ్లీలో తీర్మానం చేశాం. కేంద్రం కూడా స్పందించి పీవీకి భారతరత్న ఇచ్చింది. హైదరాబాద్‌లో కేసీఆర్ పీవీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయనను మా పీవీగా, టీవీగా గౌరవించాం. కాంగ్రెస్ ఓటమికి సంస్కరణలే కారణమని ఏఐసీసీలో చర్చించినా మన్మోహన్ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. మన్మోహన్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ చించేసినా ప్రధానిగా ఆయన మాట్లాడలేదని తెలిపారు.

# వసంత్ విహార్ ఫేస్ వన్ కాలనీలో తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభించిన

## బీఎంసీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో:బడంగపేట మున్సిపాలిటీ 28వ డివిజన్లోని వసంత్ విహార్ ఫేస్ వన్ కాలనీలో తాగునీటి పైపులైన్ పనులు బీఎంసీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మరియు స్థానిక సంఘం సభ్యులు పాల్గొన్నారు. అర్జున్, కాంట్రాక్టర్ను వెంటనే వాటర్ లైన్ పనులు పూర్తి చేసి, ప్రజలకు మంచినీళ్లు అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఏ. క్రిష్ట రెడ్డి, ఏస్. శ్రీనివాస్ రెడ్డి, వేణు, అమడాపురం రాజు గౌడ్, నరిమళ్ళ శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, కాలనీవాసులు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందించి అర్జున్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజు గౌడ్ మాట్లాడుతూ, "అడిగిన వెంటనే అభివృద్ధి పనులను కార్పొరేటర్ నెరవేర్చించడం మాకు చాలా ముఖ్యమైందని, మున్ముందు కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని, వారికి సాయి శక్తుల శుభాకాంక్షలు తెలపడంతో పాటు, వెంట ఉంటూ నడుస్తామనే ఆశాభావంతో ఈ కార్యక్రమానికి తమ మద్దతును ప్రకటించారు."

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనూచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

## - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్

## - భారత పౌరులకు వెంటనే క్షమాపణ చెప్పాలని దిష్టిబొమ్మ దగ్ధం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- సోమ వారం రోజున స్థానిక కొత్తగూడ మండల సెంటర్లో, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు, బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి, నిరసన తెలియజేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ. ఈ సందర్భంగా ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, పార్టీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్యలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో, బిజెపి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.. హోం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలని, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా, అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం,హోదాకు తగదని ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీయటమేనని, అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం విచారకరం అని అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలపై రుద్దుతూ.. దేశంలో మత ఘర్షలకు రెచ్చగొట్టుతూ, హిందూ మతం వాదాన్ని దేశంలో ప్రచారం చేస్తూ, దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై, ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమైనవని వారు అన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తోందని అన్నారు. నాయకులు పసునూరి రాజమల్లు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ కొత్తగూడ మాజీ జడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, రామ్ సింగ్, తోలం నిర్మల, మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, సువర్ణపాక నరసయ్య (బాబీ), సుధాకర్, గట్టి సాంబయ్య, మేడ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణకు చర్యలు

## షాద్ నగర్ పట్టణంలో కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపినఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కమిషనర్ వెంకన్నలు



తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో:ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, మల్లికార్జున కాలనీకి చెందిన చిన్నారులు లక్కాకుల రమ్య, గాయత్రి, రవళి ఎమ్మెల్యే శంకర్ కు హాలో షాద్ నగర్ మీడియా ద్వారా కుక్కల బెడద గురించి విన్నవించారు. అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే శంకర్, వెంటనే ఈ సమస్యపై స్పందించి స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో మాట్లాడారు. ఈ సందర్భంలో, కమిషనర్ వెంకన్న కుక్కల బెడద నివారణపై పలు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శంకర్ మీడియాకు తెలిపారు. సోమవారం నుంచి కుక్కల సంతాన నియంత్రణ కేంద్రం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించారు. ఫరూక్ నగర్ శివారులో బొబ్బిలిచెరువు సమీపంలో కుక్కల సంతాన నియంత్రణ కేంద్రం ఏర్పాటుకు వనరులను పరిశీలించారు. కమిషనర్ ప్రకారం, ఈ కేంద్రంలో ప్రతిరోజు కుక్కలకు ఆపరేషన్లు చేయడానికీ సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయని, వీటిని నిర్వహించేందుకు ఏడబ్ల్యూబీఐ మార్గదర్శకాలను పాటించనున్నట్లు తెలిపారు. ఈ చర్యలకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేశామని, నిర్మాణాలు ప్రారంభమయ్యే ఉంటాయని కమిషనర్ చెప్పారు. చిన్నారులు రమ్య గాయత్రి, రవళి కోరిన వెంటనే ఎమ్మెల్యే శంకర్, మున్సిపల్ అధికారులు వీధి కుక్కల బెడద నివారణ కోసం తీసుకుంటున్న చర్యలను సానుకూలంగా స్వీకరించి, శంకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

## - ఎన్టీఆర్ నగర్ ట్రిబుల్ వన్ ప్రభుత్వ నీ వెంటనే సర్వే చేయాలి



నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి) దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం అధ్యక్షతన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ,ఈ కార్యక్రమంలో పాల్గొని నర్సంపేట లోని ఎన్టీఆర్ నగర్ ట్రిబుల్ వన్ ప్రభుత్వ భూమిలో కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇల్లు లేని దళిత ప్రజలు ఈ సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్నారు అప్పటినుండి ఎండకు ఎండుకుంటూ వానకు తడుచుకుంటూ చలికి వణుకుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు మరి అప్పటి ప్రభుత్వము నిరుపేదలైన ఎస్ఎస్సి బిసి మైనార్టీలకు ఇల్లు నిర్మిస్తానని మాట ఇచ్చినారు కానీ ఆ ప్రభుత్వం మారడంతో ఈ ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది కనుక ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుకోవడం జరుగుతుంది . ఈ కార్యక్రమములో ఇరుకుల శీను అల్లం రాజక్క గండికోట సమ్మక్క బాధావత్ సక్రు సామంతుల మౌనిక నాగిశెట్టి బిక్షపతి గనిపాక అశోక్ ముద్దు కోమల మంద కమలమ్మ ఎండి యాకుపాషా ఎండి అజీజ్ లక్క మమత నిమ్మల సంధ్య ముద్దు మమత భూసాని లక్ష్మి జన్ను పుషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాలన మీద పట్టు లేక ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30:తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన మీద పట్టులేక ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకుల పై కేసులు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు ఏడాది కాలంగా ప్రజా పాలన అంటూ బీ రాలు.పలికిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు సరియైన పద్ధతి లో అందించలేదని ముఖ్యమంత్రి మంత్రులు చేసే ప్రకటన లు విరుద్ధంగా ఉంటూ ప్రజలను గందరగోళ పరిస్థితులకు నెట్టబడ్డాయని. అన్ని పథకాలకు సబ్. కమిటీ లని. వాయిదాలు. ప్రకటిస్తూ కాలయాపన చేస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొదలు పెట్టారని. అన్నారు.కుల గణన పేరుతో కొంతకాలం మభ్యపెట్టారని ఇప్పుడు మరుగున పడె శారని బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రకటించారాదనీ అన్నారు. రెండు లక్షల రుణ మాఫీ చేయకపోను నాలుగవా విడుతలో ప్రకటించిన రుణమాఫీ రైతులకు తమ ఖాతాలో డబ్బులు జమ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరిగిన సమాధానం చెప్పే వారే కరువైయారని అన్నారు. ఈ పరిస్థితిని గమనించిన ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటేసే పరిస్థితి లేదని అన్నారు. భారత మాజీ ప్రధాని. ఆర్థిక సంస్కర్త. మన్మోహన్ సింగ్ సంతాపాన్ని తెలియ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్.గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, కొండగడుపుల వెంకటేష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు

# అవగాహన కలిగి యుండాలి

## డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్- -ప్రభుత్వ పథకాలను దళితులు సద్వినియోగం చేసుకోండి.- తహసిల్దార్ చల్ల ప్రసాద్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ కుల వ్యవస్థలో రాజ్యాంగం దళితులను, గిరిజనులను ఇతర కులాలతో సమానంగా జీవింప జేసిందని, ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించి, కులాల మధ్య అసమానతలను తొలగించే విధంగా కులాల కతీతంగా భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు దారుడికి ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి ఆంక్షలు లేకుండా మంజూరి చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ కోరారు. సోమవారం మడిపల్లి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) ఫజీల్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చల్లప్రసాద్ మాట్లాడుతూ దళితులు తమ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. గ్రామంలో బాల కార్మికులు, వెట్టి చాకిరి ఉందా? అని, దళిత వాడలలో కరెంటు, మంచినీటి, డ్రైనేజి సమస్య ఉన్నదా ? అదే విధంగా జోగిని, భానమతి గురించి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కొసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పథకాలను అందిస్తామని అన్నారు. దళిత వాడలో మంచి నీటి సమస్య, ప్రమాద కర ఇనుప కరెంట్ పోల్ సమస్యపై కరెంట్ అధికారులతో మరియు మండల యంపివో కి ఫోన్ లో సమస్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో భూమి సమస్యలు సాదాబైనామా సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చిన వాటిని క్షేత్ర స్థాయిలో పరిక్షించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. దళితులను ఇతర కులాల వారు సమానంగా చూడాలని కుల వివక్షత చూపుతే చట్ట రీత్యా నేరమన్నారు. మనషులందరూ సమానమేనని ఆ దిశగా అందరూ అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఫజిల్ , గ్రామ మాజీ సర్పంచులు కాందారి బాగ్యలక్ష్మి కృష్ణ మూర్తి, చిర్ర సుమలత విజయ్ కుమార్, దళిత వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల రవిందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, ఉప సర్పంచ్ బుర్ర రంజీత్, వార్డ్ సభ్యులు చిట్యాల బాలరాజు, బాల చందర్, రాజు, కిరణ్, పరుశరాములు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పంచాయితి సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ ధర్నాను

# విజయవంతం చేయండి- (సి ఐ టి యు )



తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి డిసెంబర్ 30 తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల చలో హైదరాబాద్ ఇందిరా పార్కు ధర్నా కార్యక్రమాన్ని . నిర్వహిస్తున్నామని. ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పానగల్ మండల నాయకురాలు సంధ్య. కవిత. పర్మిషన్ కోరుతూ డాక్టర్ శ్రీకాంత్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కవిత సంధ్య. లు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అర్హత గలిగిన ఆశ వర్కర్లకు ఏఎన్ఎం గా గుర్తించాలని. ఇప్పుడు ఇస్తున్నటువంటి పారితోషకం అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే వేతనాలు పెంచడం జరిగిందని, ఫిక్స్ వేతనం వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమావేశంలో ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశ వర్కర్ల అనేక సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 15 నుంచి31 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బస్సు యాత్ర రేపు నిర్వహించి రేపు ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభను హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర నిర్వహిస్తున్నాం. సభకు ముఖ్య అతిథులుగా. సిఐటియు, జాతీయ అధ్యక్షురాలు కే హేమలత గారు పాల్గొంటా ఉన్నారు కాబట్టి జిల్లాలోని ఆశ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## అక్రమ మట్టి దందాలను ఆపాలి

# - పర్యావరణాన్ని కాపాడాలి



బెల్లంపల్లి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర్లో,ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ కు సంబంధించిన భూముల్లో నుండి ట్రాక్టర్లతోటి అక్రమంగా మట్టి తరలిస్తూ చదునుగా ఉన్న భూమిని గుంటలు చేస్తూ లక్షలాది రూపాయల మట్టి దందా ట్రాక్టర్ యజమానులు చేస్తున్నారు వెంటనే ఈ మట్టి తరలింపును ఆపించగలరని ఎన్సి పి ఐ యు నాయకులు తాసిల్దార్, ఎమ్మార్వో, జోష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర్లో,ఫుడ్ ప్రాసిసింగ్ యూనిట్ కి సంబంధించిన భూమిలో నుండి కొన్ని నెలల నుండి ట్రాక్టర్ యజమానులు అక్రమంగా మట్టిదందా చేస్తున్నారని ,ప్రభుత్వ అనుమతి ఇచ్చినట్టు విచ్చలవిడిగా ఈ మట్టిదందా పట్టపగలు చేస్తున్నారని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు అక్రమ మట్టి దందా కొనసాగిస్తూ లక్షలాది రూపాయలను సంపాదించుకుంటున్నారని, ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా మట్టి దందా రోజుకు 20 నుండి 30 ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న కూడా సంబంధిత అధికారులు ఎవరు కూడా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని,అక్రమ మట్టి దందాను ఆపడం లేదని,ఈ అక్రమ మట్టి దందా వల్ల పర్యావరణం దెబ్బతింటుందని,ఇండ్ల ముందు నుండి ఈ మట్టి ట్రాక్టర్లు పోవడం వల్ల ఈ మట్టికి ఎగిరి ప్రజల కళ్ళల్లో పడుతుందని అంతేకాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సందర్భంగా వారు తెలిపారు.

## మా భూములకు యజమాన

# హక్కులు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): గత మూడున్నర దశాబ్దాల క్రితం ఆగస్టు 21, 1985 వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భీమారం గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుమారు 82 కుటుంబాలకు కత్తి గట్టు ప్రాంతంలోని సర్వే నంబర్స్ 340, 354, 340/66, లో గల 70 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని అర్హులైన వారి అందరికీ ఒక్కొక్క కుటుంబానికి 15 గుంటల చొప్పున ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ పుస్తకాలు మరియు శాశ్వత యాజమాన్య పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ భూమి యొక్క పహానిల లో వీరి పేర్లు కలిగి ఉన్నారు. ఇట్టి భూమిపై అప్పటినుండి ఈ కుటుంబాల వారు యాజమాన్య హక్కులను కలిగి వర్షాకాలం పంటలు పండించుకున్నాము. ఈ భూమిలో నుండి కొందరు ఆడపడుచులకు పసుపు కుంకుమల కింద భూమి రాసి ఇవ్వడం జరిగింది. 2014లో తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్లో తెలంగాణ పాస్ బుక్ కోసం మండలంలో పలుమార్లు దరఖాస్తు కూడా పెట్టుకున్నాం. ఈ ప్రాంతం గుండా ఓ ఆర్ ఆర్ రోడ్డు మంజూరు అవ్వడం తో అప్పటి పాలక వర్గాల పాలకులు ఈ ప్రాంతంపై ఈ భూములను ఆక్రమించుకోవాలని 2017 లో ఈ ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వస్తుందని బూటకపు వార్తలు ప్రచారం చేసి అప్పటి ఎమ్మార్వో ఉమారాణి ద్వారా 12/01/2017 వ రోజున ఈ భూమి యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది.దీనిపై మేమంతా స్పందిస్తూ అప్పటి నుండి మండల తహశీల్దార్లను కలిసి మాకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తూ పలుమార్లు విన్నవించుకోవడం జరిగింది. ఈ భూమిలో నుండి ఓ ఆర్ ఆర్ వెళ్లడం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు భూమి కోల్పోయిన వారికినష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగింది. ఈ భూములను నమ్ముకొని ఉన్న మా దళిత కుటుంబాలకు దయ తలచి ఆ భూములకు సంబంధించిన తెలంగాణ పాస్ బుక్కులు, యాజమాన్య హక్కులు మాకు కల్పించాల్సిందిగా మా శాసనసభ్యులను ప్రాదేయపడడం జరిగినది. కానీ మాకు న్యాయం జరగడం లేదు కావున మా పేర్లు భూ మాత లో పొందుపర్చి మాకు న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట సమితి, బీమారం గ్రామం అధ్యక్షులు సంగాల కోటేశ్వర్, సెక్రేటరి పరమేశ్,కోశాదికారి పాల్,ఉపాధ్యక్షులు యాదగిరి,జాయింట్ సెక్రటరి కిషన్,జాయింట్ ట్రేజరర్ క్రాంతి కుమార్,కార్యవర్గ సభ్యులు యూద, జయ ప్రకాష్, రమేష్, బుజ్జమ్మ, శుశీల, నిర్మల, రాజేష్, మణిరాజు,గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి చర్ల వీరస్వామి, సమ్మయ్య మార్క వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పరువుచేటు పనులు!

అంతర్జాతీయంగా సంచలనం సృష్టించే హత్యలూ, హత్యాయత్నాలూ ఒక్కోసారి ఉలిక్కిపడేలా చేస్తాయి. వాటి వెనక ప్రభుత్వాల ప్రమేయం ఉన్నదన్న అనుమానాలు తలెత్తితే అవి మరింత ఆసక్తిని రేకెత్తిస్తాయి. చాలా సందర్భాల్లో అవి దేశాలమధ్య చిచ్చు రేపుతాయి. ఇలాంటి ఆపరేషన్లను గుట్టుచప్పుడు కాకుండా చేయడంలో ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ ఆరితేరింది. చేతికి నెత్తురంటకుండా, సాక్ష్యాధారాలేమీ మిగలకుండా ప్రత్యర్థులను మట్టుబెట్టడంలో ఆ సంస్థ తర్వాతే ఎవరినైనా చెప్పుకోవాలి. అలాంటి ఉదంతంలో ఇప్పుడు మన దేశం పేరు వినబడటం ఆశ్చర్య కరమే. అమెరికాలో స్థిరపడిన ఖలిస్తాన్ వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపై హత్యాయత్నం కేసులో అమెరికాలో దాఖలైన తాజా నేరారోపణ పత్రం ప్రస్తుతం ప్రకంపనలు సృష్టిస్తోంది. నిజానికి ఏడాదికాలంగా ఆ పంచాయతీ నడుస్తోంది. నేరుగా భారత్‌ను నిందించక పోయినా నిరుడు మే నెలలో దాఖలు చేసిన నేరారోపణ పత్రం తమ గడ్డపై తమ పౌరుడిని హత్య చేసేందుకు జరిగిన ప్రయత్నం వెనక 'భారత ప్రభుత్వంలో పనిచేసే ఒక ఉద్యోగి ప్రమేయం ఉన్నద'ంటూ ఆరోపించింది. అప్పట్లో ఆ ఉద్యోగి పేరు వెల్లడించకుండా 'సీసీ 1'గా మాత్రమే ప్రస్తావించింది. కానీ శుక్రవారం అమెరికా న్యాయశాఖ అతని పేరు వికాస్ యాదవ్ అనీ, భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా)లో ఇంతక్రితం పనిచేశాడనీ వెల్లడించింది. వికాస్ యాదవ్ ప్రస్తుతం భారత ప్రభుత్వ ఉద్యోగి కాదని నేరారోపణ పత్రం చెప్పటం... భారత ప్రభుత్వం ఈ కేసులో తమకు సహకరిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అనటం ఉన్నంతలో ఊరట. తమ దేశంలో స్థిరపడిన ఖలిస్తాన్ వేర్పాటువాద నాయకుడు హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉన్నదని ఒకపక్క కెనడా ఆరోపిస్తున్న తరుణంలో అమెరికా సైతం ఇదే తరహా ఆరోపణ చేయటం గమనించదగ్గది. ఎన్నికల్లో సిక్కు ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని కెనడా ప్రధాని ట్రూడో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొట్టిపారేసిన మన దేశానికి తాజా పరి ణామం ఇబ్బంది కలిగిస్తుందనటంలో సందేహం లేదు. ఎందుకంటే గురుపత్వంత్‌ను హతమార్చటానికి ఏమేం చేయాలో నిందితులు చర్చించుకున్న సందర్భంలోనే నిజ్జర్ హత్యను జయప్రదంగా పూర్తిచేయటం గురించిన ప్రస్తావన వచ్చింది. ఇలాంటి వ్యవహారాలు చక్కబెట్టే వారికి వేయి కళ్లుండాలి. తాము ఎవరిని సంప్రదిస్తున్నామోక్షుణ్ణంగా తెలిసివుండాలి. కానీ ఆ సమయంలో రా సీనియర్ అధికారిగా ఉన్న వికాస్ యాదవ్ మాదకద్రవ్య ముఠాలతో సంబంధాలుండే నిఖిల్ గుప్తాకు గురుపత్వంత్‌ను అంతంచేసే బాధ్యత అప్పగించటం, గుప్తా దాన్ని కాస్తా కిరాయి హంతకుడనుకున్న మరో వ్యక్తికి ఇవ్వటంతో కథ అడ్డం తిరిగింది. నిఖిల్ గుప్తా చెక్ రిపబ్లిక్‌లో దొరికిపోవటం, అతన్ని ఆ దేశం అమెరికాకు అప్పగించటం పర్యవసానంగా మొత్తం పథకం బట్టబయలైంది. కిరాయి హంతకుడనుకున్న వ్యక్తి కాస్తా అమెరికా మాదకద్రవ్య నిరోధక విభాగం ఏజెంటు. ఆ సంగతి తెలియక హత్య కోసం అతనితో లక్ష డాలర్లకు కాంట్రాక్టు కుదుర్చుకోవటం, అందులో 15 వేల డాలర్లు చెల్లించటం నిఖిల్ గుప్తాతోపాటు వికాస్ మెడకు చుట్టుకుంది. అది మన దేశ ప్రతిష్ఠకు కూడా మచ్చ తెచ్చింది. వికాస్ సాధారణ అధికారి కాదు. రా సంస్థకు ముందు ఆయన సీఆర్‌పీఎఫ్‌లో పనిచేశాడు. వికాస్‌ను సర్వీసునుంచి తొలగించి అతనికోసం గాలిస్తున్నామని మన ప్రభుత్వం ఇచ్చిన వివరణకు అమెరికా సంతృప్తి చెందింది. 'రా'లో ఉన్నతాధికారులకు చెప్పకుండా వికాస్ యాదవ్ ఇలాంటి పెదధోరణులకు పాల్పడ్డాడని మన ప్రభుత్వం చెబుతోంది. విదేశాల్లో గూఢచర్యం ఆషామాషీ కాదు. అలాంటి పనిలో నిమగ్నమైవుండేవారు ఉన్నతాధి కారులకు తమ కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు వర్తమానం అందిస్తే వేరే విషయం. చెప్పినా చెప్ప కున్నా అంతా సవ్యంగా జరిగితే రివార్డులు దక్కవచ్చేమో. కానీ వికటిస్తే ఆ అధికారితోపాటు దేశం పరువు కూడా పోతుంది. గురుపత్వంత్ ఖలిస్తాన్ వేర్పాటువాదే కావొచ్చు. ఆ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తే అయివుండొచ్చు. మన దేశంలో కేసులుంటే తమకు అప్పగించాలని అమెరికాను కోరాలి. ఆ దేశ పౌరుడిగా అక్కడే స్థిరపడిన వ్యక్తిపై అంతకుమించి ఏదో సాధించాలను కోవటం తెలివితక్కువతనం. అసలు ఒక వ్యక్తిని భౌతికంగా లేకుండా చేసినంత మాత్రాన ఉద్యమం ఆగిపోతుందా? అతని సహచరులు భయకంపితులై ఉద్యమానికి దూరమవుతారా? ఏం సాధిద్దా మని వికాస్ ఇలాంటి పనికి సిద్ధపడ్డాడో తేల్చటం అవసరం. వికాస్ యాదవ్ విషయంలో ఇంత పట్టుదలగా పనిచేస్తున్న అమెరికా చరిత్ర కూడా తక్కువేమీ కాదు. 2003 నాటి రవీందర్ సింగ్ వ్యవహారమే ఇందుకు ఉదాహరణ. 'రా'లో సంయుక్త కార్య దర్శిగా ఉన్న రవీందర్ అమెరికా గూఢచార సంస్థ సీఐఏకు డబుల్ ఏజెంటుగా పనిచేసి పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ వగైరా దేశాల్లో రా కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం అందజేశాడు. తనసంగతి బయటపడిందని గ్రహించగానే కుటుంబంతో సహా మాయమై అమెరికాలో తేలాడు. వారికి అక్కడ మారు పేర్లతో పాస్‌పోర్టులు కూడా మంజూరయ్యాయి. విచిత్రంగా మన దేశం అతన్ని అప్పగించాలని పట్టుబట్టలేదు. ఉద్యోగంనుంచి తొలగించి అధికార రహస్యాల చట్టం కింద కేసు పెట్టడంతో సరిపెట్టింది. 2016లో ఒక రోడ్డు ప్రమాదంలో రవీందర్ మరణించాడని అంటున్నా దాన్ని ధ్రువీకరించే సమాచారం మన ప్రభుత్వం దగ్గరలేదు. మొత్తానికి గూఢచర్యం వికటిస్తే ఏమవుతుందో వికాస్ యాదవ్ ఉదంతం తెలియజెబుతోంది.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు- నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పోలీసుల వారి సూచనలు, నిబంధనలు....

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం,నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం.వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ప్రభుత్వ,ప్రవేట్ ఆస్తులపై, రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.లి మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు.

బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని,ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు

# న్యూ ఇయర్ వేడుకల్లో గంజాయి, డ్రగ్స్ అనేవి వినిపించినా-కనిపించినా చర్యలు కఠినంగా ఉంటాయి

**- న్యూ ఇయర్ వేడుకలను జిల్లా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి-31 రాత్రి విస్తృతంగా తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు-నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 30:– నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ఈనెల 31న రాత్రి నిర్మల్ జిల్లాలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ వంటి పట్టణాలతోపాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు.పోలీస్ వారి సూచనలు 1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం. 2) మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలిస్తారని, కావున యువత ఎవరూ కూడా త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. 3) త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు. 4) అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి. 5) మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము. 6) గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయవద్దని తెలిపారు. అలా జిల్లా పోలీసులకి సహకరించాలని ఉన్నతాధికారి డా. జి. జానకి షర్మిల తెలిపారు.

# మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– డిసెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో, మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పోటీ పరీక్ష గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో, ఈ కార్యక్రమాన్ని మండల సోషల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ జి.చంద్రమౌళి నిర్వహించారు. మండలంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చందా, ఉమారాణి, సులోచన, రవి, అశోక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ పాల్గొన్నారు. ఈ పరీక్షలో ప్రథమ స్థానం బి. సావిత్రి జెడ్పిహెచ్ఎస్ పొనుగోడు, ద్వితీయ స్థానం డి. దేవేందర్ బాలుర ఉన్నత పాఠశాల గూడూరు, తృతీయ స్థానం జి. దివ్య ఎం జె పి గురుకులం గూడూరు లు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు



జనవరి 4న మహబూబాబాద్ లో, జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాట పరీక్షలు పాల్గొంటారు. విజేతలను మండల విద్యాశాఖ అధికారి జె. రవికుమార్ అభినందించారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి




మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక ):పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ ఎగతాళి చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షావెంటనే రాజీనామా చేయాలని సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా హెూం శాఖ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడిన తీరు ఒంటినిండా మనువాదం భావాలను నింపుకొని అంబేద్కర్ను అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరాణి కించపరచడమేనని అన్నారు ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం ఇలా అవమానిస్తూ మాట్లాడటం సరి అయినది కాదని అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, మల్లారెడ్డి, సైదులు, కిన్నెర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



బెల్లంపల్లి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక :బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం మున్సిపల్ 33వ వార్డులో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేశారు. సర్వేకు వచ్చే వార్డు ఆఫీసర్, కమిటీ సభ్యులకు ప్రజలు సహకరించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కౌన్సిలర్ పోలు ఉమాదేవి, పోలు శ్రీనివాస్ కోరారు.

# కాంగ్రెస్ మోసపు హామీలు నమ్మవదు:బిజెపి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 30: త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరోసారి మోసం చేయడానికి సంక్షేమ పథకాలు తెరపైకితెస్తోందని బి జె వై ఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్లాల్ విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఆ పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ..మహిళలకు రూ.2500 ఇవ్వలేదని,రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, అర్హతలను బట్టి నిరుద్యోగులకు సహాయం చేయలేదని,డబుల్ బెడ్ రూం ఇండ్లు పంచ లేదన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచకుండా కాలయాపన చేస్తూ మభ్యపెడుతున్నారన్నారు. కాంగ్రెస్ అసత్య హామీలను ప్రజలు నమ్మొద్దని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు వద్ది భవాని ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు,పర్నె ప్రభాకర్ రెడ్డి,తోట రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు చేపడుతామని తెలిపారు.ప్రతిష్టిత నాయకుల మధ్య ఈ సమావేశం మరింత సానుకూలతను అందించింది,జనంపల్లి అనిరుధ్ రెడ్డి , జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తో చర్చలు జరిపారు.

# 31 సందర్బంగా బకెట్ బిర్యానీ ఆఫర్




తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం. డిసెంబర్ 30:కొడిమ్యాల మండలనికి చెందిన కైరా హరి ప్రకాష్ అనే యువకుడు, పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరాన్ని స్వాగత్తిస్తూ, సరి కొత్త ఆఫర్ కొడిమ్యాల మండల ప్రజలకి బిర్యానీ తక్కువ ధరకే అందిస్తున్నాడు, మాములు సమయంలో 120 సింగిల్, 180 ఫుల్ ఉండగా, కొత్త సంవత్సరానికి 99 రూపాయలు ఈ ఆఫర్ వినియోగదారులకి అందిస్తూ మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.రూమల్ రోటీ 30 ఉండగా, కొత్త సంవత్సరం సందర్భంగా 15 రూపాయలు మాత్రమే ఉందని తెలిపారు.

## గ్రామాల్లో దళితులు అభివృద్ధి పనులు చేయొద్దా...?

# దళితులంటే ఎందుకు అంత చిన్న చూపు

తెలంగాణ పత్రిక,సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 30: గ్రామాల్లో దళితులు అభివృద్ధి పనులు చేయొద్దా... గ్రామాల్లో దళితులు అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు ఇవ్వడంలో ఎందుకింత ఇబ్బందులు పెడుతున్నారని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తుడుము సుభాష్ సోమవారం జిల్లా కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక చొరవతో ఖమ్మంపల్లి గ్రామానికి పలు అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయి. అందులో భాగంగానె గ్రామ పెద్దల సమక్షంలో తీర్మాణాలు చేసుకొని గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేశారు.. పనులు పూర్తి అనంతరం సంబంధిత అధికారులు ఎంబీలు సైతం పూర్తి చేశారు. అధికారులు ఎంబిలు పూర్తి చేయడంతో బిల్లులు సైతం మంజూరై పంచాయతీ బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి. బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు ఉన్నప్పటికీ సంబంధిత వ్యక్తికి బిల్లులు



చెలించడంలో పంచాయతీ కార్యదర్శి ఏందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని పంచాయతీ కార్యదర్శిపై సుభాష్ కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం వల్లనే పంచాయతీ కార్యదర్శి బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను వేడుకున్నారు..

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) ప్రజా వాణిలో పలు సమస్యల పై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ప్రజల నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై (122) అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించి ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికా రులకు కేటాయిస్తూ, ఆయా సమస్యలను మానవతా దృక్పథంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.నేటి ప్రజావాణి లో రెవెన్యూ శాఖకు సంబంధించి 36, జిల్లా పరిషత్ 18, కలెక్టరేట్ 10, జి డబ్ల్యు ఎం సి- 8, డి ఆర్ డి ఓ-6, జిల్లా పంచాయతీ అధికారి -8, విద్యాశాఖ -6, లీడ్ బ్యాంక్ మేనేజర్-5, వైద్య ఆరోగ్య శాఖ-5, పోలీస్ శాఖ-4,ఇతర సమస్యలపై 16 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన వివరాల



గురించి అధికారులతో తెలుసుకున్నారు.వివరాలను పరిశీలించి అధికారు లకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేకహా శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్లో సర్వేయర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### -జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 30:- సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దళిత హెడ్మాస్టర్ రాములు పై దాడి హేయమైన చర్య

## తెలంగాణ చౌరస్తాలో ప్రజాసంఘాల నిరసన



తెలంగాణ పత్రిక మహబూబ్నగర్ జిల్లా. దళిత ఉపాధ్యాయుడు రాములు పై జరిగిన ఘటనను హేయమైన చర్యగా పరిగణిస్తూ సోమవారం తెలంగాణ చౌరస్తాలో ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక, మహిళా యువజన,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్కె జిల్లా కార్యదర్శి వి. కురుమూర్తి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దళిత రాములు పై ఆర్ఎస్ఎస్, వి హెచ్పీ ,పరివార్ సంస్థల దాడిని తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన దోషులను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మంత్రి నరసింహయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయునితో విద్యార్థిని కాళ్లు మొక్కించి దళిత హెడ్మాస్టర్ పై దాడి చేసిన దోషులపై కేసు నమోదు చేయాలని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆదిత్య మాట్లాడుతూ విద్యను అందించే గురువులపై హిందూ మతోన్మాదులు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వీనర్ వి. పద్మ మాట్లాడుతూ దళితులు ఎస్సీ ,ఎస్టీ వెనుకబడిన తరగతుల వారిపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను తీవ్రంగా ఖండించారు. దళిత హెడ్మాస్టర్ రాములపై జరిగిన దాడి పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఘటనపై సీరియస్గా స్పందించారు ఇందులో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలన్న, వ్యవసా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా నాయకులు ఏ రాములు ,సుమిత్ర, సుశీల, సిఐటియు పట్టణ కన్వీనర్ రాజకుమార్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు . నిరసన సందర్భంగా దళిత రాములకు రక్షణ కల్పించాలని, దాడి చేసిన దోస్తులను వెంటనే అరెస్టు చేయాలని, ఎస్సీ ,ఎస్టీ అట్రాఫికేస్ నమోదు చేయాలని, రాజ్యాంగం వర్ధిల్లాలి, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి ,లౌకికతత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఉపాధ్యాయుల జేఏసీ సిఐటియు ఐద్వా సభ్యులు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు

## కాలభైరవ ఆలయంలో సోమావతి అమావాస్య పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): ఉప్పల్ బాగాయత్ లో స్వయంగా వెలిసిన కాలభైరవ స్వామి ఆలయం నందు సోమావతి అమావాస్య సందర్భంగా కాలభైరవ అభిషేకము హోమ కార్యక్రమాలు జరిగాయి అభిషేకం కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు అన్న బాలకృష్ణ జెట్ట కిషోర్ నిరంజన్ గుడి మధుసూదన్ రెడ్డి హోమం కార్యక్రమంలో 15 జంటలు పాల్గొన్నట్టుగా ఆలయ కమిటీ తెలియజేసింది, అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 2000 ఇది భక్తులు పాల్గొన్నట్టుగా తెలిపారు, ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ శర్మ నగేష్ కమిటీ సభ్యులు కంచం మీద



శివయ్య కమ్మ లక్ష్మణ్ షామీర్పేట్ వినోద్ రెడ్డి రమాకాంత్ రెడ్డి నిదన కవి సుధాకర్ పొట్లూరు ఉపేందర్ ఈగ సంతోష్ వేలూరు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా నుంచి ఎగుమతి చేసే ఉత్పత్తులను ఎక్కువ చేయటానికి అన్ని వసతులు కల్పిస్తాం

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎగుమతి చేసే ఉత్పత్తుల యొక్క పరిమాణాన్ని అయా ఎగుమతులు అసోసియేషన్ ద్వారా సేకరించి తెలియజేయాలని, సంబంధిత ఉప సంఘాలలో చర్చించి నివేదిక సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా నుంచి బియ్యం, గ్రానైట్,మిరపకాయలు,టెక్స్టైల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని అన్నారు. ఎగుమతి దారుల సమస్యలను తెలియజేయాల్సిందిగా సూచించారు. ఎగుమతి చేయుటకు ఇంకనూ వీలున్న ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.ప్రతి, మిర్చి,ధాన్యము పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేయుటకు ప్రోత్సహించవలసిందిగా సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్



మేనేజర్ నవీన్ కుమార్, ఉప సంచాల కులు డి జి ఎఫ్ టి శైలజ హైదరాబాద్ నుంచి వర్చువల్గా ,ఎల్ డి యం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తి యందు బస్సు డిపో ఏర్పాటు చేయాలనీ డిమాండ్

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్.30: తుంగతుర్తి మండల కేంద్రంలో డిపో ఏర్పాటు చేయుట కొరకు సోమవారం రోజునతెలంగాణ బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర కన్వీనర్ కోతి.రాములు గౌడ్ విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ.తుంగతుర్తి లొ బస్సు డిపో ఏర్పాటు వలన వెనుకబడిన తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి అవుతుంది. తుంగతుర్తి నుండి రాష్ట్ర కేంద్రమైన హైదరాబాద్ బస్సు వసతులు పెరుగుతాయి. జిల్లా కేంద్రలైన సూర్యాపేట,నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగం, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, ఆంధ్ర ప్రాంతమైన విజయవాడ, గుంటూరు, అమరావతి లకు గుడా బస్సు వసతులను కల్పించవచ్చును. హైదరాబాద్ గుండా బయల్దేరి నకిరేకల్, అర్వపల్లి, తుంగతుర్తి, ఖమ్మం కు గుడా బస్సు వసతులు కల్పించవచ్చు. బస్సు వసతి పెరగడం వలన అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉంటాయి. తుంగతుర్తి




కి 45 కిలో మీటర్ల పరిదిలో బస్సు డిపో లేనందున తుంగతుర్తి లొ వెంటనే బస్సు డిపో ఏర్పాటు చేయాలనీ అన్ని పార్టీల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల వివరాలు ఆన్లైన్ లో కనిపించపోతే-ప్రజాపాలన రసీదుతో మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు-అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 30:- ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తుదారుల వివరాలు ఆన్ లైన్ లో లభ్యంగా లేనట్లయితే, ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాకపోతే తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తుకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు భయం లేకుండా బాగా చదవాలి

## జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ



కొడిమ్యాల డిసెంబర్ 30,తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి నారాయణ సోమవారం రోజున అకస్మికంగా తనిఖీ తనిఖీ చేశారు.ముందుగా లెక్చరర్లతోటి సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలన చేశారు.ఈ సందర్భంగా అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు వారు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి లెక్చరర్ కృషి చేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ,కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై ప్రణాళికతో భయం లేకుండా చదవాలి.వార్షిక పరీక్షలో పాసై తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, సుమన్, భాస్కర్, ప్రవీణ్, దీక్షిత, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాల

నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నన్నేబోయిన రమేష్ యాదవ్ గ్రామ అధ్యక్షులు తాళ్ల పెల్లి నరసయ్య గౌడ్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజల ప్రభుత్వం అని అన్నారు బడుగు బలహీన వర్గాల కు ఇందిరమ్మ పాలనలో గృహాలు నిర్మించి భూములు పంచి నిరుపేద కుటుంబాలను హక్కుల చేర్చుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజకుమార్ సిసి కట్టయ్య గ్రామ కారోబార్ సురేష్ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ నారాయణరెడ్డి



కందిక సునీల్ కుమార్ కొనుకటి రమేష్ టేకుల కుమారస్వామి ఆకులపల్లి అజయ్ జంగిలి శ్రీనివాస్ పైసరాజు పైసా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి జనార్దన్ రెడ్డి గారి తండ్రి దశదినకర్మకు హాజరైన ప్రముఖులు



తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగి రెడ్డి, ఏకాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు సిద్ధగొని నరేష్ గౌడ్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పుట్ట గొడుగుల పెంపకం పై అవగాహన

మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక)వ్యవసాయ శాఖలో ప్రతీ మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో, రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా జరిగే రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్) లో భాగంగా మంగళవారం పుట్ట గొడుగుల పెంపకం పై సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. మునగాల రైతు వేదికలో ఉదయం 10 గంటలకు జరుగును. కావున మునగాల మండలలో ఆసక్తి గల రైతులు అందరూ హాజరు కావాలని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి :జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐ ఎల్‌యూపి రోడ్డు అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి



నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్డు వెంచర్ లో గ్రీన్ ల్యాండ్ అనుకొని ఉన్న 695/సి సర్వే నెంబర్ గల,ఐ ఎల్, యు, పి, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారు, ఇట్టి అక్రమ నిర్మాణం వల్ల వరంగల్ రోడ్డు నుండి నెక్కొండ రోడ్డు ను కలిపే మార్గం పూర్తిగా అక్రమనకు గురవుతుంది, దారి అనేది ప్రశ్నార్థకంగా మారింది , దీని మీద స్థానికులు ఆందోళన చెందుతున్నారు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి సదరు, నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అక్రమ వెంచర్ల నిర్మాణాలను నిలిపివేయాలని, ప్రజలు స్థానికులు కోరుచున్నాను.

## అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడు తూ… అంధ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసీపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనపరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను పోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత నలివేల కుమారస్వామి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు ఎంపీ డా.కడియం కావ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతులు బాధ్యతలు పెంచుతాయి

### - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతులు పొందిన నలుగురిని సీపీ అభినందించారు. పదోన్నతులు పొందిన నలుగురు ఏఎస్ఐలు ఎండి అలీ, సిద్దిపేట ఎస్బి, ఏ.ముత్యం, సిద్దిపేట వన్ టౌన్, వి.మధుసూదన్, ములుగు, యస్.తిరుమల బాబు, సిద్దిపేట వన్ టౌన్ మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ కలిసి పూల మొక్కలను పుష్పగుచ్చాలు అందజేశారు. ప్రమోషన్ పొందిన ఏఎస్ఐలను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి



ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు ఆర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని, ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన



చర్యలు తప్పవని, ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని, పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

- న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
- మీ పోరాటానికి నా మద్దతు ఎప్పుడు ఉంటుంది
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:కామారెడ్డి జిల్లా కేంద్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 21వ రోజుకు చేరుకుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేనిదే విద్యా వ్యవస్థ లేదని అలాంటి వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, స్వచ్ఛంద సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పునూతల నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హోదాలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరం వద్దకు వచ్చి మీ సమస్యను పరిష్కరించడం నేను ముఖ్యమంత్రిని అయితే టీ తాగిన సమయం సరిపోతుందని చెప్పిన రేవంత్ నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అయి సంవత్సరం గడిచిపోతున్న వీరికి ఇచ్చిన మాటను మరిచిపోయారన్నారు. విద్య వ్యవస్థలో వీరు లేనిదే జిల్లా విద్యాశాఖ అధికారి సైతం ఏ పని చేయలేరని ఏ పనికైనా



సమగ్ర శిక్ష ఉద్యోగుల ముఖ్యులు అన్నారు. నేడు వీరు సమ్మెలో ఉండడం వల్ల మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వెలవెలబోతుందన్నారు అక్కడ ఏ పనులు జరగడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి వీరి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా అధ్యక్షులు శరత్చంద్ర, జిల్లా కోశాధికారి నిస్సి సాంసన్, రాష్ట్ర నాయకులు శివరాత్రి యాదగిరి, ఆనందరావు, జిల్లా నాయకులు శ్రీనివాస్ రాజారాం, రాజు, చంద్రశేఖర్, భాస్కర్, రమేష్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి,నాయకులు శ్రీధర్ రాములు, శైలజ,సంతోష్ రెడ్డి, కాళిదాసు, వనజ,మంగా, శ్రీవాణి, కళ్యాణ్,సంధ్య,లింగం, కృష్ణ,దినేష్,వీణ, లావణ్య 500 మంది సభ్యులు పాల్గొన్నారు.

## నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్

# కొల్లూరి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



వేములవాడ డిసెంబర్ 30 తెలంగాణ దినపత్రిక ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాజన్నసిరిసిల్ల జిల్లా టీఏస్టేయూ జిల్లా అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాములు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు నెరేళ్ల శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పోతుగంటి వెంకటేష్ లు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.అలాగే విశ్వహిందూ పరిషత్ నాయకుడు గడప కిషోర్ రావు కొల్లూరి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఎన్నిక కావడం హర్షణీయమని కొనియాడారు. ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో వరించాలని ఆకాంక్షించారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మరింత పట్టుదలతో పని చేయాలని కోరుకున్నారు.అనంతరం వారికి కొల్లూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.పబ్బ శ్రీనివాస్ గౌడ్, అంబాటి చంద్ర శేఖర్, అన్నారం సాగర్, విక్రమ్, వంశీలు ఉన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ పెంచాలి



చంద్రుగొండ మండలం డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక)స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన సంవత్సర – 2025 క్యాలెండర్ ను ఎంపీడీవో అశోక్, ఏవో వినయ్ లు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సంఘం పెద్దలు మాట్లాడు తూ… బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెంచాలని ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీలు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు రామిశెట్టి సైదయ్య, వెలగల మధు, రంగిశెట్టి రాము, అంచ కృష్ణ, పూసాల లక్ష్మీపతి, శెట్టిపల్లి కృష్ణయ్య, గాజుల ప్రసాద్ రాంబాబు, ఆళ్ల శ్రీనివాస్, పులి సత్యం, భూపతి రమేష్ ,ఆకుల శ్రీనివాసరావు, పసుపులేటి మంగయ్య, గంగారపు సత్యనారాయణ,జ్యోతి దుర్గయ్య , ఆళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి


### - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిఅర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 49 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పైన సహా చట్టం దరఖాస్తు చేసిన జాదవ్ విజయ్ కుమార్





కొమురంభీమ్ ఆసిఫాబాద్, లింగాపూర్ డిసెంబర్ 30,తెలంగాణ పత్రిక :కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రం లో సహా చట్టం ఆక్టివిటీ సొసైటీ జిల్లా అధ్యక్షులు జాదవ్ విజయ్ కుమార్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సమాచారం హక్కు చట్టం దరఖాస్తు పెట్టడం జరిగిందనీ అన్నారు.

వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి ప్రభుత్వ కార్యలయాలలో సమాచార హక్కు చట్టం 2005,బోర్డు ఉండాలి, కాని లింగాపూర్ మండల కేంద్రం లో ఏ ప్రభుత్వ కార్యాలయా లలో లేదు, సమాచారం అడగాలని అనుకున్నవారు అడగ లేక పోతున్నారు,ప్రభుత్వ కార్యలయము అనగా తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, అటవీ అధికారులు, హాస్పిటల్స్, గ్రామ పంచాయతీలు ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డు నిర్మించాలని వారన్నారు.

## ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో తనికి

కోడిమ్యాల డిసెంబర్ 30. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జగిత్యాల జిల్లా డి.ఐ.ఇ.ఓ నారాయణ ఆకస్మికంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు వారు వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విషయం ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై ప్రణాళికతో భయం లేకుండా చదవాలి వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఒక్కరోజు ఇన్చార్జి ప్రిన్సిపాల్ తబస్సుమ్ ఉపాధ్యాయులు శిరీష పద్మప్రియ అంజలి సౌజన్య సత్యానంద్.స్వాతి.పిడి అనూప్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇతరులకు ఇబ్బందులు కలగకుండా నిబంధనలకు లోబడి న్యూయర్ వేడుకలు చేసుకోవాలి

## - డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 30**:నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నిబంధనలకు లోబడి వేడుకలు నిర్వహించుకోవాలని ,ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు చేసుకోవాలని మిర్యాలగూడ డిఎస్పి కే రాజశేఖర్ రాజు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, ప్రమాదాలకు కారకులుకావొద్దని పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోనే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీలో అనంతరం వారు మాట్లాడుతూ 31 సాయంత్రం ఆరు గంటల తర్వాత ప్రాధాన కూడళ్ల వద్ద విరివిగా డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నట్టు తెలిపారు.ప్రజలకు పలు సూచనలు ఇచ్చారు వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడపవద్దని చర్యలు ప్రమాదాలకు కారకులు కావొద్దని తెలిపారు.ఆంక్షలను అతిక్రమిస్తే చట్టపరంగాతీసుకుంటామని స్పష్టంచేశారు.పోలీస్ అనుమతి లేకుండా న్యూఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదు. బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్ చేసి అనుమతి లేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించొద్దని పరిమితి మించకుండా సౌండ్ వాడొద్దని తెలిపారు.ప్రజలను భయాందోళనకు,ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్సార్.కె స్ట్రాసౌండ్సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్‌సిస్టమ్ (డి.జె) ఏర్పాట్లు నిషేధించినట్లు తెలిపారు.వృద్దులు లేదా అనారోగ్యంతోబాదపడుతున్న వారికి ప్రాణాలకుముప్పువాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. స్పెషల్ పార్టీలు..అన్ని పోలీస్ స్టేషన్‌పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసివాహానాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి



తెలిపారు. డీఎస్పీ వెంట వన్ టౌన్ సీఐ కే.కరుణాకర్ టూ టౌన్ సిఐ పి.నాగార్జున ఎస్ఐలు, కానిస్టేబుల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## -ఇబ్రహీంపట్నం ఏసీపీ కె పి వి రాజు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)**:–నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి అని ఇబ్రహీంపట్నం ఏసీపీ కె పి వి రాజు అన్నారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు పబ్బులు,బార్లు,రిసార్టు,ఫంక్షన్ హాళ్లలో నియమాలు పాటించాలని తెలిపారు.పర్మిషన్ తీసుకోకుండా ఈవెంట్లు నిర్వహించే వారిపై అలాగే మైనర్లకు మద్యం సప్లై చేసే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా ఇబ్బందులు




కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు .ఎవరైనా నిబంధనలను అతిక్రమించినా,ఉల్లంఘించినా వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా వెంటనేరాజీనామాచేయాలి

## - వామపక్ష పార్టీల డిమాండ్

**కరీంనగర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక** రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించినిరసన ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైఅమిత్ షా అహంకారపూరితమైన, తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ను కించపరిచే అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం హోం మంత్రి హోదాకు తగదన్నారు. ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమేనన్నారు.భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు.ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని పేర్కొన్నారు. తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలని చేసే వరకు ఉద్యమాలను



కొనసాగిస్తామని మిల్కూరి వాసుదేవ రెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గీట్ల ముకుందర్ రెడ్డి, పైడిపల్లి రాజు,కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, యు శ్రీనివాస్,ఎడ్ల రమేష్, నరేష్ పటేల్, సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు సత్యనారాయణచారి, బెక్కంటి రమేష్,రాజు, తిప్పారపు సురేష్ పుల్లెల మల్లయ్య, రాయికంటి శ్రీనివాస్,రాజ్ కుమార్, శ్రీకాంత్,అశోక్,అరవింద్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పట్టా పొందిన ధరావత్ ఇందిరా

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 30మఠంపల్లి మండలంలోని పాత దొనబండ తండా గ్రామానికి చెందిన ధరవతు ఇందిరా భర్త నాగు నాయక్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ నాయక్ పర్యావేక్షణలో డాక్టరేట్ పట్టా పొందారు. ధరావతు ఇందిరా ఉస్మానియా యూనివర్సిటీ లో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో బి.టెక్,ఎం.టెక్, పిహెచ్ డి పూర్తి చేశారు. ఉస్మానియా



యూనివర్సిటీలో వ్యర్థ వ్యవస్థ ఉపయోగించి కేవిటేషన్ సాంకేతికత మరియు ఫోటో కాటలిటిక్ నానో కణాలు ఉపయోగించి కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్ డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఇందిరా డాక్టరేట్ పట్టా పొందడం పట్ల కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు ఆ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి

## పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ జెండా విద్యార్థుల అండా .. %హాటఅ% కరీంనగర్ జిల్లా కమిటీ

**కరీంనగర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక** :సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ జిల్లా కార్యాలయం మంకమ్మ తోటలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాం పెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉ



ంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థుల కు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం పూజ జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్ వినయ్ సహాయ కార్యదర్శులు శ్రీజ భోగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్ సందేశ్ గట్టు ఆకాష్ రాకేష్ నాయకులు అక్షయ్ రమేష్ నవదీప్ నవీన్ కవిత మానస అంజలి, రైజ్వన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ ఎఫ్ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 55 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం ఆవిర్భావ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ గత 55 సంవత్సరాలుగ అధ్యయనం పోరాటం నినాదాలతో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థుల కోసం దేశవ్యాప్తంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాల నిర్వహించి అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం మనందరం పనిచేయాల్సిన అవసరం ఉంది అన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా సమరశీల పోరాటం నిర్వహించడంలో ఎస్ఎఫ్ఐ ముందు పాత్ర ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో



పూర్తిగా విఫలమయ్యారని సమస్యలు పరిష్కరించుకుంటే భవిష్యత్తు పోరాటాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, నితిన్, సమీర్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఈస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

## కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కి బీఎంస్ నాయకుల విజ్ఞప్తి

**కరీంనగర్ డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక** :కరీంనగర్ లో ఈఏస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బిఎంఎస్ నేతలు మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ లో వేల మంది కార్మికులు, ఈఎస్ఐ కార్డుదారులు ఉన్నారని, ఆసుపత్రి ఏర్పాటు తో కార్మికులకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులో కి వస్తాయని, ఇది కార్మికులకు ఎంతో ప్రయోజనకారంగా ఉంటుందని వివరించారు. తక్షణం కరీంనగర్లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు మంత్రిని కోరారు.



ఈ కార్యక్రమం లో బీఎంస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నక్క అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా నాగారం మాజీ ఎంపీటీసీ బెలీదే నాగేశ్వర్ ప్రమాణస్వీకారం

**తెలంగాణ పత్రిక వలిగొండ డిసెంబర్ 30.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం. మండల.పట్టణ.యువజన నూతన కమిటీల ప్రమాణస్వీకారం మహోత్సవానికి. ముఖ్యఅతిథిగా.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు బెలిదే నాగేశ్వర్ సునీత.మరియు నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించి. గజమాలతో సత్కరించినారు. ఎమ్మెల్యే సమక్షంలో ఆర్యవైశ్యుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసినారు. ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఆర్యవైశ్యుల కోసం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందని. . ఆర్యవైశ్యులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలలో పాల్గొని. వారు వంతు సహాయం చేయాలని అన్నారు. నూతనఅధ్యక్షులుగా ఎన్నికైన బెల్లిదే నాగేశ్వర్ మాట్లాడుతూ. . ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం పాటుపడతానని . వారికి అందుబాటులోఉంటానని మాట్లాడినారు. కమిటీ సభ్యులను శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసినారు.ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు అమరవాది లక్ష్మి నారాయణ. వాసవి క్లబ్



ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ . జిల్లా మహిళా ఆర్యవైశ్య సంఘం సభ్యురాలు వీణ. మరియు బెలిద శ్రీను. అమరేందర్ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త గజ్జల అమరేందర్. సంతోష్ కుమారి. కమిటీ సభ్యులు సంతోష్.గౌరిశెట్టి రంజిత్ కుమార్. గజ్జల శ్రీధర్. చిన్నం సత్యం. చీకటిమల్ల ఉదయ్. చీకటిమల్ల రాజు. రావుల శివ. బెలిదే సంతోష. ఈ కార్యక్రమంలో భరత్ .విక్రమ్. చీకటిమల రాములు బచ్చు శ్రీను కొడితల నాగరాజు.రఘు చీకటిమల్ల హరి. వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఆర్యవైశ్యుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల న్యాయవాది మ్యాన మహేష్ కుమార్ కు డాక్టరేట్

**జగిత్యాల పట్టణం, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక)**: జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది, సామాజిక సేవకుడు మ్యాన మహేష్ కుమార్ డాక్టరేట్ అందుకున్నారు. సికింద్రాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అకాడమీ, స్ఫూర్తి సకల కళా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రముఖులచే డాక్టరేట్ ను ప్రధానం చేశారు. మ్యాన మహేష్ కుమార్ "ప్రేరణ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం జరిగిందని నిర్వాహకుడు ఆకుల రమేష్



తెలిపారు. హైకోర్టు న్యాయవాదిగా, రాష్ట్ర యువజన సంఘాల సమైక్య అధ్యక్షులుగా, జగిత్యాల జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం అధ్యక్షులుగా ఏబీవీపీ, బిజేవైయమ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీజేపీ నిర్మల్, మంచిర్యాల జిల్లాల ఇంచార్జి గా పనిచేసి సామాజిక సేవతో పాటు పలు సంఘాలకు బాధ్యులుగా వ్యవహరిస్తున్నందుకు గాను గౌరవ డాక్టరేట్ ను మ్యాన మహేష్ కుమార్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. డాక్టరేట్ అందుకున్న మ్యాన్ మహేష్ కుమార్ ను న్యాయవాదులు, పట్టణ ప్రముకులు, పలువురు మిత్రులు అభినందించారు.

# అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు

## -బైండోవర్లుఆపరేషన్ చెబుత్ర లో బాగంగా 30 వెహికల్స్,18 మంది డ్రంక్ %డ% డ్రైవ్ కేసులు నమోదు టూ టౌన్ సీఐ పి.నాగార్జున

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 30**:నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ చెబుత్ర లో భాగంగా అర్ధరాత్రి అనగా 2024 డిసెంబర్ 29,30 తేదీన మిర్యాలగూడ పట్టణంలో నాలుగు ప్రదేశాలలో అకస్మాత తనిఖీలు చేసి కారణం లేకుండా ఆకారణంగా రోడ్ పై తిరుగుతున్న (25) మోటార్ సైకిల్లు, (3) కార్లు, (2) ఆటో లను 40 మంది వ్యక్తులను పట్టుబడి చేసి (18) డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి పి.యస్ కి తీసుకొని రావడమైనది. అట్టి వాహనాల యొక్క డాక్యుమెంట్స్ పరిశీలించి సరేనా పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్య తీసుకోవడమైనది. వారికి కౌన్సెలింగ్



ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు తప్పవని బైండోవర్లు కూడా చేస్తామని గట్టిగా హెచ్చరించి పంపించడం అయినది. ఈ ఆపరేషన్ లో మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లోకేష్, వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పని ఒత్తిడితో మనో వేదనకు గురైతున్న పంచాయతీ కార్యదర్శులు

## - సర్వే మీద సర్వేలతో ఉక్కిరిబిక్కిరి

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 30**పని ఒత్తిడితో మనోవేదనకు గురుగుతున్నామని గ్రామ కార్యదర్శి వాపోతున్నారు. మండలంలో గడపగడపకు వారు చేస్తున్న ప్రభుత్వ సర్వేఇందిరమ్మ ఇండ్ల యాప్ లో సర్వర్ రాకపోవడం వ్యవసాయ పనుల వల్ల చాలామంది గ్రామ ప్రజలు ఇంటిదగ్గర అందుబాటులో ఉండకపోవడం లాంటి అనేకమైన సమస్యలను దాటి ఉదయం నుంచి రాత్రి వరకు విధుల్లోనే మగ్గుతున్న పంచాయతీ కార్యదర్శులు మగ్గుతున్నారని ప్రజా పాలనలో అన్ని దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కు టిక్కు కొట్టడంతో గ్రామం మొత్తం సర్వే చేయాల్సి రావడంతో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాల్సి వస్తుందని కార్యదర్శులు మనోవేదనకు గురైతు కుటుంబ సభ్యులతో కూడా సరిగా గడపలేకపోతున్నామని



ఇంట్లో పిల్లల్ని కూడా పట్టించుకునే పరిస్థితి లేదని అలాగే కొనసాగితే మానసికంగా ఆరోగ్యంగా చాలా ఇబ్బందులకు గురి అవుతామని అన్నారు

# జిల్లా ప్రజలతో మమేకమయ్యాం సేవల విషయంలో సఫలీకృతులమయ్యాం

## - జిల్లా ఎస్పీ డాక్టర్ జానకినిర్మల్ జిల్లా పోలీస్ వార్షిక సమావేశంలో..

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 30:-** ఏడాది పాలనలో ఎన్నో సమస్యలను, ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం, వాటన్నింటినీ అధిగమించాం, పోలీసుల విధులకే పరిమితం కాకుండా ప్రజల కనీస అవసరాలు, ఇబ్బందులు, పరిష్కారాలు తదితర అంశాలపై దృష్టి సారించడంతో ప్రజల్లో భాగమయ్యాం, కుటుంబాల్లో తలెత్తిన చిన్నచిన్న సమస్యలతో విడిపోయిన కుటుంబాలను ఏకం చేసాం, నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ముందుకు వెళ్లి జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పగలిగామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంఅల్లర్లకు నిలయమైన నిర్మల్ జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్ప గలిగామని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. 2024లో గణపతి, దుర్గ నవరాత్రి ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలలో ఎలాంటి సమస్య తలెత్తకుండా కార్యక్రమాలను నిర్వహించగలిగామని అన్నారు. దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని గ్రామస్తులు చేపట్టిన ఆందోళన ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా నిరోధించగలిగామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకారాలతో ప్రశాంత వాతావరణంలో ఏడాది కాలం పాటు తమ పాలనను కొనసాగించినట్లు తెలిపారు.

**ధన, ప్రాణ రక్షణలో సఫలీకృతులం**

జిల్లా ప్రజల ధన, ప్రాణ రక్షణలో జిల్లా పోలీసు యంత్రాంగం సఫలీకృతం అయ్యిందని ఎస్పీ వివరించారు. అనేక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలను సకాలంలో సంఘటనా స్థలాలకు చేరుకొని వారి ప్రాణాలను రక్షించగలిగామని అన్నారు. ధనం పోతే మళ్లీ సంపాదించుకోవచ్చు, కానీ ప్రాణం పోతే తిరిగి రాదనే విషయంలో పోలీసు యంత్రాంగం చురుకుగా పని చేసిందని స్పష్టం చేశారు. కడెం, సోన్, బాసర, భైంసా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆత్మహత్యలకు ప్రయత్నించిన కొందరిని రక్షించామని తెలిపారు. బాసర గోదావరిపై తరచుగా జరుగుతున్న ఆత్మహత్యలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు గోదావరి వంతెనపై పోలీసు పికెట్ ఏర్పాటు చేయడంతో పాటు వంతెన రక్షణ గోడల ఎత్తును పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలపై స్పందించి దత్తత తీసుకున్నట్లు తెలిపారు. వారానికోసారి విద్యార్థులను కలుస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నట్లు తెలిపారు.

**మత్తు పదార్థాలపై ఉక్కు పాదం**

జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణపై ఉక్కు పాదం మోపినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కడెం మండలం మంగళ్ సింగ్ తండాలో సుమారు 70 లక్షల రూపాయల విలువైన గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేసినట్లు వివరించారు. వాహనాల తనిఖీలలో పోలీసు జాగిలాలను వినియోగించి గంజాయిని నియంత్రించినట్లు తెలిపారు.



**నిర్మల్ పోలీస్.. మీ పోలీస్**

నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ముందుకు వెళ్లడంతో ప్రజలు తమను పూర్తిస్థాయిలో విశ్వసించారని ఎస్పీ జానకి షర్మిల వివరించారు. దీంతో జిల్లాలో ఏ మూలలో ఎలాంటి సంఘటనలు జరిగిన క్షణాల్లో తమకు సమాచారం అందించారని వివరించారు. ప్రజల పట్ల చూపిన విశ్వాసనీయత వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. ఏదేని సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వరికి తగిన న్యాయం జరిగే విధంగా స్పందించడం, అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్ల పై కేసులు నమోదు చేయడం గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అక్రమ గొలుసుకట్టు వ్యాపారలపై, మటక, గుట్కా ల నియంత్రణ తదితర కార్యక్రమాలతో ప్రజలకు ఎంతో చేరువయ్యామని స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందించడం వల్ల తాము అనుకున్న లక్ష్యాలను సాధించ గలిగామని ఎస్పీ వివరించారు. ఇదే ఒరవాడితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నామని అన్నారు.

## నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 30:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదిమంది ఐపీఎస్ అధికారులను అడిషనల్ ఎస్పీలుగా బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిన నేపథ్యంలో నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా ను ప్రభుత్వం నియమించింది. రాజేష్ మీనా స్వస్థలం రాజస్థాన్ రాష్ట్రం జోధ్పూర్ కి చెందిన ఈయన 2022 ఐపీఎస్ బ్యాచ్ గా తెలంగాణకి వచ్చారు. హైదరాబాదులో తన సేవలను మరియు శిక్షణను పూర్తిగా అందిస్తున్న సమయంలో నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా ను ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేసింది.

## కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సి ఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు.

# నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్ ని కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్

**జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక):** జాతీయ రహదారి (ఎన్. హెచ్) 63 తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ నుండి ధర్మపురి రోడ్డు జగదల్‌పూర్ వరకు ఇది జగిత్యాల పట్టణం యావర్ రోడ్డు నుండి వెళ్తుందని, జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిందనీ ట్రాఫిక్ రద్దీ వేగంగా పెరిగిందని, ప్రధానంగా జగిత్యాల పట్టణానికి ఆనుకుని ఉన్న చల్‌గల్ గ్రామం నుండి అనంతారం వరకు రహదారి ట్రాఫిక్‌తో ఉంటుందనీ మరియు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ మరిన్ని ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి రొడ్డును విస్తరించాల్సిన అవసరం ఉందనీ ఇటీవల చల్‌గల్ నుండి జగిత్యాల పట్టణం వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు పనులను పూర్తి చేయటం జరిగిందనీ రోడ్డు ప్రమాదాలు తగ్గాయని,జాతీయ రహదారి (ఎన్. హెచ్ )63 లో జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేసి, పట్టణ ట్రాఫిక్ భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి పరిశీలించి, మంజూరు చేయవలసిందిగా వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు . ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్‌సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇటీవల నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కలిసి జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న రహదారిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని వినతి పత్రాన్ని అందజేయగా స్పందించిన ఎంపి జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసిజగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని కోరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎంపి అరవింద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# విశ్వభారతి హై స్కూల్ మండలంలో ఉన్నత స్థాయిలో ఉండాలి

## - విశ్వ భారతి హై స్కూల్ నూతన కేంద్ర ఆవిష్కరణ
## - పాల్గొన్న ఎంపీడీఓ గుండెబాబు, టీజేయూ గౌరవ అధ్యక్షులు డా.,మౌటం కుమారస్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 30)**కమలాపూర్ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ) లో కమలాపూర్ మండల కేంద్రం లోని విశ్వభారతి హై స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ ని ఎంపీడీవో గుండె బాబు , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మౌటం కుమారస్వామి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మండల ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హై స్కూల్ కరస్పాండెంట్ ఇంజపురి మధుబాబు , ప్రిన్సిపల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తలో.... వృద్ధులు ముచ్చట్లు

## -రోగాల బారిన పడుతున్న ప్రజలు
## -పట్టపగలే వీధిలైట్లు -పట్టించుకునే నాధుడే కరువు
## -గ్రామంలో ప్రతి పంచాయతీ రచ్చబండ వద్దనే -చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 30:**నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో పారిశుధ్యాన్ని మరిచారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. రచ్చబండ వద్దనే చెత్తచెదారంతో నిండి కొండల తలపిస్తున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. ఇక్కడ ప్రజలు వృద్ధులు చెత్తలోనే ముచ్చట్లు కొనసాగిస్తున్నారు. ప్రతినిత్యం గ్రామానికి సంబంధించిన తీవ్రమైన పంచాయతీలు రచ్చబండ వద్దనే నిర్వహిస్తుంటారు. కానీ ఇక్కడ సంబంధించిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుంటారు. పట్టపగలే వీధిలైట్లు వెలిగిన స్పందించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చూస్తుందుకే స్తంభం.... అంతా చీకటిమయం,, దారులన్నీ గతుకులమయం చీకటైతే చాలు ప్రజలు జంకుతున్న పరిస్థితి ఏర్పడింది. మురికి కాలువలు అధ్వానంగా ఉండి తీయడం మరవడంతో ప్రజలు విపరీతమైన జ్వరాలు డెంగ్యూ,మలేరియా తో బాధపడుతున్నారు. అంతేకాదు శునకాలు తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ రోడ్డు మీద నడవాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఆదివారం ఒక యువకుడు కుక్క అడ్డుపడడంతో తీవ్రగాయాలు పాలయ్యారు. వెంటనే స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లి శస్త్ర చికిత్స చేపించారు. వీధి కుక్కలకు భయపడి ప్రజలు ఇంటి నుండి బయటికి పోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పై వాహనదారులు పాదాచారులను వెంటపడి కాటేస్తున్నాయి. మరి కొత్త చూపు ఔపడితే చాలు స్వైర్య విహారం చేస్తున్నాయి. విద్యార్థులు ఒంటరిగా పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది.వ్యవసాయ కూలీలు భయాందోళనకు గురవుతున్నారు .గ్రామంలోని ప్రతి కాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర్య విహారం చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కలు విశ్వాస జంతువుగా కానీ ఇప్పుడు కాటేసే పాములాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. అయినప్పటికీ సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏదైనాప్పటికీ ఉన్నతాధికారులు పాలక నాయకులు కుక్కలను అరికట్టి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.



# పోలీసు వారు ప్రజలతో సన్నిహితంగా మెలగాలి

## ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పుప్పాల తిరుమల్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)**వార్షిక తనిఖీల్లో భాగంగా హసన్పర్తి పోలీస్ స్టేషన్ ను ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసిపి కి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా ఏసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పరిశీంచారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖాజీపేట డివిజన్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్టుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని తెలిపారు. చివరగా ఏసిపి చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో, ఇన్స్ స్పెక్టర్ వి. చేరాలు, ఎస్సైలు రవి, సిద్దయ్య తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# దీర్ఘకాలంగా సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం

## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 30:**దీర్ఘకాలంగా సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.సోమవారం రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన సందర్భంలో జిల్లాలో పనిచేస్తున్న పలువురు సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు మంత్రిని కలిశారు. రాష్ట్ర విద్యా శాఖలోని సమగ్ర శిక్షలో తాము దీర్ఘకాలంగా ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, తమకు వేతనాలు పెంచడంతోపాటు, తమను రెగ్యులరైజ్ చేయాలని, అలాగే బీమా, ఇతర బెనిఫిట్స్ ను కల్పించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.ఇందుకు స్పందించిన మంత్రి వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అంశాలపై ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,



మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి , తదితరులు ఉన్నారు.

# జగిత్యాలను కార్పొరేషన్ చేయాలి

## ప్రజావాణిలో వినతిపత్రం..
## భారత్ సురక్ష సమితి నాయకులు..

**జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్, 30, ( తెలంగాణ పత్రిక):** జగిత్యాల పట్టణమును కార్పొరేషన్ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా ప్రజావాణిలో వినతి పత్రాన్ని భారత్ సురక్ష సమితి నాయకులు సమర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అతిపెద్దదిగా అవతరించిందని కనుక పట్టణంలోని రోడ్లను విశాలంగా చేయాల్సిన అవసరం ఉందని ఎన్నో ఎండ్ గా యావరోడు వెడల్పు చేయడం ఒక సవాలుగా మారిందని అనేక మంది రాజకీయ నాయకులు వాగ్దానాలు చేస్తున్నారని కానీ యావర్ రోడ్డు వెడల్పు కావడం లేదని జగిత్యాల పట్టణాన్ని మాస్టర్ ప్లాన్ అనుగుణంగా అభివృద్ధి పథంలో నడిపించాల్సి ఉందని, అదేవిధంగా జగిత్యాల ను కార్పొరేషన్ అయినట్లయితే ప్రస్తుతం మున్సిపల్ గా కొనసాగుతుందని దీనిని కార్పొరేషన్ చేసినట్లయితే అనేక రకాలుగా అవకాశాలు వస్తాయి కనుక జగిత్యాలను కార్పొరేషన్ చేసినట్టయితే జగిత్యాల జిల్లా అభివృద్ధి చెందుతుందని వెంటనే కార్పొరేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, సింగం గంగాధర్, పుప్పాల సత్యనారాయన, అక్కినపెళ్ళి కాశీనాథ%శీ% , నరేందులూ శ్రీనివాస్,చిట్ల గంగాధర్, రామచంద్రం, బండారి మల్లికార్జున్, గాధను భూమయ్య, బండి సత్యనారాయన, తుణికి అంజన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తాకొండ భలన్నా, వేముల దేవరజం, బషెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నుడా చైర్మన్ కేశవ్ వేణు సుడిగాలి పర్యటన డివిజన్లో వారీగా పరివేక్షణ...

## ఈ రోజు నిజామాబాదు నగరంలోని 7 %డ% 8 డివిషన్లో ని వార్డు అభివృద్ధి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నుడా చైర్మన్ శ్రీ కేశ వేణు గారు వారి వీధులో పర్యటించడం జరిగింది, వార్డు ప్రజలు ఈ సందర్బంగా వారు రోజువారి ఎదురుకుంటున్న పలు సమస్యలను నుడా చైర్మన్ దృష్టికి తీసుకరావడం జరిగింది.

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**ఈ సందర్భంగా కేశ వేణు ప్రజల సమస్యలను తీర్చే దిశగా ప్రయత్నామ్ చేస్తానని, ఈ సమస్యలని %మీజ% మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామర్తి గోపి , పుప్పాల రవి , వేణు రాజు , జిల్లెల రమేష్ , అవీన్ , సంతోష్, కిషోర్, కిరణ్ మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.



# మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక) జిల్లా విద్యాశాఖ మరియు సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాఠశాల స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు హాజరు అయ్యారు. ఈ టాలెంట్ లో దాదాపు పది పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ఇంగ్లీష్ మీడియం లో మొదటి స్థానంలో సిహెచ్ స్నేహ, జడ్.పి.హెచ్.ఎస్ పెనుగొండ, ద్వితీయ స్థానంలో కే తేజస్విని జడ్.పి.హెచ్.ఎస్ కల్వల మరియు తెలుగు మీడియంలో కే భార్గవి జెడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పల్లి, ద్వితీయ స్థానం కే సంతోష్ జడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పల్లి విద్యార్థులు నిలిచారు. సోషల్ సబ్జెక్టులో సామాజిక మరియు సాంఘిక నేటి రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పించుకోవాలని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ ఫోరం కన్వీనర్ దేశబోయిన .వెంకన్న మరియు సోషల్ ఉపాధ్యాయులు కొలిశెట్టి భాస్కర్, సప్పిడి రవికుమార్, పి, శ్రీవిద్య, పూర్ణచందర్, లింగయ్య పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తి యందు బస్సు డిపో ఏర్పాటు చేయాలనీ డిమాండ్




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్.30 తుంగతుర్తి మండల కేంద్రంలో డిపో ఏర్పాటు చేయుట కొరకు సోమవారం రోజునతెలంగాణ బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర కన్వీనర్ కోతి.రాములు గౌడ్ విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ. సూర్యాపేట లో ఉదయం 6:00 గంటలకు బయలుదేరి వయా అర్వపల్లి, తుంగతుర్తి,గొట్టిపర్తి, తొర్రూరు, హనుమకొండ కు చేరుకోవాలి. తిరిగి ఇదే మార్గాలాగుండ సూర్యాపేటకు చేరుకోవాలి. గతంలో నడిచిన సూర్యాపేట, గొట్టిపర్తి నైట్ హాల్ట్ సర్వీస్ ను యధావిధిగా నడిపించాలి. సూర్యాపేట నుండి బయల్దేరి వయా అర్వపల్లి, తుంగతుర్తి, గొట్టిపర్తి, తిరుమలగిరి, మోత్కూర్, భువనగిరి,గుండా హైదరాబాద్ కు చేరుకోవాలి.తిరిగి మార్గాల గుండా సూర్యాపేట కు చేరుకోవాలి. తుంగతుర్తి లొ బస్సు డిపో ఏర్పాటు వలన వెనుకబడిన తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి అవుతుంది. తుంగతుర్తి నుండి రాష్ట్ర కేంద్రమైన హైదరాబాద్ బస్సు వసతులు పెరుగుతాయి. జిల్లా కేంద్రలైన సూర్యాపేట,నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగం, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, ఆంధ్ర ప్రాంతమైన విజయవాడ, గుంటూరు, అమరావతి లకు గుడా బస్సు వసతులను కల్పించవచ్చును. హైదరాబాద్ గుండా బయల్దేరి నకిరేకల్, అర్వపల్లి, తుంగతుర్తి, ఖమ్మం కు గుడా బస్సు వసతులు కల్పించవచ్చు. బస్సు వసతి పెరగడం వలన అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉంటాయి. తుంగతుర్తి కి 45 కిలో మీటర్ల పరిదిలో బస్సు డిపో లేనందున తుంగతుర్తి లొ వెంటనే బస్సు డిపో ఏర్పాటు చేయాలనీ అన్ని పార్టీల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# కొత్త సంవత్సరం ఏర్పాట్లు షురూ...



తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం.డిసెంబర్ 30. కొత్త సంవత్సరానికి కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఎంతో ఉత్సాహంగా కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు యువతీ యువకులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే 31వ తేదీ రాత్రి కొత్త సంవత్సరం పార్టీలకు పబ్ లు, రెస్టారెంట్స్, రిసార్ట్స్ లను బుక్ చేసుకున్నారు. దీనిలో భాగంగానే కొడిమ్యాల మండలం లో యువకులు పార్టీ లకు ప్లాన్ నిర్వహించనున్నారు . ఎన్నో ఆఫర్లతో.. మండలం లో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు.. కొత్త సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించడానికి ఒక అద్భుతమైన ప్రదేశంగా దీనిని చెప్పుకోవచ్చు. ఈ ఈవెంట్ డిసెంబర్ 31 రాత్రి పార్టీలకు ప్లాన్ జరగనుంది. ఈ సందర్భంగా కొడిమ్యాల ఓ పత్రిక కి చెందిన విలేకరి కి కొంతమంది యువకులు మేక తో చిక్కిన ఫోటో ఇది.

# అర్ధరాత్రి రోడ్లపై న్యూసెన్స్ కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- అర్ధరాత్రి ఆవారా గా తిరుగుతున్న 103 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్**

**-90 బైకులు,6 కార్లు, 2 ఆటోలు, 58 సెల్ఫోన్లు స్వాధీనం**

**-73 డ్రంకెన్ డ్రైవ్ కేస్ లు నమోదు**





తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 30:నల్లగొండ పట్టణం ఆదివారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో వరుసగా రెండవ రోజు వన్ టౌన్, టూ టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు సిఐలు 15 మంది ఎస్సైలు, 98 మంది కానిస్టేబుల్ మొత్తం 13 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్లగొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేసి నల్గొండ పట్టణాన్ని జల్లెడ పట్టడం జరిగింది. యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ సహాయం తో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 103 మందిని అదుపులోకి తీసుకొని డిఎస్పీ కౌన్సిలింగ్ చేయడం జరిగింది.అలాగే వారి వద్ద నుండి 90 బైకులు, 6 కార్లు, 2ఆటో లు, 58 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.అలాగే తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 73 మంది పై డీడీ కేస్ లు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ 31 కార్యక్రమం ఉద్దేశించి, అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న మరియు అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని డిసెంబర్ 31 వ తారీఖు వరకు రెగ్యులర్గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ డిసెంబర్ 31 వ తారీకు యాక్సిడెంట్ ఇన్సిడెంట్ ఫ్రీ గా నల్గొండ పట్టణాన్ని చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, రాజు ఎస్ఐ లు నాగరాజు సైదులు సురేష్ సందీప్, శంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసి దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- 141 అప్లికేషన్ల రాక**





సిరిసిల్ల, డిసెంబర్30,(తెలంగాణ పత్రిక)జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు అందజేసి, సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. రెవెన్యూ శాఖకు 56, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 26, ఎస్పీకి 7, ఎస్ డీ సీ, జిల్లా సంక్షేమ అధికారి కి ఐదు చొప్పున, విద్యా శాఖకు 4, ఉపాధి కల్పన శాఖకు 3, జిల్లా పంచాయతీ అధికారి, హండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, సర్వే, వ్యవసాయ శాఖ, ఎంపీడీఓ ఎల్లారెడ్డి పేటకు రెండు చొప్పున, ఎంపీడీవో కొనరావుపేట, వీర్నపల్లి, వేములవాడ రూరల్, ముస్తాబాద్, గంభిరావుపేట చందుర్తి, డీఎం డబ్ల్యూఓ, ఎల్ డిఎం, ఈఓ వేములవాడ టెంపుల్, లేబర్ ఆఫీసర్, ఇరిగేషన్, ఎంబీ ఇంట్రా, ఏరియా ఆసుపత్రి, ఎస్సీ కార్పొరేషన్,సెస్, అటవీ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి.ఇక్కడ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో 150 ఫీట్ల రోడ్లు చేసిన తక్కువే....



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30నిజామాబాద్ పట్టణంలో ఫుట్ పాత్ వ్యాపారాలు విపరీతంగా పెరిగిపోయాయి, ఒకవేళ వాళ్ళు తీసుకున్న మదిగే దాని ముందట 10 ఫీట్ల జాగాలు ఆపుకుంటూ ఫ్లెక్సీ బోర్డులు ఇడ్లీ సెంటర్లో వారైతే రోడ్డుపైనే ఇడ్లీలు అమ్ముతున్నారు. టిఫిన్ల కోసం వచ్చిన కస్టమర్లు రోడ్లపైనే టూ వీలర్స్ ను ఆపుతున్నారు. కార్లు ఇతర ప్రజలు పోవాలంటే చాలా ఇబ్బందిగా మారుతుంది. గల్లీలకు పోయే రోడ్లు కూడా కనపడుతలేవు. ట్రాఫిక్ పోలీసులు బల్దియా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పెద్ద బజారులో దాదాపు 20 ఇడ్లీ సెంటర్లు ఉన్నాయి వీరి వ్యాపారం వలన డ్రైనేజీలన్నీ మూసుకుపోయాయి మరియు రోడ్డుపై ఆక్రమణలు ఎక్కువయ్యాయి వచ్చిన కస్టమర్ల వాహనాలు వాహనాలు నిలపడం వల్ల ఇతరులకు వాహన సోదరులకు కార్లకు రోడ్లు మూసుకుపోయిన పరిస్థితి అలాగే తిలక్ గార్డెన్ చౌరస్తా నుండి పాత కలెక్టరేట్ పోయేవరకు వాహనాలు రోడ్లపైనే విపరీతంగా నిలుపుతున్నరు అక్కడ ఒక ఛాయి సెంటర్ వద్ద పదుల సంఖ్యలో వాహనాలు నిలుపుతున్న అధికారుల చర్యలు శూన్యం తిలోక్ గార్డెన్ పైన కమర్షియల్ టాక్స్ కార్యాలయం ఉంటుంది కమర్షియల్ పనుల పై వచ్చిన వ్యాపారులకు పార్కింగ్ సౌకర్యం లేదు వారు కూడా పదుల సంఖ్యలో వాహనాలను రోడ్లపైనే నిలుపు తున్నారు.కూత వేటు దూరంలో పోలీస్ కమిషనర్ కార్యాలయం ఉన్న ఏలాంటి చర్యలు లేవు. ఇకనైనా అధికారులు స్పందించి నగరంలో రోడ్డు ఆక్రమణ వ్యాపారాలను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు

# పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల రూపాయల స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి...

**- విద్యారంగ సమస్యల పైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ ది.**

**- ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్.**



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 30,తెలంగాణ పత్రిక.. ఎస్ ఎఫ్ ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండా ను జిల్లా అధ్యక్షులు కె వై ప్రణయ్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు మల్లేష్, విక్రమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణయ్, విక్రమ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థులకు రావల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి. అరుణ్ మండల కమిటీ సభ్యులు తరుణ్, అఖిల్, సతీష్, అనూష, ప్రవలిక, దినేష్, తనిష్క్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన 2 ఎకరాల భూమి ప్రభుత్వానికి అప్పగింత

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**

**- ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించిన లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ**

**- ప్రభుత్వ భూమి అప్పగింత పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్%డ%ఎస్పీ**



సిరిసిల్ల, డిసెంబర్30,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ఆక్రమణకు గురైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ తిరిగి ప్రభుత్వానికే అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ 2018 సంవత్సరంలో తాడూరు గ్రామ సర్వే నెంబర్ 545/1/1/3/1 లో గల 2 ఎకరాల భూమి ప్రభుత్వం తనకు కేటాయించిందని, 2 ఎకరాల భూమిని మాజీ సర్పంచ్ పద్మ ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాత్రికేయులు తదితరులు ఉన్నారు.

## నిజామాబాద్ డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30నిజామాబాద్ నగరంలో మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో ఇద్దరికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో తనిఖీలు చేస్తుండగా మద్యం సేవించి బైక్‌లు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ చేశారు. అనంతరం సోమవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా శ్రీనివాస్‌కు ఒకరోజు, శంకర్‌కు రెండురోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అలాగే మరో 25 మందికి రూ. 3,500 జరిమానా విధించారు.

## నల్గొండ సభకు సిపిఐ నాయకులు..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 30: నల్గొండలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవ భారీ బహిరంగ సభ కు ఆ పార్టీ మండల నాయకులు సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బైసా స్వామి మాట్లాడుతూ..సిపిఐ తోనే కార్మిక కర్షక ప్రజా సమస్యలు పరిష్కారమతాయన్నారు. తరలి వెళ్లిన వారిలో తూటి వెంకటరెడ్డి,చిర్ర వెంకన్న గౌడ్,శ్రీరామ్ వెంకటేశ్వర్లు,పద్మ,రఫీ,గంట నాగన్న,కోల ఇత్తారి,సలీం ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి



**- డీసీపీ శోభన్ కుమార్**

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక.. మాదాపూర్ జోన్ లో నూతన సంవత్సరం సందర్భంగా ఈవెంట్స్ నిర్వహించే నిర్వహకులతో మాదాపూర్ ఎస్వోటీ డిసిపి పి శోభన్ కుమార్, అడిషనల్ డీసీపీ పి శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ ఎస్ఆర్టి ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్,ఎస్ఐలు బాలరాజు, శ్రీనివాసులు ఈ మీటింగ్ ను నిర్వహించి పలు సూచనలు సలహాలతో పాటు పలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజలు,యువత డిసెంబర్ 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. 31వ తేది రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎవరైనా ట్రిపుల్ రైడింగ్ చేసినా,ప్రమాదకరంగా వాహనాలు నడిపినా, ఈలలు,కేకలు వేస్తూ బైకుల పై వెళ్లినా అటువంటి వ్యక్తులను గుర్తించి, వారిపైన చట్టపరమైన చర్యలు తీస్కొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు ఎవరైనా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, గంజాయి డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పట్ల ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తనిఖీల్లో పట్టుబడ్డ వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ సిట్టింగులు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులను తలపెట్టే వారిపట్ల మఫ్టీ టీమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆర్కెస్ట్రా,డీజేలు, మైకులు ఉపయోగించడం బాణసంచా పేల్చడం నిషేధమని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు గానీ, విదేశాలకు వెళ్ళుటకు వీసాలు గానీ పొందడం వీలుకాదని గమనించాలన్నారు. పై సూచనలు సలహాలు గమనిస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బ తినకుండా ఒకరినొకరు సహకరించుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. సమస్యలు తలెత్తినప్పుడు పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# బీసీలను నమ్మించి మోసం చేసింది కవిత...

**- పదేళ్ల అధికారంలో ఏనాడు బీసీల గురించి ఆలోచించలేదు.**

**-అధికారం కోల్పోయక బీసీల జపం చేస్తుంది.**

**- ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్**

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలు కవిత ఉచ్చులో పడొద్దని, పదేళ్ల అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఏనాడు వారి సంక్షేమం పట్టించుకోలేదని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్ ఆరోపించారు.నగరంలోని ఓ హెూటల్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం కోల్పోయిన తర్వాత కేవలం స్వప్రయోజనాల కోసమే కల్వకుంట్ల కవిత బీసీల జపం చేస్తుందని ఆక్షేపించారు. బీసీలు ఇప్పటికైనా రాజకీయ చైతన్యం తెచ్చుకొని కవిత ఉచ్చులో పడవద్దని ఆయన సూచించారు. స్థానిక ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రజాశాంతి పార్టీ తరపున ప్రతి గ్రామంలో ఉచిత వైద్యం, విద్య అందిస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ నినాదాన్ని ఎంచుకున్నారన్నారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారన్నారు. చనిపోక ముందు డి.శ్రీనివాస్ తనతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలను పీసీసీ చీఫ్ గా చేస్తూ బానిసలుగా మారుస్తుందని చెప్పారని పేర్కొన్నారు. మధుయాష్కీ తనను కలిసిన తర్వాతే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇచ్చారని చెప్పారు.ఎమ్మెల్సీ కవిత కొత్త వేషం కట్టి బిసి నినాదం అందుకున్నారని,బీసీ వర్గాలకు నేను అండగా ఉండడంతో కవితకు పాల్ భయం పట్టుకుందన్నారు.బిసి లు కవిత మాయలో పడొద్దని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 8 లక్షల కోట్ల స్కామ్ జరిగిందన్నారు.బంగారు తెలంగాణా అంటూ అప్పుల తెలంగాణ గా మార్చారని,ప్రజా శాంతి పార్టీ అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపిస్తే వంద రోజుల్లో గ్రామాల్లో అబివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బీసీల



ఓట్లతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ మోసం బీసీలను మోసం చేస్తోందన్నారు.రాష్ట్రంలో ఒక్క బిసి నేతనైనా ముఖ్యమంత్రిని చేశారా అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్, బీ ఆర్ఎస్, బీజేపీ పార్టీలు బిసిలను ఓటు బ్యాంక్ గా వాడుకుంటోందని విమర్శించారు.

# క్షేత్రస్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది

**- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్ ప్రజలకు సూచనలు**

**- నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు**

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక)అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం. ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు.మద్యం సేవించి రోడ్లపై వాహనములు నడుపరాదు, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ వాహనాలపై తిరగ రాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి మండల పరిధిలోని అన్ని ప్రాంతాలలో గస్తీ ముమ్మరంగా ఉంటుంది.ప్రత్యేక హెచ్చరిక:- మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హెూరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు, ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా. ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట



రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా హెచ్చరించారు.

# వరంగల్‌కు కనీస బస్టాండు లేకపోవడం ప్రభుత్వ పాలనకు నిదర్శనం

**- బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**- నూతన బస్టాండు నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలి**

నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్ కు కనీస బస్టాండు లేకపోవడం ప్రభుత్వ పాలనకు నిదర్శనం – బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . వరంగల్ లో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన చేపట్టిన వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం (వరంగల్ బస్టాండ్ నిర్మాణం కోసం) ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... వరంగల్ జిల్లాకు చుట్టుపక్కల ఉన్న నియోజకవర్గాల బడుగు బలహీన మరియు పేద ప్రజలు అవసరాల నిమిత్తం పట్టణాలకు వెళ్లడానికి అనుసంధానంగా ఉండే వరంగల్ కు బస్టాండ్ లేకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి నూతన బస్టాండు నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్ ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లులో నూతన బస్టాండు నిర్మాణం మొదలుపెట్టే వరకు ఉద్యమం చేస్తామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ టి రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, గురుమూర్తి శివ, వన్నాల వెంకటరమణ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, మహబూబాబాద్ పార్లిమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, దుగ్గొండి మండల



అధ్యక్షులు నేదురు రాజేందర్, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, జిల్లా పదాధికారులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువ మోర్చ నాయకులు, వివిధ మోర్చ ల నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనూచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**- భారత పౌరులకు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- సోమ వారం రోజు స్థానిక గూడూరు బస్టాండ్ లోని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు, బిజెపి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన దాని పై నిరసన తెలియజేస్తూ.. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యం లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ కొత్తగూడ, గూడూరు, గంగారం సబ్ డివిజన్ కార్యదర్శి, ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో, బిజెపి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హెూం శాఖ మంత్రి అమిత్ షాన్ వెంటనే భర్తరఫ్ చేయాలని, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఈ పరిణం ఈ పరిణామాన్ని తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా, అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే, అగౌరవపరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హెూదాకు తగదని, ఇది దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీయటమేనని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధాన మంత్రి మోడీ స్పందించకపోవడం విచారకరం అని వారు అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలను ప్రజలపై రుద్దుతూ, దేశంలో మత ఘర్షలకు రెచ్చగొట్టుతూ, హిందూ మతం వాదాన్ని దేశంలో ప్రచారం చేస్తూ, దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి%అ% వారు అన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ



డెమోక్రసీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డేమోక్రసీ జిల్లా నాయకులు గజ్జి లింగన్న, పెనక భరత్, సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టెం అచ్చన్న, కొట్టెం వజ్జయ్య, కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్న లు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ పద్మశాలి సంఘం వైకుంఠధామా స్థల సేకరణకు నా పూర్తి సహకారం అందిస్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్ లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు సకినాల ప్రసాద్ ,బెజగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గారికి డివిజన్ లో నీ పద్మశాలి సంఘనికి వైకుంఠ ధామం కొరకు స్థల సేకరణ విషయంలో పూర్తి సహకారం ఉండాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తో మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్ని కులాల వైకుంఠధామాలకు నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ అభివృద్ధి లో తనదైన మార్కు వేసుకున్నారని ప్రశంసిస్తూ పద్మశాలి సంఘానికి సంబంధించిన 674 కుటుంబాలకి వైకుంఠధామం లేదని వైకుంఠ దామం కొరకు స్థల సేకరణ విషయంలో వారి పూర్తి మద్దతు పద్మశాలి సంఘానికి ఉండాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో డివిజన్ కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్క కుల సంఘం వారికి వైకుంఠధామాల కొరకు ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ , నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలుపుతూ, డివిజన్లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కొరకు వైకుంఠధామం స్థల సేకరణ విషయంలో ఎమ్మెల్యే



బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి వీలైనంత త్వరలో వైకుంఠధామానికి ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకుండా జగన్, బింగి శ్రీనివాస్, మరియు చిల్కానగర్ డివిజన్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు నాగార్జున, దాసరి శ్రీనివాస్, దేవసాని బాలచందర్, సామల నాగరాజు ,నర్సింగ్ రావు, అంజయ్య ,రమేష్ ,పాముల ఆంజనేయులు, చందు, కృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, పాముల బాలకృష్ణ ,చంద్రశేఖర్ మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రాణం మీదికొచ్చిన 500 రూపాయల గొడవ



శంషాబాద్ ప్రతినిధి డిసెంబర్ 30 ఐదు వందల రూపాయల కోసం గొడవపడి గొడవ కాస్త పెద్దదిగా మారి ఒకరి ప్రాణం కోల్పోయిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ లో చోటు చేసుకుంది. పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం శ్రీనివాస్ అనే డైలీ లేబర్ చంపిన గుత్తేదారు సాయి అనే వ్యక్తి మధ్య 500 రూపాయల విషయంలో గొడవ తలెత్తడంతో శ్రీనివాస్ సాయిను తనకు ఇవ్వవలసిన 500 రూపాయల కొరకు సాయితో తగాదాకు దిగాడు తాగిన అనంతరం మద్యం మత్తులో ఇద్దరు ఒకరినొకరు కొట్టుకున్నారు. ఆవేశానికి లోనైనా సాయి పక్కనే ఉన్న డ్రైనేజ్ మూత తీసుకొని శ్రీనివాస్ తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావం కాగా హాస్పటల్ తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. ఇట్టి విషయమై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే నిరంతరం కృషి



**- గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు పరిష్కారం**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 30:ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 43 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీవిద్యాధరి క్షేత్రంలో..! మూల నక్షత్ర విశేష పూజలు..!



**- విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం..!**

**- నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి..!**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక):ప్రసిద్ధ వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంలో సోమవారం మూల నక్షత్ర విశేష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ వేదపండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, లక్ష పుష్పార్చన, చండీ హెూమం, ప్రత్యేక పూజలు, అలంకరణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యాల కల్పనలో సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ నిమగ్నమైంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి...

**- పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి.**

**- ఎస్ఎఫ్ఐ జెండా విద్యార్థుల అండా ..**

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం డిసెంబర్ 30 ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ఇన్స్టిట్యూషన్ బేస్డ్ ఆర్గనైజేషన్ రాయల్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ జెండా ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐజిల్లా కమిటీ సభ్యులు , అర్జున్ ఎస్ ఎఫ్ ఐనాయకులు,రవీందర్, రాజు, నవీన్ ,స్వప్న, మమత,కవిత, మానస, అంజలి, అనిత ,తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్

**- అన్యాక్రాంతమైన ధర్మ చెరువు గ్రామంలో వచ్చింది భూమికి కరువు శీర్షికన ప్రచురితమైన కథనం**

**- బొబ్బాయిపల్లి ధర్మ చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోండి**

**- కుకునూరుపల్లి తహసిల్దార్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి**

**- పత్రికలో ప్రచురితమైన కథనం, ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్**



తెలంగాణ పత్రిక

అన్యాక్రాంతమైన ధర్మ చెరువు.. గ్రామంలో వచ్చింది భూమికి కరువు..!

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి ధర్మ చెరువు శిఖం ఆక్రమణపై ఇటీవల తెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి, ఫిర్యాదుకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి స్పందించారు. అన్యాక్రాంతమైన ధర్మ చెరువు గ్రామంలో వచ్చింది భూమికి కరువు అనే శీర్షికతో తెలంగాణ పత్రికలో ప్రచురితమైన క్లిప్పింగ్ తో పాటు ఫిర్యాదును సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వీకరించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తులతో కొద్దిసేపు మాట్లాడి ఆక్రమణ జరిగిన తీరుపై అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. బొబ్బాయిపల్లిలోని ధర్మ చెరువు ఏ విధంగా ఆక్రమణ జరిగిందో, ప్రస్తుతం చెరువు ఏ విధంగా తయారైందో తదితర విషయాలపై పత్రికలో వచ్చిన పూర్తి కథనం కలెక్టర్ పరిశీలించారు. పత్రిక కథనం, ఫిర్యాదుపై అన్ని విషయాలు క్షుణ్ణంగా చదివి తెలుసుకొని కలెక్టర్ వెంటనే కుకునూరుపల్లి తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడి ధర్మ చెరువు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించారు. తమ సమక్షంలో తహసిల్దార్ తో కలెక్టర్ మాట్లాడి ధర్మ చెరువును అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించడం పట్ల ఫిర్యాదుదారులు హర్షం ప్రకటించారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసుకున్న వ్యక్తుల కబంధ హస్తాల నుండి స్వాధీనం చేసుకొని ధర్మ చెరువును ధర్మంగా కాపాడుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# జనవరి 8న మైనంపల్లి గజ్వేల్ నియోజకవర్గం పర్యటన...

**- మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ బాబా**

గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, డిసెంబర్ 30, తెలంగాణ పత్రిక:మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ పర్యటనను విజయవంతం చేయాలని మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ బాబా పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 8న మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు చేస్తున్న పర్యటనను పురస్కరించుకొని హైదరాబాదులో ఆయనతో సమావేశమైనట్లు సయ్యద్ బాబా తెలిపారు. హనుమంతరావు గజ్వేల్ పర్యటనను విజయవంతం చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి హనుమంతరావును స్వాగతించి ఆయన పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మైనంపల్లి హనుమంతరావును కలిసిన వారిలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గోపాల్ రావు పంతులు, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, పట్టణ నాయకులు మామిడి కృష్ణ, బయ్యారం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు సింగం రాజు యాదవ్, యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, కృపానందం, ఎస్సీ సెల్ జగదేవపూర్ నాయకులు రతన్, భూపాల్ రెడ్డి, తిరుపతి, నల్ల శ్రీను, జానీ, రవి తదితరులు ఉన్నారు.




# ప్రపంచంలో హాని కలిగించని వ్యసనం చదువు మాత్రమే

**- ఉజ్వల భవిష్యత్... ఉత్తమ ప్రతిభ పది నుండే ప్రారంభం...**

**- సిద్దిపేట విద్యార్థులు పది నుండే ఉత్తమ ప్రతిభ చూపాలి.**

**- సిద్దిపేట నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థుల తల్లి తండ్రులకు ఉత్తరం వ్రాసిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్ రావు**

నంగునూరు/సిద్దిపేట, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):మార్చిలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు తమ పిల్లలను ప్రత్యేక శ్రద్దపెట్టి చదివించాలని మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యుడు హరీశ్ రావు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్తరం సోమవారం రాశారు. ఈ ఉత్తరంలో పలు సూచనలు చేశారు..ఈ ప్రపంచంలో 'హాని' కలిగించని వ్యసనం ఏదైనా ఉందంటే అది చదువు మాత్రమే. ఎంత చదివితే అంత సత్ప్రయోజనం చేకూర్చగలిగే ఔషధం కూడా చదువే. చదువును నమ్ముకున్న వారంతా తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారు. నిరుపేద కుటుంబాల్లో జన్మించి దేశాలను పాలించే స్థాయికి ఎదిగిన వారు కొందరైతే.. నేటి సాంకేతిక యుగానికి సంస్కరణలు రచించిన వారు ఇంకెందరో ఉన్నారు. ప్రణాళికా బద్ధమైన చదువు మన తలరాతను మారుస్తుంది. దీనికి సజీవ సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇదే సరైన సందర్భంగా భావిస్తున్నానని హరీశ్ రావు కొన్ని విలువైన అంశాలు ఉత్తరంలో వ్రాసారు. ఉత్తరంలోని విషయాలు ఆయన మాటల్లోనే...మరి కొద్ది రోజుల్లోనే మీ పిల్లలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారు. వారి చదువులో ఇది అత్యంత కీలకమైన ఘట్టం. మంచి మార్కులతో గట్టెక్కితేనే ఉన్నత చదువుల దిశగా ముందడుగు వేసే అవకాశం ఉంటుంది. లేదంటే మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి, మీ పిల్లల చదువుకు ఎలాంటి అర్థం ఉండదు.మీ పిల్లలు వారి చదువుల్లో విజయం సాధించాక మీరు ఇచ్చే అభినందన కన్నా మీ పిల్లలు పరీక్షలు వ్రాసే ముందు మీరు తీసుకొనే ప్రత్యేక శ్రద్ద ఎంతో ముఖ్యం. వార్షిక పరీక్షలు ముగిసే వరకు పిల్లలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉంచండి. విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలు, టీవీల జోలికి వెళ్లకుండా చూడండి. మీ ఇంటికి సంబంధించిన పనులను కూడా చెప్పవద్దు. ఈ పోటీ ప్రపంచంలో సాదాసీదాగా కాకుండా ప్రతిభను చాటితేనే మంచి అవకాశాలు వస్తున్నాయి. మీ ఆశలకు, మీ పిల్లల ఆశయాలకు మధ్య వారధిగా నేను నిలవాలని గత నాలుగేళ్లుగా భావించి అందుకు అనుగుణంగా విద్యా సౌకర్యాల కల్పన కృషి చేస్తున్నాను. దీనివల్ల సిద్దిపేట నియోజకవర్గంలో చదివిన పదో తరగతి విద్యార్థులంతా అత్యధిక మార్కులు సాధిస్తున్నారు.నూటికి నూరు శాతం పాసవుతున్నారు. ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలో 169 మంది సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు గత ఏడాది సీట్లు సాధించడం గర్వకారణం. ఉచిత ఇంజనీరింగ్ విద్యతోపాటు మంచి ఉద్యోగాలను దక్కించుకుంటున్నారు. మీ పిల్లలు మంచి మార్కులతో పాస్ కావలనేదే నా ఆకాంక్ష .నా తపన. నా వంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులతో పాటు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నాను. జిల్లా విద్యాధికారి నుండి మీ పిల్లలకు చదువు చెప్పే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కూడా సమీక్షలు నిర్వహిస్తాను. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఒక్క మార్కు కూడా తగ్గకుండా డిజిటల్ కంటెంట్ ద్వారా ప్రతీ సబ్జెక్టుపై అవగాహన కల్పిస్తున్నాం. అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచిన మన సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో కూడా ఆదర్శంగా నిలవాలనేదే నా తాపత్రయం. ప్రజాప్రతినిధిగా, మీ కుటుంబంలో ఒకడిగా నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాను. మీరు కూడా మీ పిల్లలను బాగా చదివించండి. చదువుతో పాటు చేతిరాత చక్కగా ఉండేలా చూడండి. ఇక మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. కష్టంగా కాకుండా ఇష్టం గా చదివించి, మీ పిల్లల బంగారు భవితకు బాటలు వేయగలరు" అంటూ ఉత్తరోపదేశం చేశారు.



# అమావాస్య వాసవి అన్నప్రసాదం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక): నేటి సోమవారం అమావాస్య సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సిద్ధి బిక్షపతి లక్ష్మి నర్సమ్మ దంపతుల సౌజన్యంతో సోమవారం అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణలు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, అమావాస్య రోజున అన్నదానం గాని వస్త్రదానం గాని ఏదైనా వస్తు దానం చేసిన వారికి పుణ్యం లభిస్తుందని అన్నారు. దాదాపు ఐదు సంవత్సరాల నుండి నిర్విరామంగా ప్రతి అమావాస్య రోజున అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి బిక్షపతి, సిద్ధి రామచంద్రం, నేతి శ్రీనివాస్, గోలి సంతోష్, అయిత సత్యనారాయణ, రుక్మయ్య, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, భద్రయ్య, కాశీనాథ్, దూబకుంట లక్ష్మణ్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సీ ఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి

**- సాదుల పవన్ కుమార్**



నంగునూరు, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):సీ ఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల్లో సీఎం రేవంత్ రెడ్డి తన మార్క్ పాలనను చూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి అడుగుపెట్టిన నాటి నుంచి సీఎం అయ్యే వరకూ విశ్రమించకుండా పార్టీ కోసం పని చేశారన్నారు. ముఖ్యమంత్రి అయిన తరువాత తనదైన మార్క్ పాలనతో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఒకే విడతలో రూ 2 లక్షల వరకు రైతు రుణ మాఫీ చేసి కొత్త రికార్డు నెలకొల్పారనీ, అదే విధంగా దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మూసి, రివర్ ఫ్రంట్, ఫోర్త్ సిటి, రీజినల్ రింగ్ రోడ్ వంటి పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారనీ, మూసి ప్రక్షాళన లక్ష్యంగా చేపట్టిన మూసి రివర్ ఫ్రెండ్ ప్రాజెక్ట్ మొత్తం హైదరాబాద్ నగరానికి కొత్త కళ తీసుకొని వస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలో రాజీవ్ ఆరోగ్య శ్రీ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, వ్యవసాయానికి ఉచిత కరెంటు వంటి హామీలను నెరవేర్చారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధి దిశలో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పేరుతో వేరు వేరుగా గురుకులాలు పాఠశాలలు ఉన్నాయనీ, వాటిని ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట ప్రతి నియోజకవర్గంలో ఒకటి నిర్మించాలని సీఎం రేవంత్ యోచిస్తున్నారని తెలిపారు.

# సమాజంలో గురువుల స్థానం గొప్పది



**- ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి**

నంగునూరు, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):సమాజంలో గురువుల స్థానం గొప్పదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి అన్నారు. నంగునూరు మండలం గట్ల మల్యాల ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వ్యాసభట్టు దయానంద రాజు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసు రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కూర రఘోత్తమ రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తరగని ఆస్తి తమ విద్యార్థులే అని చెప్పారు. దయానంద రాజు తన ఉద్యోగ జీవితంలో అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారు అని చెప్పారు. డబ్బు కంటే మంచికి, మానవత్వానికి, విధి నిర్వహణకే ప్రాధాన్యతను ఇచ్చిన దయానంద రాజు జీవితం భావి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆదర్శం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు సరోజిని, రాణి, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు అశోక్ రాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పంతం వెంకట రాజం, పార్థసారథి, రామస్వామి, హరికృష్ణ, జైపాల్ యాదవ్, బట్ట బాలకిషన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# రాయితీ పై మొక్కజొన్న విత్తనాలు

**- మండల వ్యవసాయ అధికారి మోహన్**

తొగుట, డిసెంబర్30(తెలంగాణ పత్రిక):తొగుట మండల వ్యవసాయ అధికారి మోహన్ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.రైతులకు ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా మండల రైతులకు సబ్సిడి పై మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నవని అవసరం అయిన రైతులు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. పూర్తి ధర 5 కిలోల బ్యాగుపై రూ 1375 రాయితీ 500 రైతు మిగతా 875 రూపాయలుచెల్లించాలని తెలిపారు.

# పోటీ పరీక్షలు ప్రతిభను వెలికి తీస్తాయి...

## -నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్

నంగునూరు, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగడానికి దోహదం చేస్తాయని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి అన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అంక్షాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం మండల అధ్యక్షుడు వై. రాంగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీపడి చదివినప్పుడు ఈ పోటీ ప్రపంచం లో నెగ్గుకు రాగలరు అని చెప్పారు. విద్యార్థులు పోటీ పరీక్షలను తరచుగా రాయడం వల్ల సబ్జెక్టు అవగాహన విజ్ఞానం పెరుగుతుంది అన్నారు. పోటీ పరీక్షల్లో జరిగే పొరపాట్లు సరిదిద్దుకుంటూ తమ చదువును మరింత మెరుగు పర్చుకోవాలి అని సూచించారు. ఈ ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగములో తెలుగు మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెటకు చెందిన పి.జస్వంత్, ఎన్. నాగబాబు, జి. శేఖర్ లు మొదటి మూడు స్థానాలు పొందారు. ఆంగ్ల మాధ్యమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో పి.శ్రీజ (జెడ్పిహెచ్ఎస్ నర్మెట), విజ్ఞాన్ రెడ్డి (జడ్.పి.హెచ్.ఎస్ నంగునూరు), అజయ్ కుమార్ (జెడ్పిహెచ్ఎస్ అంక్షాపూర్) మొదటి మూడు స్థానాలు సాధించారు. ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలల విభాగంలో అక్కెనపల్లి ఆదర్శం పాఠశాలకు చెందిన ఎండి అర్షత్, టి అరుణ్, జీల రక్షిత మొదటి



స్థానాలు పొంది జిల్లా స్థాయి ప్రతిభాపరీక్షకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు డబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ధీకొండ గోవర్ధన్, కొత్తపల్లి రవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

**- మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి**

మంగపేట,డిసెంబర్,30 (తెలంగాణ పత్రిక)నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి . వేడుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి అన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించ బడుతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు టపాసులు డీజే లు నిషేధంమద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దురహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం వేడుకలలో నిషేదిత డ్రగ్స్ గ%శీ%జాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందిబహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడతాం ప్రజా జీవనానికి



ఇబ్బంది కలిగించి అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సూరి అన్నారు

# మానుకోట కమ్యూనిస్టు దిగ్గజ నాయకుడు కామ్రేడ్ ధర్మన్న

## - ధర్మన్న 24 వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక)భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేత ప్రజా నాయకుడు అమరజీవి కామ్రేడ్ బి ధర్మన్న 24వ వర్ధంతి సభ కేసముద్రం మండల కేంద్రంలోని కోరుకొండ పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వర్ధంతి సభను సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా తొలత ధర్మన్న విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్దిరెడ్డి ధర్మన్న మరియు ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి మరియు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ మానుకోట కమ్యూనిస్టు ఉద్యమంలో చరిత్రలో నిలిచిపోయే దిగ్గజ నాయకుడు అమరజీవి బి ధర్మన్న అని కొనియాడారు , ధర్మన్న మానుకోట ప్రాంత ప్రజా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు అని అన్నారు, కేసముద్రం ఉద్యమంలో ఆరోజుల్లో ఎన్ని సమస్యలు ఎదురైనా అక్రమ కేసులు నిర్బంధాలు పెట్టిన ఎదురొడ్డి ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ధర్మన్న అని అన్నారు.నాడు ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా గెలిపించడంలో ధర్మన్న పాత్ర గొప్పదని అన్నారు, వేలాది మందికి భూ పోరాటం ద్వారా ఇంటి స్థలాలు పంచిన ఘన చరిత్ర ధర్మన్నది అన్నారు, ధర్మన్న చిన్నతనం నుండే మంచి క్రీడాకారుడుగా అనునిత్యం ప్రజల కోసం తపించే ఉద్యమ నాయకుడిగా ఎదుటివారు కష్టాల్లో ఉంటే సహాయం చేసి గుణాన్ని చిన్ననాటి నుండే అలవర్చుకుని నాటి నుండే ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు, ఈ ప్రాంత ఉద్యమంలో ఏ చెట్టును అడిగిన ఏ గుట్టని అడిగినా ఏ పుట్టనడిగినా ధర్మన్న పేరు వినబడుతుందని అన్నారు.ఈ ప్రాంతంలో సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలలో ధర్మన్న పేరు చరిత్రలో లిఖించబడుతుంది అని కొనియాడారు.నాడు కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామ సర్పంచ్గా గెలిచి ఆ ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించిన మహా నాయకుడు ధర్మన్న అని కొనియాడారు.కుటుంబాన్ని సైతం వదిలి ప్రజల్లోనే కుటుంబాన్ని చూసుకునే వారని అన్నారు, రానున్న కాలంలో ధర్మన్న స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో మరియు పట్టణంలో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుంటామని పిలుపునిచ్చారు.ముఖ్యంగా వంద సంవత్సరాల గలిగిన సిపిఐ ఉద్యమంలో ధర్మన్న స్థానం ప్రత్యేకమైనదిగా కొనియాడారు.ఈ వర్ధంతి సభలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి



అజయ్ సారధి రెడ్డి, మంద భాస్కర్, సాయిచరణ్ ఎస్కే ఇమామ్, దాసరి సాయిలు, పూజారి రవి ,గుండెల కొమురయ్య,, ధర్మన్న కుమారుడు ఎన్నారై బి రంజిత్ రెడ్డి పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న కట్లోజు పాండురంగ చారి వీరవెల్లి రవి , మంగి పుల్లయ్య, మడత నారాయణ, మాంకాల వెంకన్న, భూక్య శ్రీను, దాసరి యాకయ్య, పెద్ద బోయిన శీను, చొప్పరి వెంకటయ్య మంగి సురేష్, చొప్పరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితుల పై చర్యలు తీసుకోవాలి...

## - ఏసిపి ని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం

## - అయ్యప్ప స్వాములను కఠినంగా శిక్షించాలి. డిబిఎఫ్ నేత పి.శంకర్

దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్30(తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం మండలం పహడిషరిఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దళితుడైన రాములు లు పై దాడి చేసి కాళ్ళు మొక్కించుకొనిఅవమానపరిచిన నిందితులన పై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మహేశ్వరం ఎసిపి ని ఆదేశించారు. సోమవారం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ దళిత ప్రధానొపాధ్యాయుడు రాములు పై దాడి చేసి అవమానపర్చిన అయ్యప్ప స్వాములను కఠినంగా శిక్షించాలని, పాఠశాలలో మత విశ్వాస కార్యక్రమాలు నిర్వహించకుండా ఆంధ్రప్రదేశ్ లా తెలంగాణ ప్రభుత్వం జిఓ తీసుకరావాలని కోరుతు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు విన్నవించారు. స్పందించిన చైర్మన్ మహేశ్వరం అసిస్టెంట్ పోలీసు కమిషనర్ కు ఫోన్ చేసి దాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించగా నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశామని త్వరగతిన విచారణ పూర్తి చేసి అరెస్టు చేస్తామని ఎసిపి చెప్పారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దళితుడైన రాములు సార్ పై మతోన్మాద మూకలు అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం ఉద్దేశపూర్వకంగా దాడి చేసి బెదిరింపులకు పాల్పడి అయ్యప్ప స్వాముల కాళ్ళను టిచర్ తో మొక్కించుకొని, క్షమాపణ చెప్పించి అవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.2024 డిసెంబర్ 21న విద్యార్థులను లెక్కలు అప్పచెప్పాలని అడిగిన పాపానికి, సరిగా లెక్కలు చెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టిన%శీ%దుకు కాలితో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని తన్నాడనే దుష్ప్రచారం చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి డిసెంబరు 23 వతేదీ వరకు ఒక ముఠాను సమీకరించి, పథకం ప్రకారం ప్రధానోపాధ్యాయుడి పై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి, ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య అన్నారు.ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందన్నారు.అంతేకాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లేకుండా హిందుత్వ సంఘాలు, స్వాములు అనే వాళ్ళు ఈ విషయాన్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని కొట్టడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేకమైనదని అవమానవీయమైనదన్నారు.విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూఢ విశ్వాసాలకు బానిసగా మారి, శిరస్సు వంచడం, కాళ్ళను మొక్కడం వంటి మూఢ నమ్మకాల తదితర పనులు చేయకూడదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్ళు



మొక్కించడం, వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం,కుట్రపూరితంగా పథకం ప్రకారం దాడిగా పరిగణించాలన్నారు.అంతే కాకుండా దాడిలో పాల్గొన్న నిందితులపై నమోదైన (ఎఫ్ఐఆర్ నంబర్ 682/2024,తేది29-12-2024 ) కేసులో నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు శాస్త్రీయ భావనలను పెంపొందించాలని, ప్రధానంగా విద్యార్థులలో, సమాజంలో, శాస్త్రీయ భావనలని, ఆలోచన పెంపొందించాలి.పాఠశాలలో ఎలాంటి మత విశ్వాస కార్యకాలపాలు చేయవద్దని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చెస్తున్న జివొ ను తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం నూతన జిఓ తీసుకవచ్చి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో మత విశ్వాస, విద్వేష కార్యక్రమాలను ఆరికట్టాలన్నారు. అంతే కాకుండా ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలన్నారు.

# చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శిగా పేర్ల రమేష్ నియామకం

కుకునూరుపల్లి, డిసెంబర్ 30,(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చేనేత ఐక్యవేదిక కార్యదర్శిగా కుకునూరుపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్కెవి రాష్ట్ర నాయకులు పేర్ల రమేష్ నియామకం అయ్యారు. చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శిగా నియామకం జరిగినట్లు పేర్ల రమేష్ తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన పద్మశాలిలను పట్టించుకొనే నాథుడే లేదని ఆయన మండిపడ్డారు. పద్మశాలీ కుటుంబ సభ్యులు ఐకమత్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేసి హక్కుల సాధనలో



ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్, జిల్లా అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ లకు పేర్ల రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతానికి పాల్పడితే కఠిన చర్యలు...

## - సిఐ బండారి కుమార్...

**నూగురు వెంకటాపురం, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక)**న్యూ ఇయర్ వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెంకటాపురం సిఐ బండారి రవికుమార్ తెలిపారు.సోమవారం పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలన పాటించవల్సిందిగా సీఐ విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా షాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.కొత్త సంవత్సరం విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేయాలని తెలిపారు.న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్,అతివేగం, ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘ పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యల తీసుకొబడతాయని తెలిపారు.ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరారు.అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బందికలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. అని అన్నారు. నూతన సంవత్సర వేడుకల గురించి ఎవరికి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ ఎటువంటి అనుమతులు జారీ చెయ్యలేదన్నారు . ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఈవెంట్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.డి జె సౌండ్ సిస్టమ్స్ పెట్టి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ, వృద్ధలకు, పేషంట్లకు, గర్భవతులకు, పిల్లలకు ప్రాణహాని కలిగే విధంగా చేసే వారిపై కఠిన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి, వాహనాలను/ఎక్విప్మెంట్ ను సీజ్ చేసి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకోన బడుతుందని తెలిపారు.కావున పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని వెంకటాపురం సిఐ బండారి రవికుమార్ విజ్ఞప్తి చేశారు.




# మన్మోహన్ సింగ్ మరణాన్ని రాజకీయం చేస్తున్న - కాంగ్రెస్...

**నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు..ప్రధానిగా పదేళ్లు సేవలు అందించిన మన్మోహన్ సింగ్ ను ఒక రబ్బరు స్టాంపుగా వాడుకొని అడుగడుగున అవమానించింది సోనియా, రాహుల్, మన్మోహన్ తెచ్చిన ఆర్డినేన్స్ ను చింపేసిన ఘనత రాహుల్ కె దక్కుతుంది అన్నారు.మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంచనాలతో అంత్యక్రియలను జరిపించి, ఢిల్లీలోనే స్మారక స్థాల్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అయిందన్నారు.తెలంగాణ బిడ్డగా ఈ దేశానికి ప్రధానిగా సేవాలాందించిన పీవి నర్సింహారావు చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు నిర్వహించకుండ అతని భౌతిక ఖాయాన్ని పార్టీ కార్యాలయంలో పెట్టనివ్వకుండ అవమానించిన పార్టీ కాంగ్రెస్.అది ఆనాడు తెలంగాణ బిడ్డకు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన గౌరవం అని అన్నారు.బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాగానే తెలంగాణ బిడ్డ పీవికి భారత రత్న ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు.ఈనాడు మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రతేక అసెంబ్లీ పెట్టి సంతాప తీర్మానం పెట్టడం పై తెలంగాణ బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేయనివారు ఎంపీడీవో, మున్సిపల్ , మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 30:**ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేయనివారు ప్రస్తుతం ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ- సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాల పై ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా వివిధ కారణాల వల్ల కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోలేదని ,అలాంటివారు ఇప్పుడు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో లేదా మున్సిపాలిటీకి చెందిన వారైతే మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన ఈ నెల 31 లోపు సర్వేను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, సర్వే చివరి దశకు చేరుకున్నందున జాగ్రత్తగా ,నాణ్యతగా ఉండేలా చూడాల్సిన అవసరం మండల ప్రత్యేక అధికారులపై ఉందని ఆమె చెప్పారు. సర్వే నాణ్యత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బాగా చేయటం పట్ల ఆమె మండల ప్రత్యేక అధికారులను ,ఎంపీడీవోలను అభినందించారు.ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.
ముఖ్యంగా పిర్యాదుదారులు మళ్ళీ మళ్ళీ తిరగకుండా ఫిర్యాదు పరిష్కారంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ,పరిష్కారం అయ్యేలా ఉంటే తక్షణమే పరిష్కారం చేయాలని, లేనట్లయితే ఎందుకు పరిష్కారం



కావడం లేదో ఫిర్యాదు దారుకి తెలియజేయవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. ఇదే పద్ధతిని డివిజన్, మండల స్థాయిలో సైతం ఫిర్యాదుదారులకు తెలియజేసి ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని అన్నారు.కాగా ఈ సోమవారం (66) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్ ,గృహ నిర్మాణ పిడి రాజకుమార్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# వాహనంలో గోవుల అక్రమ తరలింపు



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 30**నిజామాబాద్ వైపు నుంచి అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని భిక్కనూరు టోల్ ప్లాజా సిబ్బంది అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. సోమవారం నిజామాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం టోల్ ప్లాజా వద్ద నిలపగా, వాహనంలో సుమారు 25 నుంచి 30 గోవులు ఉండడంతో అడ్డుకున్నారు. అయినా డ్రైవర్ వాహనం ఆపకుండా వెళ్లగా సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పోలీసులు డీసీఎంను వెంబడించి మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివనూర్ సమీపంలో పట్టుకున్నారు. వెంటనే డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. దీంతో వాహనాన్ని జంగంపల్లి గోశాలకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేశారు. ఆవుల తరలింపును అడ్డుకున్న టోల్ ప్లాజా సిబ్బందిని మండల హిందూ సేవాదళ్ సమితి సభ్యులు అభినందించారు.

# ఉనికి కోసమే కాంగ్రెస్ పై కవిత అబద్ధపు మాటలు..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**మాయమాటలు చెప్పడంలో కెసిఆర్ కుటుంబాన్ని మించిన వారు రాష్ట్రంలో లేరుజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిఉనికి కోసం కల్వకుంట్ల కవిత అబద్ధాలు మాట్లాడుతుంది. ఏ ప్రభుత్వ హయాంలో క్రైమ్ రేట్ పెరిగిందో ఏ ప్రభుత్వ హయాంలో క్రైమ్ రేట్ తగ్గిందో చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం మీరు సిద్ధమైతే మాతో చర్చకు రావాలి. టిఆర్ఎస్ హయంలో చేసిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పాపాలను కడుగుతూనే ప్రజలకు అభివృద్ధి పనులను చేస్తుంది. కేవలం కాంగ్రెస్ ను విమర్శించాలనే ఆలోచనతోనే కవిత నిజామాబాద్ కు రావడం జరిగింది. కానీ ఏ రోజు కూడా ఎంపీగా ఎమ్మెల్సీగా ప్రజలకు అందుబాటులో కవిత లేదని, పోలీసులను తమ స్వార్థాల కోసం వినియోగించుకున్న వ్యక్తులు టిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, రైతు సోదరులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశాం. అదేవిధంగా వంట గ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకే అందిస్తున్నామని ,ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షల వరకు పెంచామని, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది. 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ సమయంలో రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ఆహారం గురించి పట్టించుకోక వారిని ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డైట్ మరియు కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే నిజం షుగర్ ఫ్యాక్టరీ మూతపడింది. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ప్రారంభిస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ హయంలో లాగా ప్రతిపక్ష ఎంఎల్ఏలను కట్టడి చేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదు. దానివల్లని ఈరోజు టిఆర్ఎస్ బిజెపి ఎమ్మెల్యేలు ఎక్కడికైనా వెళ్లి ప్రభుత్వ అధికారులతో పనులు చేయించుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు కవితను మర్చిపోయారని కేవలం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం వల్ల మళ్ళీ ప్రజలలో గుర్తింపు ఉంటుందని కవిత అనుకోవడం చూస్తుంటే ఆది ఆమె అవివేకానికి నిదర్శనమని, ప్రజలు చేసిన అభివృద్ధిని మాత్రమే గుర్తుంచుకుంటారని దీనిని కవిత గుర్తు చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఏడాది పాలనలో ప్రజలకు రాక్షస పాలన నుండి విముక్తి లభించి ప్రజా పాలన అందించి ఇచ్చిన హామీలలో దాదాపు 80% హామీలను పూర్తి చేయడం జరిగింది.



టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు పేరుతో రోడ్లకు గుట్ట భూములకు ,వెంచర్ గా మారిన భూములకు డబ్బులు వేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కేవలం సాగు చేసే భూములకే రైతుబంధు వేయాలనే ఆలోచనతో సాగు చేసే భూమిని క్రమబద్ధీకరిస్తున్న సందర్భంలో రైతుబంధు కొంచెం ఆలస్యం అవ్వడం జరుగుతుందని, కానీ ఖచ్చితంగా త్వరలోనే సంక్రాంతికి ముఖ్యమంత్రి రైతుబంధు విషయంపై ప్రకటన విడుదల చేస్తారు. పోలీసు వ్యవస్థ గతంలో కంటే భిన్నంగా ప్రజల రక్షణకే ముందుగా పనిచేస్తుందని, కేవలం కాంగ్రెస్ ను విమర్శించడం వల్ల కవిత గొప్ప వ్యక్తి కాదని ప్రభుత్వం చేసే మంచి పనులలో భాగస్వామి కావాలని కాంగ్రెస్ వచ్చిన ఏడాది పాలనలో ప్రజలకు ప్రజాపాలన అందించడం జరిగింది.

# తెలంగాణ పోలీస్ కొత్త లోగో విడుదల

**హైదరాబాద్-నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30: –** తెలంగాణ పోలీస్ కొత్త లోగోను పోలీస్ శాఖ విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ ట్విట్టర్ ఖాతాలో న్యూ లోగోను పోస్ట్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. తెలంగాణలో గతంలో ఉన్న అధికారిక పేర్లలో మార్పులకు శ్రీకారం చుట్టింది.
రాష్ట్ర అధికారిక పేరుగా ఉన్న తెలంగాణ స్టేట్‌ను కేవలం తెలంగాణాగా మార్చింది. ఈ నేపథ్యంలోనే పలు ప్రభుత్వ కార్యాలయాలు తమ శాఖలకు ముందు ఉన్న టీఎస్ పేరును తొలగించి, టీజీగా మార్పులు చేశారు. దీంతో తెలంగాణ పోలీస్ కూడా తమ శాఖకు సంబంధించిన అధికారిక చిహ్నంలో మార్పులు చేసింది. గత లోగోలో ఉన్న తెలంగాణ స్టేట్ పోలీస్ తొలగించి..
తెలంగాణ పోలీస్ అనే పేరుతో కొత్త లోగోను విడుదల చేసింది. గత లోగోలో కేవలం స్టేట్ అనే పదాన్ని తొలగించి కొత్త చిహ్నాన్ని ఆవిష్కరించింది. దీంతో పోలీస్ శాఖ అధికారిక చిహ్నం తెలంగాణ స్టేట్ పోలీస్ నుంచి తెలంగాణ పోలీస్ గా మారింది. దీంతో చూడటానికి రెండు ఒకేలా ఉన్న స్టేట్ అనే పదం తీసివేయడం వల్ల ఇంకాస్త నిండుగా లోగో కనిపించనుంది.

# ఐకెపి ఉద్యోగులను సెర్ఫ్ ఉద్యోగులుగా ప్రకటించాలి

## -వివోఏ ల జిల్లా అధ్యక్షులు ప్రభాకర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి- తెలంగాణ పత్రిక-డిసెంబరు 30:-** వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం నిర్మల్ మండల వివోఏలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమావేశంలో నిర్మల్ జిల్లా ఐకెపి వివోఏ సంగం అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మా బాధలను తెలిపేందుకు దాదాపు 50 రోజులపాటు సమ్మె చేసినప్పటికీ మా డిమాండ్లను నెరవేర్చలేదని మరో మారు గుర్తు చేశారు. నిజానికి వివోఏ లకు గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని దాంతోపాటు 26 వేల వేతనంతో పాటు 5.లక్షల సాధారణ బీమా, ఆరోగ్యభీమా లను కల్పించడంతో పాటు సీనియర్ వివోఏలకు సీసీలుగా ప్రమోషన్లను కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వివో ఏ లకు పని భారం ఎక్కువ కల్పించి తక్కువ వేతనాలు చెల్లించడం వల్ల ఒత్తిడికి లోనవడమే కాకుండా చాలామంది ఇబ్బందుల పాలవడం జరిగిందని ఒకానొక సమయంలో వివో ఏలు స్వచ్ఛందంగా ఉద్యోగంపై విరక్తి చెంది తప్పుకున్న సందర్భాలు సైతం ఉన్నాయని గుర్తు చేశారు క్షేత్రస్థాయిలో వివోఏల పనితీరు వల్లే రాష్ట్రస్థాయిలో అటు దేశస్థాయిలోనూ మహిళల ఆర్థిక స్థితిగతులు మారుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదని అధికారులు అటు ప్రభుత్వం గుర్తించాలని కోరారు. తమ న్యాయపరమైన అభిమానులను ప్రభుత్వం వెంటనే గుర్తించి పరిష్కరించాలని కోరారు లేని పక్షంలో జిల్లా మొత్తం మీద అన్ని మండలాల్లో మరియు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి జిల్లా కార్యదర్శి ముత్యం నిర్మల్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గోదావరి స్రవంతి నరసయ్య పోశెట్టి ప్రవీణ్ సుజాత మిగతా మండలాల వివోఏలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





# చొప్పదండి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి

**చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 30** వార్షిక తనిఖీల్లో భాగంగా చొప్పదండి పోలీసుస్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్.తనిఖీ చేశారు.లికరీంనగర్ పోలీసు కమీషనర్ తో పాటు చొప్పదండి పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీలో ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు.కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# బిచ్చాస్ 2024' ప్రదర్శన పోటీలో నారాయణ పాఠశాల విద్యార్థులు

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**బిచ్చాస్ 2024' ప్రదర్శన పోటీలో నారాయణ పాఠశాల ఆర్మూర్ (బ్రాంచికి సంబందించిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు సిరాజుద్దీన్, నాగేంద్ర తేజ, కో తరగతి విద్యార్థి సయభుని ఏ 6855.%ఎ% ప్రేక్షకుల్ వెహికల్ (తక్కువ ధరలో) తయారు చేసి ప్రదర్శించారు. వీరి ప్రదర్శనకు రాణసాయిలో తృతీయ స్థానంలో నించి సర్టిఫికెక్మ, నగదు బహుమతి పొందినందున తెలంగాణ రాష్ట్ర నారాయణ పాఠశాల ఎస్ ఎం. గోపాల్ రెడ్డి, డి ఎయం రమణ రెడ్డి నిజామాబాద్ జోన్ ఏజిఎం శివాజీ పాటిల్ పాఠశాల (ప్రిన్సిపాల్) రచన కుమారి, సందీప్,రాజేశ్వర్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. నారాయణ విద్యా సంస్థలు చదువుతో పాటు సృజనాత్మక రంగాలో ముందుంటారని వారు పేర్కొన్నారు.



# పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణపత్రిక):గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గజ్వేల్ పట్టణం లక్ష్మీ ప్రసన్న కాలనీ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి సోమవారం రాతి రైడ్ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఐదుగురు వ్యక్తులు పారిపోయారు. అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3,610 వేల రూపాయలు, మూడు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి...

## -దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. -మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 30)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ వాదులను కలుపుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా అవమానించారని ఎగతాళి చేసి అహంకారపూరితంగా మాట్లాడటానికి అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారు. అమిత్ షా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా పార్లమెంట్లో కూర్చున్నారని మంత్రి పదవి అనుభవిస్తున్నారని అది మర్చిపోయి ఇలా మాట్లాడటం సిగ్గుచేటు. అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అతని పేరు స్మరించుకుంటారు దానికి బదులు ఏదో ఒక హిందూ దేవుని స్మరించుకుంటే నీకు ఏడు జన్మల స్వర్గం దక్కుతుంది అనటం సిగ్గుచేటని అలాగే మాటిమాటికి వీళ్ళకి అంబేద్కర్ పేరు ఎత్తడం ఫ్యాషన్ అయిపోయిందని ఎగతాళిగా మాట్లాడటం ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. బిజెపి మనువాద మతోన్మాద సిద్ధాంతానికి ఈ వాక్యాలు నిలువెత్తు నిదర్శనం అని ప్రజల భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మళ్ళీ మాట్లాడితే పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యవాదులు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం తెలియజేస్తారని ఈ సందర్భంగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, మరియు అంబేద్కర్ వాదులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, బొడ్డు రాజలింగం, పెగ్గర్ల నరేష్, రెడ్డివేని కనకయ్య, బొడ్డు పరశు రాం, కట్ట దుర్గయ్య, బూరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ







## - ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.

సుల్తానాబాద్,డిసెంబర్-30 (తెలంగాణ పత్రిక): కరీంనగర్ లో విశ్వం ఎడ్యూటెక్,గామా అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి సుమారు 18 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హాజరవ్వగా ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో మొదటి బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ జూనియర్ కేటగిరీలో మొదటి బహుమతి, కే మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతితో పాటు ప్రశంస పత్రం..మరో నలుగురు జి సంజన, టి స్మితిక, కృతిక, రితిక ప్రోత్సాహ బహుమతులు సాధించారు. అబాకస్ వేదిక్ గణిత జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా చర్యలు నగేష్ నాయక్...



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక) ప్రతినిధి..మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న అదిత్యనగర్ కి చెందిన ప్రజలకి అంత్యోదయ పథకం కి అర్హులు అయిన నిరుపేదల కి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలుకు మధాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ కాలనీ లో మహిళలు, యువకుల తో సమావేశం ఏర్పాటు చేసి వారినుండి దరఖాస్తులను స్వీకరించి సంభందిత అధికారులకి అందజేసి ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులకు అందేలా శాయశక్తులా కృషి చేస్తామని ఈ సందర్భంగా నగేష్ నాయక్ తెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన డి. నగేష్ నాయక్ ను ఆదిత్యనగర్ కి చెందిన మహిళలు,యువత శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మునాఫ్, రహీమ్, హనీఫ్, చాంద్, హస్సన్, షమీ,ఫాతిమా, పెద్ది శెట్టి ప్రసాద్ లు పాల్గొన్నారు..

# పోతంగల్ లో నూతన బస్టాండ్ నిర్మించాలి

## -డిపో మేనేజర్ శ్రీనివాస్ కు సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేత.



కోటగిరి తెలంగాణా పత్రిక డిసెంబర్ 30.నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనం నిర్మించి, ప్రయాణికులకు మంచినీటి, విద్యుత్, టాయిలెట్స్, మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పించాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్ని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. నూతన మండలంగా ఏర్పడిన పోతంగల్ మహారాష్ట్ర సరిహద్దులో ప్రాంతంలో ఉండడంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బస్టాండ్ చుట్టూరా ఉన్న స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలన్నారు. ప్రయాణికులకు మంచినీటి, విద్యుత్, టాయిలెట్స్, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని, ఆర్టీసీ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల కన్వీనర్ పట్నం రాములు, మోస్రా మండల కన్వీనర్ మేకల మల్లేష్, ఆవాజ్ వర్ని ఏరియా కన్వీనర్ మహమ్మద్ ఖాన్, కేవీపీఎస్ నాయకుడు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షాలు-'షా'దిష్టిబొమ్మ దహనం..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 30: రామపక్ష పార్టీలైన సిపిఎం,న్యూ డెమోక్రసీ,మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీల నాయకులు ఇసంపల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ..భారతరత్న అంబేద్కర్ను కించపరిచేలా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడడం హేయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.దూరదృష్టితో అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తూ ఆయనను అవమానించిన షా క్షమాప చెప్పాలన్నారు. కార్యక్రమంలో పెరమాండ్ల పుల్లయ్య ఈర్ల వెంకన్న కొట్టం వెంకన్న ఎల్లయ్య ఆకుల సాయిలు రామ్ కోటి పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి..





## -అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన టి రమాదేవి జూలపల్లి మండలం వడ్కాపురం గ్రామంలోని తమ తండ్రి భూములు కబ్జాకు గురయ్యాయని, వీటి విషయమై మండల ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న పాస్ పుస్తకం రాలేదని, తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జూలపల్లి తాసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.మంథని మండలం అడవి నాగపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి గుట్టయ్య తన తండ్రి పంట పొలాల కాసరి ఉద్యోగం వారసత్వంగా తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అర్హతలను పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగిరి మండలం జల్లారం గ్రామానికి చెందిన లివ్ ఫర్ క్రైస్ట్ అనే సంస్థ ఎన్.జి.ఓ భవన నిర్మాణానికి ఐదు గుంటల స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ ఈ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్ ని కలిసిన ఎమ్మెల్యే



డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంనేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్ ని వారి కార్యాలయం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.జాతీయ రహదారి ఎన్ ఎచ్ 63 తెలంగాణ రాష్ట్రంలోని నిజాంబాద్ నుండి ధర్మపురి రోడ్డు జగదల్పూర్ వరకు ఇది జగిత్యాల్ పట్టణం యావర్ రోడ్డు నుండి వెళ్తుందని,జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిందనీ ట్రాఫిక్ రద్దీ వేగంగా పెరిగిందని, ప్రధానంగా జగిత్యాల పట్టణానికి ఆనుకుని ఉన్న చల్గల్ గ్రామం నుండి అనంతారం వరకు రహదారి ట్రాఫిక్తో ఉంటుందనీ మరియు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయనీ మరిన్ని ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి రొడ్డును విస్తరించాల్సిన అవసరం ఉందనీ ఇటీవల చల్గల్ నుండి జగిత్యాల పట్టణం వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు పనులను పూర్తి చేయటం జరిగిందనీ రోడ్డు ప్రమాదాలు తగ్గాయని,జాతీయ రహదారి (ఎన్ ఎచ్) 63లో జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేసి, పట్టణ ట్రాఫిక్ భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి పరిశీలించి, మంజూరు చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందజేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ పి .శివశంకర్సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఇటీవల నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కలిసి జగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న రహదారిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని వినతి పత్రాన్ని అందజేయగా స్పందించిన ఎంపి గారు జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసిజగిత్యాల పట్టణం నుండి అనంతారం గ్రామం వరకు ఉన్న బ్లాక్ స్పాట్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరింపజేయాలని కోరారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎంపి అరవింద్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుటుంబానికి చేయూతనిచ్చిన స్థానికులు..




మల్లాపూర్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం వెంకట్రావు పెట్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అన్నపు వెంకటేష్ కుటుంబానికి వెంకట్రావు పెట్ గ్రామానికి చెందిన దాతల సహకారంతో అన్నపు వెంకటేష్ కుటుంబానికి గ్రామస్తుల సహకారంతో 21,616 అందజేశారు. ఈ కార్యక్రమంలో .బైన ప్రశాంత్, బోగే శ్రీనివాస్,తోట శ్రీనివాస్, వేముల నరేష్, బియ్యం సురేష్, దేశాయ్, వేముల నరేష్,బియ్యం సురేష్ బాలసాని లక్ష్మీ నారాయన,గుగ్లవత్ మహేందర్,ఎల్లాల ప్రభాకర్,పెనుకుల రాజేందర్, పెనుకుల శేఖర్, జోగుల శేఖర్,జోగుల నరేష్, జోగుల రాజేందర్,బొండ్ల వెంకట్,తోట రాము, జరుపుల తిరుపతి, కనుముల విశాల్, సకినపెల్లి మధు, అరె రాజారెడ్డి ,అరె నవీన్ ,తోట శ్రీనివాస్ కోమటిరెడ్డి కృష్ణారెడ్డి ముత్కేల నడిపన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో కొత్త బోర్లు వేయించాలని కోరిన యువకులు



భీమారం డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకి పలు వార్డ్ లలో మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ద్వారా మంచినీటి బోర్లు వేసి ప్రజల దాహర్తి ని తీర్చాలని ఇప్పుడు ఇబ్బంది ఉన్న బోర్ల ని బాగుచేంచాలని అన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అలాకాటి తిరుపతి , కొక్కుల నరేష్ ఆవిడపు మహేష్ , బోయిని మహేష్ , కొక్కుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఆఫ్ చెక్కులను అందించి పలు అభివృద్ధి పనులను పరిశీలించిన





## -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నర్సంపేట పట్టణానికి చెందిన 13వ వార్డు వాస్తవ్యులు కాసుల లక్ష్మణ చారి కి 60,000/- రూపాయల చెక్కును అందించి, అదేవిదంగా 19వ వార్డు వాస్తవ్యులు కొలువుల రాంబాబు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా చికిత్సకు నిమిత్తం జరిగిన ఖర్చుకు 36,000/- రూపాయల చెక్కును వారి తల్లి కొలువుల ఉదియ, భార్య కొలువుల సుమలత గార్లకు అందించి, పలు అభివృద్ధి పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తంగా, నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు, పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు వార్డుల్లో జరుగుతున్న పనులను పరిశీలించి, పనులలో వేగవంతంగా పూర్తి చేయాలని వారు మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, కొల్లూరి రాజు, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, పైండ్ల పవన్, వజినపల్లి లక్ష్మయ్య, శ్రీరామోజు రమేష్, కాసుల రాజు, రంగోజు వెంకటేశ్వర్లు, తుముగంటి వీరచారి కొలువుల స్వామి, అందె రంజిత్, కాట రాహుల్, కొలువుల రాజు, మండ హరీష్, దిడ్డి రంజిత్, దిడ్డి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-30 (తెలంగాణ పత్రిక): జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభావంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు ధీరజ్ రావు కు కాంపౌండ్ బో పంపిణీ చేశారు.రామగుండం నగరానికి చెందిన ధీరజ్ రావు జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన నేపథ్యంలో ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 43 వేల 300 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు.విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము రోజు శ్రీనివాస్, పేట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి సురేందర్, డి రమేష్,ధీరజ్ రావు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి..

### - మండల వాసులకు పలు హెచ్చరికలు జారీ చేసిన లోకేశ్వరం ఎస్సై అశోక్
### - మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం
### - యువత మందు, విందు, చిందు అనే పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలని పిలుపు




నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): నూతన సంవత్సర వేడుకలు అంటేనే మందు, విందు,చిందు అనే పాశ్చాత్య సంస్కృతికి పాతరేయాలని పిలుపునిచ్చారు లోకేశ్వరం ఎస్సై జి అశోక్. ఈనెల డిసెంబర్ 31న నిర్వహించుకునే వేడుకలను దృష్టిలో పెట్టుకొని లోకేశ్వరం పోలీసు శాఖ తరపున సోమవారం మండల వాసులకు పలు సూచనలు, సలహాలతో పాటు పలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలు,యువత డిసెంబర్ 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. 31వ తేది రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎవరైనా ట్రిపుల్ రైడింగ్ చేసినా,ప్రమాదకరంగా వాహనాలు నడిపినా, ఈలలు,కేకలు వేస్తూ బైకుల పై వెళ్లినా అటువంటి వ్యక్తులను గుర్తించి, వారిపైన చట్టపరమైన చర్యలు తీస్కొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు ఎవరైనా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అతిగా మద్యం సేవించి వాహనాలు నడిపినా, గంజాయి డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పట్ల ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తనిఖీల్లో పట్టుబడ్డ వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ సిట్టింగులు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులను తలపెట్టే వారిపట్ల మఫ్టీ టీమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆర్కెస్ట్రా,డీజేలు, మైకులు ఉపయోగించడం బాణసంచా పేల్చడం నిషేధమని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు గానీ, విదేశాలకు వెళ్ళుటకు వీసాలు గానీ పొందడం వీలుకాదని గమనించాలన్నారు. పై సూచనలు సలహాలు గమనిస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బ తినకుండా ఒకరినొకరు సహకరించుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. చివరగా మండల వాసులందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ మంత్రి వర్యులు కీ.శే.గౌ.శ్రీ.మహ్మద్.ఫరీదుద్దీన్ వర్ధంతి

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 30) జహీరాబాద్ పట్టణంలోని మాజీ టీ జీ ఐ సి డి చైర్మన్ మొహ్మద్.తన్వీర్ గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి వర్యులు కీ??శే??గౌ??శ్రీ.మహ్మద్.ఫరీదుద్దీన్ గారీ మూడవ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారు.ఇట్టి కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ యంపిపి లు,మాజీ యంపిటిసి లు తాజా మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్‌పార్టీఅనుబంధయూత్‌కాంగ్రెస్,ఎన్.యస్.యూఐ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి





### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30: సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోనీ ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి అర్జీలను కలెక్టర్ కు సమర్పించడం జరుగుతున్నది. అట్టి ప్రజావాణి ద్వారా సంబంధిత అధికారులు ప్రజల దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (78) దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కరించడానికి ఆయా అధికారులకు పంపించడం జరుగుతున్నదని తెలిపారు. భూ సమస్యలు, సదరం సర్టిఫికెట్స్, వ్యక్తిగత సమస్యలు వంటి అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ పెన్షనర్ల డైరీ ఆవిష్కరణ..



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ పత్రిక డిసెంబర్ 30నూతన సంవత్సరంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, పెన్షనర్లకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరడైరీమరియుక్యాలెండర్నుకలెక్టర్ఆవిష్కరించారు.ఎంప్లాయిస్ , పెన్షనర్ల హెల్త్ స్కీము ను జిల్లాలో పటిష్టంగా అమలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, సహాధ్యక్షులు హమీదుద్దీన్, కోశాధికారి ఈ.వి.ఎల్. నారాయణ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు సీర్ప హనుమాన్లు, జిల్లా నాయకులు జార్జి, బట్టి గంగాధర్ ,రాధా కిషన్, ప్రసాద్, మధుసూదన్, చంద్రశేఖర్, బాలస్వామి జీవన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)రామంతాపూర్ యాదవ్ సంఘము లో రామంతాపూర్ పాస్టర్స్ అసోసియేషన్ అద్వర్యం లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని అన్నారు.మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను ,క్షమాపణ అనే గుణం తో తిరిగి భూమి పై పుననారుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్. ఎం .రవీందర్ రెడ్డి,పాస్టర్ జి జాన్ ముల్లర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,ఆకారపు అరుణ్ పటేల్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఉపేందర్ రెడ్డి ,నామ్ రాజ్ రెడ్డి ,జలీల్ పాషా ,ఉదయ్ భాస్కర్ గంగపుత్ర , సతీష్ గౌడ్ ,మీటు గౌడ్ భాస్కర్ , సాయి యాదవ్ ,చింటు ,అరుణ్ సాయి ,నాసు రమేష్ ,షకీల్ పాస్టర్. ఏ కిరణ్ పాస్టర్ ఎస్ ఇజ్రాయెల్ పాస్టర్.బి .జై పాల్ పాస్టర్. సిహెచ్ జాషువ పాస్టర్ బి శామ్యూల్ సజన్‌పాస్టర్ కె ఎస్ ప్రకాశ్ పాస్టర్. ఎం చంద్రమోహన్ పాస్టర్ మనోజ్ పాస్టర్ సురేష్ పాల్ పాస్టర్.కె జె ఇమ్మనుయాల్ ,పాల్గొన్నారు

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ని బర్తరప్ చేయాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



పాలకుర్తి,డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాని మంత్రివర్గం నుండి బర్తరపు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న .మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లు డిమాండ్ చేశారు.అంబేద్కర్ పై వ్యంగ్యం గా మాట్లాడిన బిజెపి జాతీయ నాయకులు అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పిలుపుమేరకు సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలో రాజీవ్ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతనే అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానానికి నిదర్శనం అన్నారు. వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరప్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మన ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చెప్పించి అమలు చేయడానికి కుట్ర పన్నుతుందన్నారు.దేశంలో ప్రజల సంపాదన దోచిపెట్టి ఆదాని ఆస్తులు పెంచే పనులు కేంద్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. జెమిని ఎన్నికల వల్ల రాష్ట్రాల ఉనికిని కోల్పోతాయని కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే జెమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, నాయకులు కే ఐలయ్య, జక్కుల సోమన్న,బి.దేవోజి, బి చిలకమ్మా, జి కొమరమ్మ, జి లచ్చమ్మ, జి సోమక్క, బి టక్కు, సోరాతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఉన్నాయని వలస తిరిగి వాలుతున్నాయి

### -స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది కాషాయ జెండానే
### -ఈసారి మేయర్ పీఠం కైవసం చేసుకుంటాం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30

ఎన్నికలు వస్తున్నందునే వలస పక్షులు మళ్లీ వాలున్నాయని ఎమ్మెల్సీ కవితను పరోక్షంగా ఉద్దేశించి నిజామాబాద్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనం కవితను ఎప్పుడో మరిచిపోయారని అన్నారు. ప్రజల ఇబ్బందులు పరిష్కరించడానికే ప్రజలు కాంగ్రెస్ కి పట్టం కట్టారని కవిత అంటున్నారని, గత పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఏమి చేయలేదని కవిత ఒప్పుకున్నారన్నారు. గత పదేళ్ల లో బీ(టీ)ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని, కుటుంబ పాలన, ప్రజా ప్రతినిధుల ఇండ్లపై దాడులు, లిక్కర్ స్కాం లతో కాలం వెళ్లదీశారన్నారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలకు హామీల అమల మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు.పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్' గురించి కవిత మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, పోలీసు వ్యవస్థని నిర్వీర్యం చేసిందే కేసీఆర్ సర్కార్ అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ పోలీసింగ్ ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు లో కాంగ్రెస్ పోలీసింగ్ లా పోలీసు వ్యవస్థ తయారైందన్నారు. కెసిఆర్ విధానాలను అమలు చేయమని కాంగ్రెస్ సర్కారుని కవిత కోరుతున్నారని, ప్రస్తుతం రేవంత్ సర్కార్ ప్రజల వాగ్దానాలను గాలికి వదిలేసి అదే ఫార్ములాను పాటిస్తున్నాడన్నారు. భయపడే రక్తం కాదని కవిత అంటున్నారని, ఆమెది జలగల్లా పిలిచే రక్తమని వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కి కేటీఆర్ కి భయం లేకపోతే క్వాష్ పిటిషన్ ఎందుకు వేశారని ప్రశ్నించారు. నిజామాబాద్ పవర్ ఏందో చూపిస్తామని కవిత అంటున్నారని, 2019 పార్లమెంట్ 2020 కార్పొరేషన్ ఎన్నికల్లోనే నిజామాబాద్ పవర్ ఏందో ప్రజలు చూయించారన్నారు. బీఆర్ఎస్ నిజామాబాద్ లో ఎప్పుడో ఖతం అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు సైతం దొరకరని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది భారతీయ జనతా పార్టీ జెండానే అన్నారు. గత ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని తృటిలో కోల్పోయామని , ఈసారి పూర్తి మెజారిటీతో మేయ స్థానాన్ని కైవసం చేసుకుంటామని స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని నివాళులర్పించిన

### -యంపి సురేష్ కుమార్ షేట్కర్ గారు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు, మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 30) జహిరాబాద్ టౌన్: మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ గారి వర్ధంతి సందర్భంగా వారి నివాసం వద్ద వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని అయన చిత్రం పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ఫరీద్దీన్ గారు తో కలిసి మంత్రిగా పనిచేసిన గతన్ని గుర్తు చేసుకుని , వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను వారి కుమారుడు తన్వీర్ గారు ముందుకు తీసుకు వేళ్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి

**-ఎస్పీ చెన్నూరి రూపేష్**

తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30: నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్పీ చెన్నూరి రూపేష్ సంగారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు, నూతన సంవత్సర%శీ% సమీపిస్తున్న వేల సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించలి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటు చేసిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన వాహనాలను ఇష్టానుసారంగా నడిపిన మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, నిషేధిత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించిన, మైనర్ వాహనాలు నడిపిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కొత్త సంవత్సరం వేడుకలను ప్రజలు తమ ఇండ్లలోని తమ కుటుంబ సభ్యులతో కలిసి



సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవలెను. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఉనికి కోసమే కాంగ్రెస్‌పై కవిత దుష్ప్రచారం: డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్...

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30ఉనికి కోసం ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్‌పై అసత్యప్రచారాలు చేస్తోందని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఎవరి హయాంలో క్రైం రేట్ పెరిగిందో బహిరంగ చర్చ పెడదామని, కవిత సిద్ధమా అని సవాల్ విసిరారు. జిల్లా ప్రజలు ఎప్పుడో కవితను మరిచిపోయారన్నారు. కేవలం తమ ఉనికి కోసమే ఆమె కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజలకు ఏనాడు కవిత అందుబాటులో లేదన్నారు. పోలీస్‌శాఖను తమ స్వార్థం ఉపయోగించుకున్న పార్టీ బీఆర్ఎస్ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో పథకాలు ప్రకటించి.. అమలు చేస్తున్నామన్నారు.



రైతుబంధును బీఆర్ఎస్ హయాంలో పూర్తిగా దుర్వినియోగం చేశారని విమర్శించారు.

# అబాకస్ పోటీలలో వాణి నికేతన్ విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట – డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ విద్యార్థులు అబాకస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో బొమ్మకంటి రక్షిత్ రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, అలాగే విద్యార్థులు తీగల అవంతిక, మామిడి అరవింద్, కూనబోయిన అద్వైత్, పిల్లి జాహ్నవిలు తమ తమ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు అందుకున్నారని, అలాగే హాసిత్, అమూల్య, వాత్సల్య, సల్మాన్, సహస్ర, అనురాగ్ రెడ్డి, శ్రీనిత, సమన్విత శ్రీ, సాత్విక, ఆరుష్, అర్జున్, అద్విత్, అయేషా తస్లీమ్, మనుష్ లు ప్రశంసా పత్రాలు పొందారని తెలిపారు. అనంతరం సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, అబాకస్ ఉపాధ్యాయులు తీగల రమేష్, మామిండ్ల రాజు, కొడిముంజ సుమంగళి, ఈదుల రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ధన్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు ఐ ఎన్ టి యు సి వినతి..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30 నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజ్, రైస్ మిల్ లలో పనిచేస్తున్న గన్ని బ్యాగ్ రిపేర్ బార్దాన్ వర్కర్స్ ల సమస్యలు పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కి వినతి పత్రం సోమవారం ప్రజావాణిలో అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యుసి జిల్లా కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. భార్దాన్ కార్మికులకు యాజమాన్యాలు కనీస కూలీ రేట్లు, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి కనీస సౌకర్యాలు అమలు చేయడం లేదని అన్నారు, అనేక దుకాణాలలో బాల కార్మికులతో పనిచేయించుకోవడం వల్ల స్థానికంగా ఉన్న కార్మికులకు పని దొరకడం లేదని అన్నారు, బాలా కార్మికుల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పనిచేయిస్తున్న యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, అదేవిధంగా నిజామాబాద్ నగరంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బార్దార్ కార్మికులకు



కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భార్ధాన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దండే రాము, కార్యదర్శి షేక్ ఇమామ్, నాయకులు గంగాధర్, అబ్దుల్, సురేష్, రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వంశి రోజుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ వంశరాజుల సంక్షేమానికి కృషి చేస్తా





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)వంశరాజుల సంక్షేమానికి కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతపూర్ వంశరాజుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మానం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వంశ రాజులు ఆర్థికంగా, రాజకీయపరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు, వంశరాజుల సంఘం రాష్ట్ర నాయకులు పాయసం గోపాల్ బాలు, అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, బాల చందర్, ఆంజనేయులు, శ్రీనివాస్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న నారాయణ పురం రైతుల ఆకాంక్ష





**-అడవి అనే పదాన్ని తొలగింపు..**
**-ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రత్యేక చొరవ..**
**-భూభారతితో నారాయణ పురం రైతుల సమస్యకి పరిష్కారం.**

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక)నారాయణ పురం రైతుల కోరిక తీరనుంది.త్వరలో పట్టాదారు గా రైతులు మారనున్నారు.గత ప్రభుత్వం లో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదు.కొన్నీ ఏండ్లు గా పట్టాదారు గా ఉన్న రైతుల పేర్లు బీఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి నీ తీసుకువచ్చి ,రైతుల పేర్లు ఉండాల్సిన స్థానం లో ఫారెస్ట్ భూమి (అడవి) గా నమోదు చేశారు.ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొన్న సమస్య నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి తి సమస్య తొలగిపోయి, భూమిపై హక్కులు తిరిగి పొందెందుకు సమయం ఆసన్నమైంది. ఎమ్మెల్యే మురళి నాయక్ నారాయణ పురం రైతుల సమస్య పై ప్రత్యేక చొరవ చూపారు. అసెంబ్లీ దృష్టి కి తీసుకెళ్లారు. దీంతో అధికారులు నారాయణ పురం రైతుల పట్ట పుస్తకాల్లో ఉన్న అడవి అనే పదాన్ని తొలిగించారు.మళ్ళీ సర్వే చేసి అర్హులయిన రైతులకు పట్టాలు అందనున్నాయి.రేవంత్ సర్కార్ నిర్ణయం పట్ల గిరిజనులు ,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా నారాయణపురం రైతుల తరుపున ప్రత్యేకంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృత్యుంజయం ను సన్మానించిన అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటమండల కేంద్రంలో సోమవారం రోజున అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం (పంతులు) గంభీరావుపేట లోనీ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు



# హ్యూమన్ రైట్స్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా యేంపెల్లి వీరాస్వామినియామకం

మంగపేట,డిసెంబర్,30 (తెలంగాణ పత్రిక)వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా హైదరాబాద్ మల్కాజిగిరి నేరేడుమెట్ అంబేద్కర్ భవన్ లో జరిగిన హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో సమావేశం లో సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ అయ్యప్ప బరిగే సుప్రీం కోర్ట్ అడ్వొకెట్ మరియు సంస్థ సలహాదారు రాందాస్ తేజావత్ అడిషనల్ ఏసిపి హైదరాబాద్ సిటీ మరియు తెలంగాణ రాష్ట్ర బాధ్యులు నారాయణ రెడ్డి, భాషా ,దాసరి రఘు సమక్షంలో ములుగు జిల్లా మంగపేట మండలం చెరుపెల్లి గ్రామానికి చెందిన యేంపెల్లి వీరస్వామిని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా యేంపెల్లి వీరస్వామి మాట్లాడుతూ నన్ను హ్యూమన్ రైట్స్ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, సుప్రీం కోర్ట్ అడ్వొకెట్ అయ్యప్ప బరిగేకి మరియు నేషనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ నాయకులందరికి పేరు, పేరున,ధన్యవాదములు తెలియజేస్తూ, నా మీద నమ్మకం తో ములుగు జిల్లా బాధ్యతలు అప్పజెప్పినందుకు , సమాజం లో జరుగుతున్న కులం, మతం, ప్రాంతం,మహిళలు, బాలకార్మికుల,మానవ హక్కులపై జరిగే అన్నిరకాల హింసలను,



వివక్ష తలను,అసమానాతలనపై రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో చట్టభద్ధంగా, న్యాయబదంగా, ధర్మబదంగా, మానవ హక్కుల ప్రధాత ప్రపంచ నాయకుడు, యుగపురుషుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సమస్యల పరిస్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని, ములుగు జిల్లా ను తెలంగాణ రాష్ట్రం లో ముందువరసలో నిలబెడతానని తెలియజేస్తున్నాను.

# జై కిసాన్ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఏఎంసి చైర్మన్ గంటా సంజీవరెడ్డి





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక)కేసముద్రంలో జై కిసాన్ రైతు పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ వార్షిక క్యాలెండర్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆ రైతు సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేకమంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, కొందరు రైతులు కలిసి సంఘాలుగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పదంలో నడపడం చాలా గొప్ప విషయమని అన్నారు.మన రైతులకు అందుబాటులో దేశ ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ మార్కెట్ మన ఈ కేసముద్రం ప్రాంతంలో ఉన్నదని,అట్టి మార్కెట్ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ,వారు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,రైతు సంఘం నాయకులు,ట్రేడర్లు సమన్వయంతో పనిచేసి రైతును అభివృద్ధి పథంలో పయనించేలా చేయాలని అభిలాషించారు. అలాగే రైతులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సద్వినియోగం చేసుకొని, తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూల భూలోక రెడ్డి ప్రధాన కార్యదర్శి గండి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి వంగాల కొమ్మల రెడ్డి ,కోశాధికారి కొమ్మాల జహిందర్ రెడ్డి మరియు సంఘం బాధ్యులు మార్తినేని పాపారావు, కొమ్మాల జహిందర్ రెడ్డి, ఆకుల సుధాకర్ కాంతల వెంకట్ రెడ్డి, బొబ్బల మహేందర్ రెడ్డి, బొడ్డు బిక్షం, చెన్నూరి అమరేందర్ రెడ్డి వేం వీరారెడ్డి ఎడవెల్లి వెంకట్ రెడ్డి... తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం సహాయనిధి చెక్కు అందజేత

పాలకుర్తి,డిసెంబర్ 39(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన దయ్యాల వెంకటయ్యకు 44,000 వేల చెక్కును మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మండల మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ కొమురయ్య మజ్జిగ శ్రీశైలం గూడ రవీందర్ చేతుల మీదుగా అందజేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలనీ, పక్కాగా నిర్వహించాలి...

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30: సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తక్కువ పనితీరు కనబరచిన మండల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే వేగవంతంతో పాటు నాణ్యత కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ వారీగా పనితీరును మెరుగు పరచి త్వరగా సర్వే పూర్తి చేయాలనీ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలనలు చేయాలని, తక్కువ పనితీరు కనబరచిన ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని సూచించారు. కామారెడ్డి, బిచ్కుంద, నాగిరెడ్డి పేట్, నసురుల్లబాద్, పిట్లం, జుక్కల్, రామారెడ్డి, భిక్నూర్ మండలాల్లో తక్కువ శాతం ఇండ్ల సర్వే జరిగిందని, ఆయా




మండలాల్లో వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వర్యులు కీ.శే.గౌ.శ్రీ.మహ్మద్.ఫరీదుద్దీన్ గారి మూడవ వర్ధంతి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 30)జహీరాబాద్ పట్టణంలోని మాజీ టీ జీ ఐ సి డి చైర్మన్ మొహ్మద్.తన్వీర్ గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి వర్యులు కీ??శే??గౌ??శ్రీ.మహ్మద్.ఫరీదుద్దీన్ గారీ మూడవ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది మిత్రులు మొహమ్మద్ అప్సర్ మియా పాత్రికేయ మిత్రులు మొహమ్మద్ సర్దార్ అలీ పాల్గొన్నారు



# పోరాటంలోనే కాదు సేవా కార్యక్రమాల్లో సిపిఎం ముందుంటుంది..

సంగారెడ్డి ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, చుక్క రాములు సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో స్థానిక రామచంద్ర రెడ్డి నగర్ లో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ దేశంలోనే సిపిఎం పార్టీ ప్రజల సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించే పార్టీ ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వైద్యం పూర్తిగా కార్పొరేట్ మహిమ అయిందని అన్నారు పేద ప్రజలకు వైద్య అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రజల ఆరోగ్యాల కోసం కూడా ఆలోచన చేసే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ




రాష్ట్ర కమిటీ సభ్యులు పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు. పార్టీ జిల్లా సభ్యులు. ఏ మాణిక్యం. సిపిఎం పార్టీ సంగారెడ్డి కార్యదర్శి ఎం యాదగిరి. సిపిఎం నాయకులు రాజు. నర్సింలు. కృష్ణమూర్తి. పద్మమ్మ. మనీ.సురేఖ. రజిత. అలాగే హోప్ న్యూరో డాక్టర్ రాజేష్,సిస్టర్ నర్సులు. కిషన్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఒకే ఊరిలో ఉరేసుకొని వేరు వేరుగా యువతి యువకుని ఆత్మహత్య...

### -ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానాలు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 30 నవాబుపేట. అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థిని. అదే గ్రామంలో మరో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చాకలి అంకిత వయసు 18 సంవత్సరాలు, తల్లి సుజాత తండ్రి ఆంజనేయులకు కుమార్తె అయిన అంకిత మహబూబ్నగర్లోని ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. నిన్న తేదీ 29 ఆదివారం ఉదయం తల్లిదండ్రులు ఇంటి నుంచి రోజువారి లాగే కూలి వెళ్లారు. సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి రాగా అంకిత ఇంటిలో ఉన్న దులానికి చీరతో ఉరేసుకుని వేలాడుతూ ఉండటం చూసి హుటాహుటిన మహబూబ్నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే ప్రాణం పోయిందని వైద్యులు సూచించారు.ఒక్కసారిగా వారి కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఆత్మహత్యకు గల కారణాలు తెలియక సతమతం అవుతున్నారు. అయితే కొందరు గ్రామస్తులు దీనికి ప్రేమ వ్యవహారమే కారణమని చెప్పకనే చెబుతున్నారు. హన్వాడ మండల పరిధిలోని నాయినోని పల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు రెడ్డిపల్లి చందు తన అమ్మమ్మ గారి ఊరైన కాకర్లపాడు గ్రామానికి వచ్చి మేనమామ బొప్పటి రామకొండ ఇంటి దగ్గరే ఉండి చదువుకుంటున్నారు.తల్లి మరణంతో అమ్మమ్మ గ్రామానికి కాకర్లపాడుకు వచ్చి తను కూడా మహబూబ్నగర్ లోని వాసవి కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఇదే క్రమంలో అంకితకు చెందు మధ్య ప్రేమ పరిచయాలు ఉన్నాయని వారి ఇద్దరి మధ్య ఏం జరిగిందో కానీ ఇటు అంకిత వాళ్ళింట్లో అంకిత ఆత్మహత్య విషయం తెలుసుకున్న చందు, అతను ఊరి బయట ములగని మాధవులు పొలం గట్టు పైన కరెంటు తీగతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మేనమామ రామ కొండకు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేసుకుని చందు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గంభీరావుపేట మండల అభివృద్ధి కోసం భారీగా నిధులు విడుదల

### -నిధులు మంజూరు కు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
### -కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 30రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నోచుకోని గంభీరావుపేట మండలంతొ పాటు పరిసర గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లో అధికారంలోకి వచ్చిన సంవత్సరంలొనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ లతొ పాటు యల్ఒసిలు సీఎంఆర్ఎఫ్ రుపంలొ నిరుపేదలకు అండగా ఉంటు అనేక పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సిసి రోడ్లు మరియు ఇతర అభివృద్ధి కోసం 4,70,00000 అక్షరాల నాలుగు కోట్ల డెబ్బది లక్షల రూపాయలు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వ విప్ వేములవాడ శాశన సభ్యులు ఆది శ్రీనివాస్ కి మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు మండల పార్టీ శ్రేణుల మరియు అన్ని గ్రామాల ప్రజల



పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ హమీద్ హర్షం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో హమీద్ తో పాటు పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి (గౌరి) శంకర్ ఎయంసి డైరెక్టర్లు ఎడభోయన ప్రభాకర్ గెరుగంటి రాజనర్సు భూక్యా విఠల్ ప్యాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి నర్సింహారెడ్డి ఇరిగి పర్శరాములు అక్కపెల్లి బాలయ్య భూమరాజం పిట్ల వెంకటి లక్ష్మీనారాయణ గౌడ్ జంగం రాజు బంగ్లా రాజాగౌడ్ ప్రసాద్ వేశాలవెంకటి ఎలుక రాజు బంటు ప్రసాద్ యండి యదుల్లా దేశెట్టి రాజశేఖర్ తోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ లో డాక్టర్:గా అవతారమిత్తిన.. ఆసుపత్రి సిబ్బంది..

### -రోగిని పరీక్షించకుండానే.. సిబ్బందే టెస్టులు రాసిన -వైనం.ప్రైవేట్ ఆస్పత్రిలో దారుణం..
### -ఇదేమిటని ప్రశ్నిస్తే దౌర్జన్యం..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధిడిసెంబర్ 30 ఆస్పత్రి సిబ్బంది డాక్టర్ గాఅవతారమెత్తి..రోగినిపరీక్షించకుండానే సిబ్బందే టెస్టులు రాసిన ఘటన నిజామాబాద్ నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. నాలేశ్వర్ గ్రామానికి చెందిన లక్ష్మీ అనే వృద్ధురాలు న్యూరో సమస్యతో బాధపడుతుంది. సోమవారం నిజామాబాద్ నగరంలోని ఖలీ ల్వాడి ప్రాంతంలో గల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం తన కుమారుడితో వచ్చింది. ఆసుపత్రికి వచ్చిన రోగి పేరుని ఆసుపత్రి సిబ్బంది నమోదు చేసుకొని ఓపీకి సంబంధించిన ఫీజుని తీసుకున్నారు.అంతేకాకుండా సదరు వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రి సిబ్బంది రోగితో మాట్లాడి సమస్యను తెలుసుకొని పలు టెస్టులను వెంటనే చేయించుకొని రావాలని రోగికి ఓపీ చీటీపై రాసి ఇచ్చారు. రోగిని డాక్టర్ పరీక్షించకుండానే టెస్టులు రాయడం ఏమిటని సదరు రోగి కుమారుడు ఆస్పత్రి సిబ్బందిని ప్రశ్నించారు. దీంతో ఆస్పత్రి సిబ్బంది రోగితో దురుసుగా మాట్లాడడమే కాకుండా దౌర్జన్యం చేసినట్లు బాధితులు



ఆరోపించారు. అంతేకాకుండా ఆసుపత్రి సిబ్బంది రోగికి టెస్టులు రాసిచ్చిన చీటీని లాక్కోవడానికి ప్రయత్నించారు.దీంతో న్యాయం చేయాలని ఆసుపత్రి ఎదుట బాధితులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ%" % ఆసుపత్రిలో వైద్యు దు అందుబాటులో లేకున్నా సిబ్బంది రోగిని పరీక్షించి టెస్టులు ఎలా రాస్తున్నారని మండిపడ్డారు. ధనార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారి వెంటనే విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# మేడిపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





### -వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)మేడిపల్లి విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొన్నారు. తుంగతుర్తి రవి ప్రసంగిస్తూ, విశ్వ బ్రాహ్మణ సంఘం సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆచారాలు, సంస్కృతిని కొత్త తరాలకు పరిచయం చేయడం అనేది ఒక గొప్ప ప్రయత్నమని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మేడిపల్లి వీరాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ జంగచారీ, విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు, మేడిపల్లి మండల వివిధ కుల సంఘాల నాయకులు, పలు కాలానిల అధ్యక్షులు మరియు కార్పొరేషన్ లోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా నిలిచిన మంచి నీటి సరఫరా

### -జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి పలు వార్డుల్లో ఇబ్బందులు
### - స్పందించిన మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఇంతియాజ్

సంగారెడ్డి : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30 జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంచి నీటి సరఫరా నిలిచింది. రెండు రోజులుగా నిలిచిన మంచి నీటి సరఫరాతో పాత బస్తీ రాంనగర్, శ్రీ నగర్ తదితర వార్డుల్లో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు.సంగారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ స్పందించి పట్టణం లోని అయ వర్డు ఆయా వార్డు



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని అందజేస్తునట్లు తెలిపారు అతి త్వరలో మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం అని మీడియా కు తెలిపారు

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

పాలకుర్తి డిసెంబర్ 29(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా పాలకుర్తి మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి నాగమళ్ళ సోమేశ్వర్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి,ఉప్పల సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయఅధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు గా శ్రీనివాస్ ఎన్నిక

మఠంపల్లి, డిసెంబర్ 29(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా వ్యవసాయఅధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు గా మఠంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షురాలిగా కోదాడ వ్యవసాయ అధికారిణి రజని, ప్రధాన కార్యదర్శి గా నేరేడుచర్ల వ్యవసాయఅధికారి జావీద్,కోశాధికారి గా తుంగతుర్తి అసిస్టెంట్ డైరెక్టర్ బాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా అధ్యక్షులు గా మఠంపల్లి వ్యవసాయఅధికారి బోలిశెట్టి శ్రీనివాస్ ఎన్నికపట్ల పెర్టీలైజర్ షాప్స్ యాజమాన్యం సంఘం నాయకులు వెన్న బుల్లి రెడ్డి, తోట కోటేశ్వరరావు, శ్రీనివాస్ రావ్ లు హర్షం వ్యక్తం చేశారు.



# బొబ్బాయిపల్లి ధర్మ చెరువు ఆక్రమణపై చర్యలు తీసుకోండి

**- కుకునూరుపల్లి తహసిల్దార్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి**

**- తెలంగాణ పత్రికలో ప్రచురితమైన కథనం, ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్**

కుకునూరుపల్లి , డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి ధర్మ చెరువు శిఖం ఆక్రమణపై ఇటీవల తెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి, ఫిర్యాదుకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి స్పందించారు. తెలంగాణ పత్రికలో ప్రచురితమైన క్లిప్పింగ్ తో పాటు ఫిర్యాదును సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వీకరించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తులతో కొద్దిసేపు మాట్లాడి ఆక్రమణ జరిగిన తీరుపై అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. బొబ్బాయిపల్లిలోని ధర్మ చెరువు ఏ విధంగా ఆక్రమణ జరిగిందో, ప్రస్తుతం చెరువు ఏ విధంగా తయారైందో తదితర విషయాలపై పత్రికలో వచ్చిన పూర్తి కథనం కలెక్టర్ పరిశీలించారు. పత్రిక కథనం, ఫిర్యాదుపై అన్ని విషయాలు క్షుణ్ణంగా చదివి తెలుసుకొని కలెక్టర్ వెంటనే కుకునూరుపల్లి తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడి ధర్మ చెరువు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించారు. తమ సమక్షంలో తహసిల్దార్ తో కలెక్టర్ మాట్లాడి ధర్మ చెరువును అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించడం పట్ల ఫిర్యాదుదారులు హర్షం ప్రకటించారు.

# మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్ష ఎన్నిక



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 30) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఈ రోజు ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఎన్నికల్లో ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా వేముల చిరంజీవి, ఉపాధ్యక్షునిగా దూస రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ షాదుల్, క్యాషియర్ గా రోమాల తిరుపతి, అలాగే ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అందరి సమక్షంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది

# ఎమ్మెల్సీ ని కలిసి వినతి పత్రం అందజేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు



డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థలో ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు వేతనభత్యం పెరుగుదల మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు ..సానుకూలంగా స్పందించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రికి మీ సమస్య పరిష్కారానికి లేఖ రాస్తానని తెలిపారు.

# శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం



**- రియల్ ఎస్టేట్ వ్యాపారి బల్ల లక్ష్మీనారాయణ(కోటి**

కొడిమ్యాల డిసెంబర్ 30.(తెలంగాణ పత్రిక ) .కొడిమ్యాల మండల కేంద్రంలో పునః నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు బల్ల లక్ష్మీనారాయణ(కోటి)- ఉమ కూతురు రిషిప్స కుమారుడు హర్షవర్ధన్ మాతృశ్రీ లక్ష్మి (కీ"శే"నల్లగొండయ్య)లు ఆలయానికి "శాశ్వత చందా దారులుగా 25,116=00/-(ఇరువై అయిదు వేల నూట పదహారు)ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఆత్మీయ మిత్రులకు స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు.

# మోదీ సుస్థిర పాలనతో భారతీయ జనతా పార్టీలో ప్రజలు చేరికలు

**- డాక్టర్ కంభంపాటి పుల్లారావు**

నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం శంకరం తండా నుండి నర్సంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కంభంపాటి పుల్లారావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చెన్నరావు పేట్ మండల శంకరం తండా చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీల కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికలు చెన్నారావుపేట మండలం మాజీ కన్వీనర్ దామర్ల శేఖర్ ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీలో ఆహ్వానించడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అజ్మీర తారక్ నాయక్ ,భూక్య రాజేందర్, అజ్మీర వెంకటేష్ ,జాటోత్ ప్రశాంత్, భూక్య గణేష్,



వాంకుడోత్ రాజేందర్ ,చేరికలు చేయడం జరిగింది మోడీ చేసిన ఆర్థిక సంస్కరణ వల్ల నేడు భారతదేశంలో ఐదవ ఆర్థిక దేశంగా ముందంజలో నిలబడడం జరిగింది. దేశ ఆర్థిక రక్షణ ఉపాధి ఆరోగ్య మొదలుకు రంగాల్లో భారతదేశం ముందంజలో నిలవడం జరిగింది మోడీ రాజకీయ దౌత్యం ప్రపంచ దేశాలే పెద్దన్నగా గుర్తించడం జరిగిందని ఏ భారత దేశపు ప్రధానికి రానీ ప్రపంచ దేశ అత్యుత్తమ పురస్కారాలు మోడీ కి దక్కాయని ఇదే ఆయన సుస్థిరిత పాలనకు నిదర్శనమని పుల్లారావు తెలియజేయడం జరిగింది. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ముందంజలో ఉంటుందని దానికి భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త నడుమిగించి మోడీ సంక్షేమ కార్యక్రమాలను పథకాలను ప్రజల దగ్గరికి తీసుకువెళ్లాలని భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు నర్సంపేట నియోజకవర్గం లో రాబోయే రోజులలో ఎగురుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**- ఉపాధి పనులకు లింక్ లేకుండానే ప్రతి పేద కుటుంబానికి 12000 ఇవ్వాలి**

**- పాలడుగు నాగార్జున సిపిఎమ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 30:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం నల్గొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలము చెందుతుందని అన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు.కనీసం రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని అన్నారెడ్డి గూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నల్గొండ మండలంలో పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు.చందనపల్లి గ్రామానికి దగ్గరలా ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డు వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలగిస్తామని వాగ్దానం చేశారని, నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలియజేశారు.దీనివలన రామారం చందనపల్లి పానగల్లు సూరారం రామారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు.కుక్కలు, దోమలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.మండలంలో లింకు రోడ్లను పూర్తి చేయాలని కోరారు.మండలానికి ప్రత్యేక తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు



కొండ అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి కొండ వెంకన్న పోలే సత్యనారాయణ నాలుపరాజు సైదులు బొల్లు రవీందరు ఉప్పుల గొపాలు గోలి నర్సింహ మానుపాటి ఎల్లయ్య ఏపూరి జానయ్య కొత్త అంజయ్య కండె యాదగిరితదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి...

**- రిలే దీక్షకు సంపూర్ణ మద్దతు.**

**- బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు.**

డిసెంబర్, 30గద్వాల్/తెలంగాణ పత్రికజోగులాంబ (జిల్లా కేంద్రం ): సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. హనుమకొండలో మీరు ఎస్ఎస్ఏ లకు మాట ఏమైందని అన్నారు.ఇచ్చిన 21.రోజులుగా కేజీబీవీ, యూఆర్ఎస్ పాఠశాలలో విద్యానభ్యషిస్తున్న విద్యార్థులు విద్యకు దూరమైయ్యరాని అన్నారు.సోమవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న రిలే దీక్షను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో పదవ తరగతి పరీక్షలు సమిపిస్తున్నాయని.. ముఖ్యమంత్రి చేసే నిర్లక్ష్యం వల్ల వేలాది మంది పదవ తరగతి విద్యార్థులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు.గత 15 సంవత్సరాలనుండి ఎస్ఎస్ఏ లో వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం నెరవేర్చలని అన్నారు.గత 21రోజులకు పైగా సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు చేస్తున్నా రిలే దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. న్యాయమైన డిమాండ్ల కొరకు 21, రోజులుగా చేస్తున్న రిలే దీక్ష సకలజనుల సమ్మె ని తలపిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు. వారం రోజుల క్రితం అసెంబ్లీ సమావేశాలు జరిగిన కనీసము ఎస్ఎస్ఏ ఉద్యోగుల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యావ్యవస్థపై, సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము సమాన పనికి సమాన వేతనాలు మంజూరు చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని సందర్భంగా ఆయన అన్నారు. దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న ఉద్యోగులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము క్రమబద్ధీకరించాలన్నారు. అదేవిధంగా జీవిత బీమా ఆరోగ్య బీమా లను కూడా అమలు చేయాలన్నారు.



రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు పెట్టిన డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, ఇటిక్యాల మండల ప్రధాన కార్యదర్శి సికిందర్ బాబు, దేవన్న రాఘవేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లపాడులో అనుమానాస్పదంగా డిగ్రీ విద్యార్థి విద్యార్థిని ఆత్మహత్య

**- ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానాలు.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి 30 నవాబుపేట. అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థిని. అదే గ్రామంలో మరో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చాకలి సుజాత భర్త ఆంజనేయులు కుమార్తె అంకిత వయసు 18 సంవత్సరాలు, మహబూబ్నగర్లోని ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. నిన్న తేదీ 29 ఆదివారం ఉదయం తల్లిదండ్రులు ఇంటి నుంచి రోజువారి లాగే కూలి వెళ్లారు. సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి రాగా అంకిత ఇంటిలో ఉన్న దులానికి చీరతో ఉరేసుకుని వేలాడుతూ ఉండటం చూసి హుటాహుటిన మహబూబ్నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే ప్రాణం పోయిందని వైద్యులు సూచించారు.ఒక్కసారిగా వారి కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఆత్మహత్యకు గల కారణాలు తెలియక సతమతం అవుతున్నారు. అయితే కొందరు గ్రామస్తులు దీనికి ప్రేమ వ్యవహారమే కారణమని చెప్పకనే చెబుతున్నారు. హన్వాడ మండల పరిధిలోని నాయినోని పల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు రెడ్డిపల్లి చందు తన అమ్మమ్మ గారి ఊరైన కాకర్లపాడు గ్రామానికి వచ్చి మేనమామ బొప్పటి రామకొండ ఇంటి దగ్గరే ఉండి చదువుకుంటున్నారు. తల్లి మరణంతో అమ్మమ్మ గ్రామానికి కాకర్లపాడుకు వచ్చి తను కూడా మహబూబ్నగర్ లోని వాసవి కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఇదే క్రమంలో అంకితకు చెందు మధ్య ప్రేమ పరిచయాలు ఉన్నాయని వారి ఇద్దరి మధ్య ఏం జరిగిందో కానీ ఇటు అంకిత వాళ్ళింట్లో అంకిత ఆత్మహత్య విషయం తెలుసుకున్న చందు, అతను ఊరి బయట ములగని మాధవులు పొలం గట్టు పైన కరెంటు తీగతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మేనమామ రామ కొండకు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేసుకుని చందు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# బీసీ లకు స్థానిక ఎన్నికల్లో తగిన న్యాయం చెయ్యాలి

భీమారం డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక ): భీమారం గ్రామ యువత ఈ సందర్భంగా మాట్లాడుతూ భారదేశ స్వాతంత్ర్య అనంతరం ఏర్పడిన భీమారం గ్రామపంచాయతీలో అప్పటినుంచి ఇప్పటివరకు కేవలం 1996లో మాత్రమే బీసీ జనరల్ కి రిజర్వేషన్ కేటాయించి మళ్లీ అప్పటినుంచి మూడు దశాబ్దాల కాలం గడిచిన బీసీలకు రిజర్వేషన్ అందరిని ద్రాక్షగానే మిగిలిపోయిందని భీమారం గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్యంగా యాదవ, పద్మశాలి, ముదిరాజ్, గౌడ్స్,విశ్వబ్రాహ్మణ, కుమ్మరి,మున్నూరుకాపు, చాకలి, మంగలి, పెరక కటిక, మొదలైన అనేకమైన బీసీ కులాలు గ్రామ జనాభాలో 56% నుంచి 64% వరకు ఉన్నాయి. అయినా కానీ కేవలం 1996లో ఒక్కసారి మాత్రమే బిసి జనరల్ రిజర్వేషన్లు మా కులాల నుంచి ఒక్కరు మాత్రమే ఇప్పటివరకు భీమారం గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారని జనరల్ లో పోటీకి అందరూ అర్హులే అయినా కానీ మా గ్రామంలోని అగ్రవర్ణాలు సామాజికంగా ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉండి మా బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటూ మా కులాల్లో ఏ వ్యక్తి రాజకీయంగా ఎదిగిన వారు పోటీలో ఉన్న వారిని రాజకీయంగా ఏకాకిగా చేస్తూ 70 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో భీమారం గ్రామంలోని మేజర్ కేటగిరీ అయిన మా బీసీలు కేవలం ఒక్కసారి మాత్రమే సర్పంచ్ పదవిలో ఉన్నారని ఇప్పటికైనా మా ఆత్మగౌరవం నిలబడాలి అంటే 2025 సంవత్సరంలో రానున్న సర్పంచ్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు మాత్రమే రిజర్వేషన్ కేటాయించాలని అన్నారు. లేనిచో రానున్న రోజుల్లో భీమారం గ్రామంలోని అన్ని బీసీ కులాలను ఐక్యం చేసి బిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ మధుసూదన్, ఎం పి ఓ సతీష్ రెడ్డి పలు శాఖల అధికారులు స్టానిక నాయకులు గుడిమల్ల నరహరి, కోలా కిష్టయ్య, రాపెల్లి రాజన్న, అలకటి తిరుపతి, పున్నం గౌడ్, అరకాల రమేష్, సుంకరి భూమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి దేవాలయంలో సోమవారం శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి నిత్యకళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మి నరసింహమూర్తి, ఆంజనేయచార్యులు వార్లచే నిర్వహించడం జరిగింది.



# శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి



**- గంభీరావుపేట ఎస్ఐ ఎల్ శ్రీకాంత్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజలకు ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల వ్యాప్తంగా డిసెంబర్ 31 వ తేదీన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తాం మద్యం సేవించి పట్టుబడితే శిక్షలు తప్పవు మండల వ్యాప్తంగా డిజే లు నిషేధం నిబంధనలకు విరుద్ధంగా డిజే లు వినియోగిస్తే చర్యాలు తప్పవు ర్యాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్ త్రిబుల్ రైడింగ్ సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం మండల ప్రజలు పోలీస్ వారికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్సై తెలిపారు

# బోధన్ నియోజకవర్గం ప్రజలకు కీలక సూచనలు చేసిన ఏసీపీ శ్రీనివాస్

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి డిసెంబర్ 30 తెలంగాణ పత్రిక బోధన్ నియోజకవర్గం ప్రజలు డిసెంబర్ 31 రాత్రి తగు జాగ్రత్త లు పాటించాలని ఏసీపీ శ్రీనివాస్ కీలక సూచనలు చేసారు.ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపొద్దు అన్నారు. శాంతి భద్రతలను విఘాతం కలగా చేసే ఎంత వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 31 మధ్యరాత్రి మద్యం సేవించి రోడ్లపైకి రావద్దని, కేకులు కట్ చేయొద్దని అన్ని కూడలి వద్ద పోలీస్ పికెటింగ్ ఉంటుందని, డ్రింక్ అండ్ డ్రైవ్ చెకింగ్ ఉంటుందని అన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30: మాచారెడ్డి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్సై అనిల్ కుమార్ మండల ప్రజలకు సూచించారు, నూతన సంవత్సర సమీపిస్తున్న వేల మాచారెడ్డి మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించలే నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటు చేసిన మద్యం మత్తులో వాహనాలు నడిపిన వాహనాలను




ఇష్టానుసారంగా నడిపిన మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, నిషేధిత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించిన, మైనర్ వాహనాలు నడిపిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కొత్త సంవత్సరం వేడుకలను ప్రజలు తమ ఇండ్లలోని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవలెను. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ మండల ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు అని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి జగిత్యాల జిల్లా కలెక్టర్

డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు సరస్వతి హైస్కూల్ విద్యార్థి ఎంపిక

### - విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన జోనల్ లెవల్ అబాకస్,వేదిక్ మ్యాథ్స్

గంగాధర మండలంతెలంగాణా పత్రిక డిసెంబర్ 30:గర్శకుర్తి గ్రామానికి చెందిన సరస్వతి హైస్కూల్ విద్యార్థి మిట్టపెల్లి సాందీప కృష్ణ సీనియర్ విభాగం-లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి చాంపియన్ ట్రోఫీ గెలుచుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అదేవిధంగా కొండబత్తిని రితేష్ కన్సోలేషన్ బహుమతిని గెలుచుకొన్నాడని పాఠశాల ప్రిన్సిపల్ మిట్టపెల్లి మాధవి తెలిపారు.ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్ అభినందిస్తూ విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా అన్ని ప్రతిభా పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గన్నారు.




# సోమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు...

పాలకుర్తి,డిసెంబర్30(తెలంగాణ పత్రిక):మార్గశిర సోమావతి అమావాస్య సందర్భంగా శ్రీ సోమేశ్వర స్వామి వారికి మహాన్యాసక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నపూజ, విశేష పూల అలంకరణ లను ఉప ప్రధాన అర్చకులు డి.వి.ఆర్ శర్మ, ముఖ్యార్చకులు అనిల్ శర్మ, నాగరాజు శర్మ ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఓ మోహన్ బాబు, పర్యవేక్షకులు వెంకటయ్య, సిబ్బంది సరోజన భక్తులు పాల్గొన్నారు.



# ఉప్పరపల్లి గ్రామం వద్ద తుపాకీ పట్టుకొని తిరుగుతున్న నిందితుల అరెస్ట్

2020 వ సంవత్సరంలో ఒక గంజాయి కేసులో మహబూబాబాద్ జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన ఆదం గోపి రాజస్థాన్ కి చెందిన ప్రవీణ్ భారతి, లు రాజమండ్రి జైలుకు వెళ్లగా, అక్కడ వీరికి కేరళకు చెందిన జయరామ్ ఒడిస్సా కు చెందిన చంద్రశేఖర్లు పరిచయం అయ్యారు. ఒడిస్సా కు చెందిన చంద్రశేఖర్ తో జయరామ్ తన బిజినెస్ పరంగా ఒక తుపాకీ కావాలని అడగగా, చంద్రశేఖర్ అందం గోపిని అడిగాడు. గోపి రాజస్థాన్ కు చెందిన ప్రవీణ్ భారత్ కి చెప్పగా అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ వద్ద గోపికి ఒక తుపాకీ రెండు తూటాలు ఇప్పించాడు. తరువాత చంద్రశేఖర్ అట్టి తుపాకీ వద్దని చెప్పగా దానిని అమ్మడానికి వారు తమ వద్ద ఉన్న కారు టీజీ 25 టి 0335 లో తుపాకీని పెట్టుకొని తిరుగుతున్నారు. నిన్నటి రోజు న 19-12 -2024. రోజున సాయంత్రం 6 గంటల సమయంలో కేసముద్రం పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం ప్రకారం కేసముద్రం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక కారును పోలీసులు ఆపి చెక్ చేసి వారి వద్ద నుండి ఒక తుపాకీ, రెండు తూటాలు, నలుగురు వ్యక్తులను పోలీసు వారు

# నేడు మఠంపల్లిలో ముగ్గుల పోటీలు

మఠంపల్లి, డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక) నూతన సంవత్సరం సందర్భంగా శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మఠంపల్లి శుభవార్త దేవాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి తెలిపారు. సోమవారం సంఘ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి రంజిత్ రెడ్డి తో కలసి విలేఖరులతో మాట్లాడుతూ విజేతలైన వారికి ఏడు విభాగలుగా బహుమతులు అందజేయనున్నట్లు ఆసక్తి ఉన్నవారు 9618764924,9912645226 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన సీపీ

### - పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు నమ్మకం,భరోసా కల్పించాలి.
### - పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి.:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.




వార్షిక తనీఖీల్లో భాగంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ,తనీఖీ చేసారు. తనీఖీ లో భాగంగా ఈరోజు గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా,సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు.అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని,ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను,రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,లా అండ్ ఆర్డర్ సమస్యలు గురించి,సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్,రౌడీ షీటర్స్ వివరాలు, నమోదు అయినా కేసుల వివరాలు, ఎన్ని కేసులు డిటెక్టివ్ చేశారు.పోలీస్ కమిషనర్,అని ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు.వచ్చే నూతన సంవత్సరం లో నేరాల నియంత్రణ కి ప్లాన్ ఆఫ్ యాక్షన్,ముందస్తు ప్రణాళిక గురించి అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశించారు.పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి,ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకు రావాలి అని సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తూ సమాచార సేకరణ అవరమని,బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.వారితో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐకి,సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు.బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి. సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశాల్లో జారీ చేశారు. ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు మండలం, మదనతుర్తి గ్రామానికి చెందిన బి.రజిని కుమార్, తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడను అని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాల్సిందిగా దరఖాస్తు చేశారు.మహబూబాబాద్ పట్టణంకు చెందిన గాండ్ల ముత్తయ్య, తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు.ఇనుగుర్తి మండలం , చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దేవి, తనకు రుణమాఫీ వర్తింపచేయాలని దరఖాస్తు చేసుకున్నారు.మహబూబాబాద్ మండలం, రెడ్యాల గ్రామం కు చెందిన సిహెచ్ లింగం, ఉషాన్, లు గ్రామ పరిధిలో ఉన్న రైస్ మిల్లుల వ్యర్థాల వలన తమ వ్యవసాయ భూములలో వ్యవసాయం చేయడం కష్టంగా ఉందని చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. ఇలా వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా (104)



దరఖాస్తులు వచ్చాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఇఓ రవీందర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, సర్ నమస్తే డిహెచ్ఓ మరియన్న, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన,పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

### - రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్,పోలీస్ శాఖ తరపున రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రజలందరికీ "నూతన సంవత్సర శు భాకాంక్షలు" తెలిపారు.
### - ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి.
### - 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.



డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేయడం జరుగుతుంది : పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపియస్,రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు ప్రజలు ప్రశాంతవంతమైన, శాంతియుత వాతావరణం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఇబ్బందులు కలగా కుండా ప్రమాదాలకు దూరంగా ఉంటూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్,క్రైమ్,షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదల నివారణకు,అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం,గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పడికప్పుడు పర్యవేక్షణతో పాటు, పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు.ముఖ్యంగా ఈ.. వేడుకలను ప్రజలు ఆర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని.ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.ఆర్కెస్ట్రా,డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు.మద్యం దుకాణాలు,వైన్ షాప్స్,బార్స్,రెస్టారెంట్స్ ప్రభుత్వ%శీ% అనుమతించిన సమయపాలన పాటించాలి.

# కొత్త సంవత్సరం సంబరంలో ఇంటిలో విషాదం నింపద్దు

**- జిల్లా ఎస్పీ సింధు శర్మ**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**:2023 సంవత్సరంలో కంటే 2024 సంవత్సరంలో నేరాలు, హత్యలు పెరిగాయి, రోడ్డు ప్రమాదంలో గాయపడినవి తక్కువ అయిన మరణాలు ఎక్కువగానే జరిగినట్లు సోమవారం జిల్లా ఎస్పీ సింధు శర్మ విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టిన సంవత్సర రిపోర్టులో దాంట్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. సోమవారం జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింధు శర్మ మాట్లాడుతూ 2023లో సంవత్సరం 5578 నేరాల జరుగదా 2024 లో 6006 నేరాలు జరిగాయని, ఇందులో 708 ఆస్తికి సంబంధించిన నేరాలు, 38 హత్యలు, 35 కిడ్నాప్లు, 60 రేప్ కేసులు, 513 రోడ్డు ప్రమాద కేసులు, 1441 ఇతరాత్ర కేసులు, 561 స్పెషల్ లోకల్ చట్టాల కేసులు, 535 మిస్సింగ్ కేసులు ఉన్నాయన్నారు. 2023 లో 28 హత్య కేసులు, 2024 లో 37 హత్య కేసులు జరిగాయి, ఈ సంవత్సరము జరిగిన 37 హత్యలలో 10 కుటుంబ తగాదాలు, 6 వివాహేతర సంబందాలు, 4 ఆస్తి తగాదాలు, (2) భూతగాదాలు, (2) పాత కక్షలు, (1) ప్రేమ వ్యవహారం(1) అకస్మాత్తు సంఘటన వలన జరిగినవి. 35 హత్యకేసులలో నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగినదని, అదేవిధముగా నేరస్తులకు తొందరలోనే శిక్షపడే విధముగా అన్ని రకముల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆస్తి సంబందిత నేరాలలో 65 శాతం కేసులను భేదించి నెరస్తులను ఆరెస్ట్ చేసి 53 శాతం సొత్తు ఇప్పటికె స్వాదీనం చేసుకొని బాధితులకుఅందించడం జరిగిందన్నారు. నేరస్థుల అందరిపై తగిన ఆధారాలతో కోర్ట్ యందు దార్జ్ షీట్ వేసి వారికి శిక్ష పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళా సంబంధిత నేరాలు 2023 లో 361 కేసులు కాగా, 2024 లో 517 కేసులు జరిగాయన్నారు. ఇందులో (12) హత్యలు, (2) వరకట్న మరణాలు, (61) రేప్ కేసులు, (3) గృహ హింస వలన ఆత్మహత్యలు, (304) గృహ హింస కేసులు జరిగాయి, 103 లైంగిక వేదింపులు, (25) కిడ్నాప్ కేసులు నమోదయ్యాయన్నారు. వీరందరికీడీఎస్పీ కార్యాలయాల యందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగి సమస్యలు పరిష్కరించే విధముగా ప్రయత్నిస్తున్నాము అన్నారు. ఈ సంవత్సరములో 712 అవగాహణ యొందు చేసిన షి టీమ్స్ ప్రతి సబ్ డివిజన్ నందు చురుకుగా పనిచేస్తూ వెంటనే స్పందిస్తున్నాయి. 2094 హాట్ స్పాట్ లను సందర్శించడం జరిగిందన్నారు. 72 కేసులు చేయడం జరిగినది. స్కూల్ లలో అవగాహణ కార్యక్రమాల వలన నాగిరెడ్డపేట్, లింగంపేట్, భిక్నూర్, గాంధారి, నిజాంసాగర్, నస్రుల్లాబాద్ పాఠశాలల్లోని కొందరి ఉపాద్యాయులపై కేసులు చేయడం జరిగినవన్నారు. రోడ్డు ప్రమాద కేసులు,2023 లో 230 మరణాలు, 2024 లో 258 మరణాలు, రోడ్డు ప్రమాదాలలో గాయపడినవి 2023 లో 271,2024 లో 255 జరిగయన్నారు. వీటిని తగ్గించేందుకు 205 ఏఆర్టీ యొక్క రిపోర్ట్ ల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.తరచూ ప్రమాదాలు జరిగే చోట వేగ పరిమితి తగ్గించుట కొరకు సూచిక బోర్డులను, రంబూల్ స్టేప్ లు ఏర్పాటు చేయడం ఒరిగినది. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలు గతంలో కంటే సంవత్సరం తగ్గాయన్నారు. ప్రతి నెల మొదటి బుదవారము నా జిల్లా లోని అన్ని పోలీసు స్టేషన్ ల యందు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైటర్ నేరస్థుల మాసలకు గురి అయిన 279 మంది బాదితుల యొక్క వేల కట్టలేని విలువైన రూ.33,14,895,64/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. టెక్నాలజీ ఉపయోగించి సుమారు 500 కేసులను చేదించడం జరిగిందన్నారు. ఇందులో సీసీ కెమెరాల వలన సుమారు. (100) కేసులను చేదించడం జరిగింది. తద్వారా ప్రజల విలువైన డబ్బు, ఆదరణాలను రకవరీ చేయుడము జరిగినదన్నారు. అదేవిదముగా ఇవి నేరస్తులను పట్టుకొని కోర్టులలో నిల్పడంలో ఎంతగానే ఉపయోగపడుతున్నాయన్నారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా 58,798 అనుమానితులను చిక్ చేయగా 293 మంది నేరస్తులను గుర్తించడం జరిగిందన్నారు. సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా ఈ సంవత్సరము 1388 దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను గుర్తించి తిరిగి బాధితులకు అందచేయడం జరిగినది. వాటి విలువ సుమారు రెండు కోట్ల రూపాయల పైబడి ఉంటుంది. రాష్ట్రం లోని పోలీస్ కమీషనర్ కార్యాలయ పరిధిలో కాకుండా జిల్లాల వరుసలో మన జిల్లా ప్రధమ స్థానములో నిలుస్తూ వస్తుందన్నారు. 100 డయల్ కు ఈ సంవత్సరములో మొత్తం 43033 కాల్స్ రాగా, వీటిలో 193 కేసులు నమోదు చేయగా మిగితావి వివిధ విధాలుగా అటెండ్ చేయడం జరిగినది. ఆదవిదముగా నుండి సమాచారం అందిన వెంటనే అతి తక్కువ సమయములోనే బాధితుల వద్దకు బ్ల్యూకో, పెట్రోలింగ్ సిబ్బంది చేరుకునని ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాము. ఆపరేషన్ స్మైల్, ముసా?న్ కార్యక్రమంలో ఈ సంవత్సరము జనవరి, జూలై నెల ఒకటవ తేదీ నుండి 31 తేది వరకు 18 సం. లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న (84) మందిని




గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించి వారిని బడిలో చేర్పించడం జరిగింది. 7 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడానికి 51 ప్రభుత్వ పాఠశాలలోని 122 మంది విద్యార్థులులను పిలెక్ట్ చేసి రోడ్ సష్టి ఎంపిక చేసి అవగాహణ, ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేయడం ఒరిగిందన్నారు. ఆదేవిదముగా హెల్మెట్ తప్పనిసరీ అనీ, రాంగ్ రూట్, వాహనముల వేగ పరిమితికి మించి వెల్ల రాదు అని అవగాహణ కార్యక్రమాల ద్వారా తెలియపరచడం జరిగిందన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ కంపెంట్స్ సెల్ నెంబర్ -8712686142. 2025- సంవత్సరము రానున్న సంవత్సరములో నేరాలు తగ్గి విధముగా మరియు ప్రచందరికీ పూర్తి భద్రతతో కూడిన సమాజాన్ని అందించే విధముగా అవసరమగు అన్ని చర్యలు తీసుకుంటాము అన్నారు. ముందుజాగ్రతలను ప్రజలకు ఏప్పటికప్పుడు మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియచేయడం జరుగుతుందన్నారు.

# ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం

**ఆనాలుగు నెలల నుండీ పాఠశాలలు మూతపడితే**
**ఏమి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు..**
**ఆపజెన్సీ డి ఎస్సి నిర్వహించాలి..**
**ఆపజెన్సీ విద్యను బలోపేతం చేయాలి..**

**నూగూర్ వెంకటాపురం, డిసెంబర్ 30 ( తెలంగాణ పత్రిక)** ఏటూరునాగారం ఐటీడీ ఏ అధికారులు ఏజెన్సీ విద్యను నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖా విశ్రాంతి భవనం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక ఒక్కోటి మూత పడుతు న్నాయన్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయుల నియమించడం లేదన్నారు. వెంకటాపురం మండలం లోని ముత్తారం, కలిపాక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయని విద్యా శాఖా అధికారి పైన మండిపడ్డారు. రెండు పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గత నాలుగు నెల్లుగా ఉపాధ్యాయులను నియమించ కుండా విద్యకు దూరం చేసిన దుర్మార్గుడు విద్యాశాఖ అధికారి అని అన్నారు. ఏజెన్సీ కి పట్టిన దరిద్రం అన్నారు. గిరిజన విద్యను దిగజార్చిన నయ వంచకుడు అన్నారు. విద్యా శాఖా అధికారి చేసిన తప్పులను ప్రాజెక్ట్ అధికారి సమర్థించడాన్ని ఏజెఏసి తీవ్రంగా తప్పు పట్టింది. 317 జి ఓ ద్వారా వచ్చిన ఉపాధ్యాయుల కారణంగా ఏజెన్సీ విద్య మరింత పతనావస్థకు చేరువయిందన్నారు. నాణ్యమైన ఆంగ్ల విద్య దేవుడెరుగును కనీసం నాసిరకం విద్యకు ఆదివాసీ బిడ్డలు నోచుకోవడం లేదని విమర్శించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలే అధికంగా ఉన్నాయన్నారు. ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే అన్నారు. నాగారం గిరిజన సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో ని 29 పాఠశాలలు మూతపడడం తో ఆదివాసీ గిరిజన బిడ్డల బ్రతుకులకు తెరపడేలా చేసింది అధికారులే అన్నారు. ఉపాధ్యాయులు కావాలని అడిగితె ప్రజా ప్రతినిధి పైన కేసు పెట్టిన నియంత అన్నారు.నియంతలు ఎప్పుడు ప్రజలకు సేవ చేయలేరన్నారు. గిరిజన విద్యా ద్రోహిగా ఆదివాసీ సంఘాలు అభివర్ణించాయి. పాఠశాల పైన ఎటువంటి పర్యవేక్షణ లేదన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. పని సమయాల్లో చరవాణి తో కాలక్షేపం చేస్తున్నారని తెలియజేసారు. ములుగు వెలుగు యాప్ ని మళ్ళీ పునరుద్ధరించాలని కోరినారు. గిరిజన విద్య నాశనం అవుతున్నా జిల్లా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.



ఉపాధ్యాయులు కావాలని ఆదివాసీలు ధర్నాలు చేస్తూ ఉంటే మంత్రి మౌనం దేనికి సంకేతం అని నిలదీశారు. ఆదివాసీ బిడ్డల బ్రతుకులను బలి చేసిన ప్రాజెక్ట్ అధికారి, డిడి ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... ఏజెన్సీ డి ఎస్సి నిర్వహించాలన్నారు. సి ఆర్ టి నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలన్నారు. పతనం అవుతున్న ఏజెన్సీ విద్య పైన జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు... ఏజెన్సీ విద్య బలోపేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీ ఏ ను వేలమంది తో ముట్టడిస్తామని హెచ్చరించారు..జి ఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణికి 72 దరఖాస్తులు



**సంగారెడ్డి,జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 30:–** జిల్లాలో ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల్ని ప్రభావవంతంగాపరిష్కరించటమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందించవలసిందిగా సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ రోజు కార్యక్రమంలో అందిన దరఖాస్తుల సంఖ్య 72 కాగా, వాటి లో రెవిన్యూ శాఖ: 24,సర్వే మరియు ల్యాండ్ రికార్డు: 09,పంచాయతీ రాజ్ శాఖ: 09,డిఆర్డిఓ (గ్రామీణ అభివృద్ధి): 07,మునిసిపల్: 04, వివిధ సంక్షేమ శాఖలు: 09,ఇతర శాఖలు:10 దరఖాస్తుల అందాయని పేర్కొన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రజల వినతుల స్వీకరణ, సమస్యల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓయమ్మ నా పల్లెసీమ కోసం గాయనీ గాయకుల
# ఎంపికకు అపూర్వ స్పందన లభించిందని,

**నిజామాబాద్ జిల్లాలో గొప్ప**
**కళాకారులకు పుట్టినిల్లు అని**
**ప్రజా కవి, గాయకులు, సినీ గేయ**
**రచయిత, సంగీత దర్శకులు వరంగల్**
**శ్రీనివాస్, రేలారే రేలా గంగా అన్నారు.**





**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కళాకారుల ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెలారే రేలా గంగా సభ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా కవి, గాయకులు, సినీ గేయ రచయిత, సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్, ప్రముఖ పాటల రచయిత, గాయకులు మల్లిక్ తేజ విచ్చేశారు. ఈ ఎంపికలకు ఉమ్మడి జిల్లా నుంచి 76 మందికి కి పైగా కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ శ్రీనివాస్ మాట్లాడుతూ..నూతన కళాకారులకు ఇది గొప్ప అవకాశం అని, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఇంత మంది కళాకారులు ఉండటం గొప్ప విషయం అని అన్నారు. ఈ రోజు ఎంపికలు నిర్వహించడం వల్ల మట్టిలో మాణిక్యాలతో పరిచయం ఏర్పడిందన్నారు. ఎంపికైన గాయకులతో ఆల్బమ్ పాడించనున్నామని అన్నారు. నిజామాబాద్ లో ఇంత చక్కగా ఎంపికలు ఏర్పాటు చేసిన నూరేండ్ల నాఊరు కళానేతలు రేలారే రేలా గంగా, అష్ట గంగాధర్, రాంపూర్ సాయి, సాయి లావోల, క్రాంతి లక్క, సహకరించిన కర్క రమేష్, పొగరీ సంజీవ్, మహేందర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ పాటను ఒక్కో చరణం ఒక్కో కళాకారులతో పాడించాలని ఇలా ప్రతి జిల్లాలో ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాట రాయడానికి 25 ఏళ్లు పట్టిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా రేలారే రేలా గంగామాట్లాడుతూ..ప్రముఖ ప్రజా కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్ రచించిన నూరేండ్ల నా ఊరు గేయకావ్యం ఓయమ్మ నా పల్లెసీమ కోసం ఇంతమంది కళాకారులు హాజరవ్వడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. చాలామంది గ్రామాలలో ఎంతో టాలెంట్ ఉన్న నిరూపించుకోలేక పోతున్నారని, ఇలాంటి వేదికలు వారికి గుర్తింపునిస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి సాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి

**డిఎంజేయు రాష్ట్ర నేత బొడ్డు అశోక్**
**సంతకాలు చేసి మద్దతు ప్రకటించిన వివిధ పక్షాలు**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 30 సామాన్యుల కదా స్వరంగా పనిచేస్తున్న డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ డిమాండ్ చేశారు. డి ఎం జే యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 21 నుండి జనవరి 5 వరకు తలపెట్టిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వివిధ పక్షాలతో "సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ప్రారంభించారు.అధికారులు,రాజకీయ, ప్రజాసంఘాలు నాయకులు డిజిటల్ మీడియాకు మద్దతుగా సంతకాలు చేసి మాట్లాడుతూ.. సామాన్యుల గొంతుకగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో డిజిటల్ మీడియా ముందుంటుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలు



పరిష్కరించాలని అన్నారు. బొడ్డు అశోక్ మాట్లాడుతూ.. గతంలో ప్రధాన మీడియా,పత్రికల్లో పనిచేసిన వారు ప్రస్తుతం డిజిటల్ మీడియా జర్నలిస్టులు డిజిటల్ మీడియాలోకి వచ్చి స్వతంత్ర జర్నలిస్టులు గా పని చేస్తూ సమాజ అభివృద్ధికి తమవంతుగా తోడ్పాటును అందిస్తున్నారని,డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రోజురోజుకి జర్నలిస్టుల పై దాడులు జరుగుతున్నాయని, మీడియా కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఆయా పక్షాలు మద్దతు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.మద్దతు ప్రకటించిన 9 రాజకీయ,ప్రజా పక్షాలు.. మద్దతు తెలిపిన వారిలో సిపిఐ, సిపిఎం,బిజెపి, బిజెవైఎం,కిసాన్ కాంగ్రెస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,సిఐటియు జాతీయ మాల మహానాడు,గీత పనివారాల సంఘం మద్దతు ప్రకటించగా సీనియర్ జర్నలిస్ట్ గొల్లపల్లి విజయబాబు,డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకులు పోరండ్ల లక్ష్మయ్య,చదల యాకాంతం,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పేరిట టైం పాస్ చేస్తే చర్యలు...

**- నామ్ కి వాస్తే చేస్తే చర్యలు తప్పవు..**
**- ప్రజలకు క్షుణ్ణంగా చెప్పాలి..**
**- జిల్లా కలెక్టర్...**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**:ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలనీ, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో తక్కువ పనితీరు కనబరచిన మండల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే వేగవంతంతో పాటు నాణ్యత కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ వారీగా పనితీరును మెరుగు పరచి త్వరగా సర్వే పూర్తి చేయాలనీ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలనలు చేయాలని, తక్కువ పనితీరు కనబరచిన ప్రాంతాల్లో ఫోకస్ చేయాలని సూచించారు. కామారెడ్డి, బిచ్కుంద, నాగిరెడ్డి పేట్, నసురుల్లబాద్, పిట్లం, జుక్కల్, రామారెడ్డి, భిక్నూర్ మండలాల్లో తక్కువ శాతం




ఇండ్ల సర్వే జరిగిందని, ఆయా మండలాల్లో వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తలో.... వృద్ధులు ముచ్చట్లు

**-రోగాల బారిన పడుతున్న ప్రజలు**
**-పట్టపగలే వీధిలైట్లు -పట్టించుకునే నాధుడే కరువు**
**-గ్రామంలో ప్రతి పంచాయతీ రచ్చబండ వద్దనే -చూసి**
**చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 30**:నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో పారిశు ధ్యాన్ని మరిచారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. రచ్చబండ వద్దనే చెత్తచెదారంతో నిండి కొండల తలపిస్తున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. ఇక్కడ ప్రజలు వృద్ధులు చెత్తలోనే ముచ్చట్లు కొనసాగిస్తున్నారు. ప్రతినిత్యం గ్రామానికి సంబంధించిన తీవ్రమైన పంచాయతీలు రచ్చబండ వద్దనే నిర్వహిస్తుంటారు. కానీ ఇక్కడ సంబంధించిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుంటారు. పట్టపగలే వీధిలైట్లు వెలిగిన స్పందించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చూస్తుందుకే స్తంభం.... అంతా చీకటిమయం,, దారులన్నీ గతుకులమయం చీకటైతే చాలు ప్రజలు జంకుతున్న పరిస్థితి ఏర్పడింది. మురికి కాలువలు అధ్వానంగా ఉండి తీయడం మరవడంతో ప్రజలు విపరీతమైన జ్వరాలు డెంగ్యూ,మలేరియా తో బాధపడుతున్నారు. అంతేకాదు శునకాలు తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ రోడ్డు మీద నడవాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఆదివారం ఒక యువకుడు కుక్క అడ్డుపడడంతో తీవ్రగాయాలు పాలయ్యారు. వెంటనే స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లి శస్త్ర చికిత్స చేపించారు. వీధి కుక్కలకు భయపడి ప్రజలు ఇంటి నుండి బయటికి పోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వాహనదారులు పాదాచారులను వెంటపడి కాటేస్తున్నాయి. మరి కొత్త చూపు ఔపడితే చాలు స్వైర్య విహారం చేస్తున్నాయి. విద్యార్థులు ఒంటరిగా పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది.వ్యవసాయ కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర్య విహారం చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కలు విశ్వాస జంతువుగా కానీ ఇప్పుడు కాటేసే పాములాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.అయినప్పటికీ సంబంధించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏదైనాప్పటికీ ఉన్నతాధికారులు పాలక నాయకులు కుక్కలను అరికట్టి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# విధి నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం కోసం శరీరానికి ధరించే కెమెరాలను ప్రవేశపెట్టిన రాచకొండ ట్రాఫిక్ పోలీసులు,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)** కెమెరాలు ప్రజలు ట్రాఫిక్ సిబ్బందికి మధ్య నమ్మకం పెంచుతాయి:సిపి సుధీర్ బాబు ఐపిఎస్,ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఎన్ఫోర్స్మెంట్లో పారదర్శకత పెంచేలా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందిలో జవాబుదారీతనం వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం రాచకొండ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది శరీరానికి ధరించే కెమెరాలను ప్రవేశపెట్టడం జరిగింది. నేరేడ్మెట్లోని రాచకొండ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో (50) శరీరానికి ధరించే కెమెరాలు రాచకొండ ట్రాఫిక్ విభాగపు సబ్-ఇన్స్పెక్టర్లు ఇన్స్పెక్టర్లు వంటి ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్లకు సిపి జి. సుధీర్ బాబు, ఐపిఎస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కెమెరాలను అధికారులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ధరిస్తారు. తద్వారా ప్రజలతో వారి ప్రవర్తన మరియు పరస్పర చర్యలు రికార్డ్ అవుతూ ఉంటాయి. ఈ విధానం యొక్క లక్ష్యం: 1. పారదర్శకత జవాబుదారీతనం శరీరానికి ధరించే కెమెరాల ద్వారా ట్రాఫిక్ అధికారులు మరియు ప్రజల మధ్య జరిగే పరస్పర చర్యలు రికార్డ్ చేయబడి వివాదాలు ఫిర్యాదుల అవకాశం తగ్గుతుంది. 2. అధికారుల ప్రవర్తన మెరుగుపడుతుంది:లి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా, విధుల్లో ఉన్నప్పుడు అత్యున్నత ప్రమాణాల ప్రవర్తనకు కట్టుబడి ఉండేలా అధికారులను ఈ కెమెరాలు ప్రేరేపిస్తాయి. 3. మెరుగైన ప్రజా విశ్వాసం అధికారులు సిబ్బంది యొక్క ప్రవర్తనా చర్యలు ఎప్పటికప్పుడు రికార్డు అవడం ద్వారా ప్రజలకు నమ్మకం పెరగడంతో పాటు అధికారులతో ప్రజలు సంయమనంతో, సవ్యంగా వ్యవహరించేందుకు అవకాశం ఉంటుంది. 4. ఖచ్చితమైన సాక్ష్యాధారాల సేకరణలి: ట్రాఫిక్ ఉల్లంఘనలు, వివాదాలు లేదా పరిశోధనల విషయంలో రికార్డ్ చేయబడిన ఫుటేజ్ నమ్మదగిన సాక్ష్యంగా ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ మాట్లాడుతూ, "ట్రాఫిక్ విభాగ పనితీరు ఆధునీకరించడానికి మరియు పోలీసులకు ప్రజలకు మధ్య విశ్వాసాన్ని పెంపొందించడానికి చేస్తున్న విశేష ప్రయత్నాలలో భాగంగా శరీరానికి ధరించే కెమెరాల పరిచయం ఒక మైలురాయి వంటిదని పేర్కొన్నారు. రహదారి భద్రతను మరింతగా పెంచడమే కాక ప్రజలు మరియు పోలీసుల మధ్య పారదర్శక వ్యవస్థను మరింతగా పెంపొందించడానికి వీలైనంత ఎక్కువగా సాంకేతికతను ఉపయోగిస్తామని ఈ సందర్భంగా



కమిషనర్ పేర్కొన్నారు. శరీరానికి ధరించే కెమెరాల వాడకం అధికారుల వృత్తి నైపుణ్యాన్నిపెంపొందించడమే కాకుండా పోలీసు డిపార్ట్మెంట్పై ప్రజలకు నమ్మకం మరియు విశ్వాసాన్ని
పెంపొందిస్తుందని సిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి ట్రాఫిక్ - వి.శ్రీనివాసులు, డిసిపి ట్రాఫిక్ -1 ఎస్. మల్లా రెడ్డి, డిసిపి ఎస్ఓటి- ఎ. రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి - మురళీధర్, . ప్రదీప్ బాబు, ఇన్స్పెక్టర్ ఇచ్చాల్లాన్ , రామ లక్ష్మణ రాజు, ఎస్ హెచ్ ఓ - కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్, బి . నరసింహ, ఎస్ హెచ్ ఓ - మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ లను నియమించాలి



వలిగొండ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల న్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రి పదవి భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలలలో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి మైసోల్ల నరేందర్, పట్టణ నాయకులు ఏసోఫ్, చేగూరి లక్ష్మణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమ నమస్కారం

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత అంబేద్కర్ భవన్ లో ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు సరికేల పోశెట్టి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి ఇజం వెంకటస్వామి మాదిగ, కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంతెని సామేల్ మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి ఇంజమ్ వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఆగస్టు 1 న ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ ను సమర్థిస్తూ ఎస్ సి రిజర్వేషన్ వర్గీకరణ సామాజిక న్యాయం ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరించడం వల్ల 59 కులాలకు న్యాయం తీర్పునిస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పులు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అమలు చేయలేకపోవడం వలన నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించబోయే ఫిబ్రవరి 3న హైదరాబాదులో లక్షల డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన.. పెద్ద ఎత్తున ప్రపంచమే మాదిగల వైపు చూసే విధంగా కనివిని ఎరుగని రీతిలో లక్ష ల డప్పులతో వేల గొంతుకలతో హైదరాబాద్ నగరం దద్దరిలేలా మన ప్రదర్శనను నిర్వహిద్దామని అన్నారు. జనవరి 10న నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సమావేశానికి మందకృష్ణ మాదిగా వస్తున్నారు. ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేయుట కొరకై ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి నాయకులు పనిచేయాలని



తెలిపారు. కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు: మంతేని సామెల్ మాదిగ మాట్లాడుతూ జనవరి 10 తేదీన నిజామాబాధ్ జిల్లాలో నిర్వహించే ఉమ్మడి జిల్లా సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు తెడ్డుగంగారం మాదిగ, జిల్లా నాయకులు మారుతి మాదిగ,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు మానికొల గంగాధర్ మాదిగ, ఎం ఎస్ పి సినియారు నాయకులు మైలారం బాలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య మాదిగ, మహిళా సంఘం విభాగం నాయకురాలు యమునా, లక్ష్మి, జిల్లా నాయకురాలు పద్మ, ఎమ్మెస్పి జిల్లా నాయకులు మంద ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్ మాదిగ, మందర్ణ మారుతి మాదిగ, నిజామాబాద్ టౌన్ అధ్యక్షులు పెద్ది మహేష్ మాదిగ, కళామండలి జిల్లా నాయకులు మహేందర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు కనకా శ్రీదీప్ మాదిగ, కత్తి పద్మారావు మాదిగ, పోచారం మాదిగ, బోరి శంకర్ మాదిగ, సావిత్రి మాధవి, సుధా , తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు. మద్యం సేవించి వాహనం నడిపితే కట్టిన చర్యలు. శాంతి భద్రతలకు భంగం కలిగించోద్దు

### -జిల్లా ఇన్చార్జి సీపీ సింధు శర్మ

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30**నూతన సంవత్సర సంబరాలలో భాగంగా పోలీస్ శాఖ పలు ఆంక్షలు విధించింది. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ సీపీ సింధు శర్మ సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లో డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలను నడప రాదన్నారు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన సమయం వరకు మద్యం షాపులు, బార్లు తెరిచి ఉంచుకోగలరన్నారు. సమయానికి మించి మద్యం అమ్మకాలు జరిపితే వారి లైసెన్సులను రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. అదేవిధంగా బార్లు,రెస్టారెంట్లు సమయం మించిన తర్వాత తెరిచి ఉంచితే వారిపై చట్టపరంగా కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా క్రాకర్స్, ఆర్కెస్ట్రా, డిజె సౌండ్ సిస్టంలను నిషేధించడం జరిగిందన్నారు. ఇందుకోసం నిజామాబాద్ నగరంలో ప్రత్యేకంగా



20 పోలీసు బృందాలను ఏర్పాటుచేసి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపడతామన్నారు. అర్ధరాత్రి 12:30 తర్వాత రోడ్డుమీద ప్రజలు గుంపులు గుంపులుగా ఉంటే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వైన్ షాప్ లలో, బహిరంగ ప్రదేశాలలో సిట్టింగ్లు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా జరుపుకోవాలని ఆమె సూచించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంధం

### - ఎస్ ఐ చంద్రశేఖర్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో జూలూరుపాడు సిఐ ఏ. ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలోనూతన సంవత్సర వేడుకలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పికెట్లు ఏర్పాటు చేశామని 4 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా మండల పరిధిలో వైన్స్ షాపులు రాత్రి 12. 00 గంటలకు పూర్తిగా క్లోజ్ చేయాలని, అదేవిధంగా బెల్ట్ షాపులు రాత్రి 9.00 గంటల కు ఖచ్చితంగా ముసి వేయాలని, ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే తీవ్రంగా చర్యలు పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎటువంటి అపశృతులు దొర్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ.., బైకు రేసింగ్ లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులతో వింత వింత శబ్దాలు చేసిన, సెంటర్లలో కేకు కట్ చేసిన ఉపేక్షించేది



లేదన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా పికిటింగ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అంక్షాలు అమల్లో వున్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని అన్నారు. ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మండల ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసినారు. అదేవిదంగా 2025 సంవత్సరంలో ప్రజాలంధరికి మ%శీ%చి కలగలని ఆశిస్తు మండల ప్రజలకి పోలిస్ శాఖ తరుపున ఎస్ ఐ చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేసారు.

# టీఎస్ఎస్ డబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులుగా కాదేపురం గంగన్న

### మండల జర్నలిస్ట్ నుండి రాష్ట్ర జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడి దాకా.

**కోటగిరి (తెలంగాణా పత్రిక) డిసెంబర్ 30.**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన కాదేపురం గంగన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీర్కూర్ మండల సామాన్య జర్నలిస్ట్ నుండి రాష్ట్ర స్థాయిలో జర్నలిస్ట్ సంఘానికి అధ్యక్షుడి స్థానానికి ఎదిగారు.



బీర్కూర్ మండలంలో ప్రధాన పత్రికలైన ఆంధ్రప్రభ, సూర్య, ప్రజాశక్తి, నమస్తే తెలంగాణ పత్రికలలో మండల స్థాయి విలేకరిగా పనిచేశారు. తదనంతరం నమస్తే తెలంగాణ, దిశ పత్రికలలో బాన్సువాడ ఆర్. సీ ఇంచార్జిగా పనిచేశారు. అదేవిధంగా ప్రస్తుతం ఉదయం దిన పత్రికలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధిగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా 2019 లో ఏర్పాటైన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో ఫౌండర్ సభ్యులుగా ఉన్న కాదేపురం గంగన్న ఐదేండ్ల పాటు రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులుగా కొనసాగారు. అయన పనితనాన్ని గుర్తించిన రాష్ట్ర సంఘం అయనను రాష్ట్ర అధ్యక్షునిగా హైదరాబాద్ లోని హెూటల్ పద్మినిలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షనీయం. అయన బరంగ్ ఏడ్గి గ్రామంలో 1976 జూన్ 12 వ తేదీన కాదేపురం గంగయ్య - సుందరవ్వ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. అయన విద్యాభ్యాసం



బరంగ్ఏడ్గి, వర్ని, నిజామాబాద్ లలో జరిగింది. రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో పుట్టిన అయన ఇప్పటికీ పేదవాడయినప్పటికీ పేద వారికి సహాయం చేయడంలో ముందుంటారు. అదేవిధంగా చిన్నపెద్ద తేడాలేకుండా అందరినీ ఆప్యాయత మాట్లాడేతత్వం ఆయనది. గొడవలు, వివాదాలకు ఆమడ దూరంలో ఉండే ఆయనకు సౌమ్యుడిగా పేరుంది. దళితవాది, అంబేద్కర్ వాదిగా పేరున్న అయన దళితులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి,
సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో మంచి సంబంధాలు పెట్టుకొని అందరికీ అప్పుడిగా ఉంటారాయన. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ను బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు ప్రాధాన్యత కల్పించేందుకు పాటుపడతానన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా, జాగ్రత్తగా జరుపుకోవాలి

### హసన్ పర్తి సీ ఐ చేరాలు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక)**ఇందుమూలంగా హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు కొత్త సంవత్సరపు వేళా పాటించవలసిన సూచనలు.? పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది.? మద్యము సేవించి మరియు అతివేగంగా అజాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపరాదు.? బహిరంగ ప్రదేశాలలో అనుమతులు లేకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపరాదు.? రహదారులపై వీధులలో అనుమతులు లేకుండా ఎలాంటి ఈవెంట్స్ నిర్వహించరాదు.?అనుమతులు
లేకుండా బహిరంగ ప్రదేశాలలో డి జె లు మరియు ఎలాంటి సౌండ్ సిస్టంలను వాడరాదు.?మోటార్ సైకిల్స్ రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ మీద కఠినంగా
వ్యవహరించడం జరుగుతుంది. ఎలాంటి చిన్న గొడవలకు దిగిన కఠినంగా యాక్షన్ తీసుకొనడం జరుగుతుంది.?ఎక్కడ కూడా రాత్రుళ్ళు గుమి గూడి బహిరంగ ప్రదేశాల్లో తాగడం నిషేధ%శీ.%?ప్రజల రక్షణ కోసం ప్రతి జంక్షన్ లోనూ రహదారులపై పోలీసు నిఘా బందోబస్తు ఉంటుందనీ సీ ఐ చేరాలు తెలిపారు.

# తనిఖీలు సరే.. రికవరీ ఏదీ..?

పెద్దపల్లి: ఉన్న ఊరిలో పని కల్పించేందుకు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకం అక్రమాలతో అభాసుపాలవుతోంది. పర్యవేక్షణ కరవై రూ. లక్షలు పక్కదారి పడుతున్నాయి. మండుటెండలో కష్టించిన కూలీ శ్రమ దోపిడీకి గురవుతోంది. వలసలకు అడ్డుకట్ట వేయడం మాట ఎలాగున్నా అక్రమార్కులతో కుమ్మక్కైన అధికారులు నిధులు స్వాహా చేస్తున్నారు. తనిఖీలపై చూపుతున్న శ్రద్ధ నిధుల రికవరీపై లేకపోవడంతో అక్రమాలు పరిపాటిగా మారాయి. పనికి వెళ్లని కూలీల పేరిట నిధులు పక్కదారి పడుతున్నాయి. కొలతల నమోదులో అవకతవకలతో కూలీల శ్రమలో కోత పడుతోంది. కొంతమంది పని చేయకున్నా రికార్డు చేసి వేతనాలు చెల్లిస్తున్నారు. నేల స్వభావం గట్టిగా ఉండటంతో వేతనం గిట్టుబాటు కావడం లేదు. బోగస్ జాబ్కార్డులు సృష్టించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. కంప్యూటరులో నమోదు చేసే క్రమంలోజరిగే తప్పులతో వేతనాల్లో హెచ్చు తగ్గులువస్తున్నాయి. వేటు పడుతున్నా మారని తీరు ఉపాధిహామీలో పక్కదారి పట్టిన నిధులను రాబడం అధికారులకు తలకు మించిన భారంగా మారింది. అవినీతి, అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నా అక్రమాలు తగ్గడం లేదు. గడిచిన తొమ్మిదేళ్లకు సంబంధించి గణాంకాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. జిల్లాలో రూ. 83.64 లక్షలు పక్కదారి పట్టగా ఇప్పటివరకు రూ. 76.12 లక్షలు మాత్రమే రికవరీ అయ్యాయి.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంధం:ఎస్ ఐ చంద్రశేఖర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో జూలూరుపాడు సిఐ ఏ. ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలోనూతన సంవత్సర వేడుకలకు
పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పికెట్లు ఏర్పాటు చేశామని 4 పోలీస్ పెట్రోలింగ్ పార్టీలతో నిరంతరం నిఘా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా మండల పరిధిలో వైన్స్ షాపులు రాత్రి 12. 00 గంటలకు పూర్తిగా క్లోజ్ చేయాలని, అదేవిధంగా బెల్ట్ షాపులు రాత్రి 9.00 గంటల కు ఖచ్చితంగా ముసి వేయాలని, ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే తీవ్రంగా చర్యలు పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎటువంటి అపశృతులు దొర్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లపై విచ్చలవిడిగా తిరు గుతూ.., బైకు రేసింగ్ లకు పాల్పడిన, సైలెన్సర్ లేని బైకులతో వింత వింత శబ్దాలు చేసిన, సెంటర్లలో



కేకు కట్ చేసిన ఉపేక్షించేది లేదన్నారు.
నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడమే కాకుండా విస్తృతంగా పికిటింగ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అంక్షాలు అమల్లో వున్నందున ర్యాలీలు, బహిరంగ సభలకు అనుమతి లేదని అన్నారు. ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మండల ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసినారు. అదేవిదంగా 2025 సంవత్సరంలో ప్రజాలంధరికి మంచి కలగలని ఆశిస్తు మండల ప్రజలకి పోలిస్ శాఖ తరుపున ఎస్ ఐ చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేసారు.

## నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

**- హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్**



హుజురాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ మండల మరియు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అందరికీ నూతన సంవత్సరం మంచి జరగాలని హుజురాబాద్ పోలీసు వారు కోరుకుంటున్నారు. ఈ సంవత్సరము ముగింపు సందర్భంగా డిసెంబర్ 31 రోజున రోడ్లమీద నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాద్దని ,ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని వారు ఉండే ప్రదేశాలలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఇట్టి రోజున హుజురాబాద్ పోలీసు వారు ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా మండల పరిధిలో నాలుగు బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్, వెహికల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి కార్యక్రమాలు చేపట్టబడును .ప్రజలందరూ ఎవరు కూడా నూతన సంవత్సర వేడుకలను వారి వారి కి సంబంధించిన ప్రదేశాలలో మాత్రమే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఎవరైనా నిబంధనలకు అతిక్రమించి ప్రవర్తిస్తే వారిపైన చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని .ఎవ్వరికి ఇబ్బందులు కలగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

## కనిపించిన పులి పిల్ల వెంటనే స్పందించిన ఎస్సై గోవర్ధన్ అటవీ శాఖ అధికారులు



నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంశనిగరం శివారు బోయినికుంట సమీప మొక్కజొన్న చేనులో పులి పిల్ల కనిపించింది ,వెంటనే స్థాని కులు నల్లబెల్లి మండల పోలీసులకి సమాచారం అందించారు. హుటాహుటిన విషయం తెలుసుకున్న పోలీసు సిబ్బంది మండల ఎస్సై గోవర్ధన్ ఘటన స్థలానికి చేరుకొని ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ వెంటనే సంబంధిత అటవీ శాఖ అధికారులకు వారి యొక్క సూచనలు చేశారు, రైతులు వెంటనే పులి పిల్ల కోసం మొక్కజొన్న చేనులో గాలిస్తున్నారు.

## రంజోల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 30)రంజోల్ 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పాఠశాలలో సోమవారము ఘనంగా జరిగింది. 18 సంవత్సరాల అనంతరం ఈ కలయిక ఎంతో ఆనంద ఉత్సాహంతో విద్యార్థులు జరుపుకున్నారు. 100 మంది పూర్వం విద్యార్థి, విద్యార్థులు కలవడం విశేషం. వారు చదువుకునే సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పని చేసిన వారిని ఆహ్వానించి వారిని నూతన వస్త్రాలతో సత్కరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను బహుమతులు అందించారు. ఈ ఆత్మీయ కలయిక ద్వారా రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం గత రెండు నెలలుగా ఆహ్వాన కృషితో కాకుండా ఇతర గ్రామాల నుండి కూడా విద్యార్థులను సమీకరించారు. వారి సహాయ సహకారాలతో అత్యంత అద్భుతంగా ఇంత వరకు ఎవరు చేయలేని రీతిలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు .గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని సత్కరించడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:దివ్యాంగులందరికీ ఉండడానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోలా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ వికలాంగులలో కొందరికి కాళ్లు లేవని, మరికొందరికి చేతులు, కొందరు గుడ్డివారని, మరి కొందరు చెవిటి వారిని ఇలాంటి వారికి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకోవడానికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు మంజూరు చేయాలని కలెక్టర్కు ఇచ్చిన వినతి పత్రంలో కోరామన్నారు. బాలయ్య, షేక్ హుస్సేన్, ఉడుత శిగ్రాములు, డప్పు రాజునర్సు, భానపురం సాయిలు, సుజాత, ఎండి మోయిజా?న్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ సేవలు ఆ ఆసుపత్రికి చులకన..?

**- మెడికల్ ఆసుపత్రి వైద్యుల పై ఫిర్యాదు..! అబ్బ గోని సిద్ధ గౌడ్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా పరిషత్ డిసెంబర్ 30:మెడికేర్ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులపై ఫిర్యాదు చేసిన కామారెడ్డి మండలం షాబ్దిపూర్ గ్రామానికి చెందిన అబ్బ గోనీ సిద్ధ గౌడ్. సోమవారం ప్రజావాణిలో మేడికేర్ ఆస్పత్రి వైద్యులపై ఫిర్యాదు చేశారు. బాధితుని వివరాల ప్రకారం 11 నెల క్రితం రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ జరిగిందని దీంతో మెడికల్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఆపరేషన్ చేసి ఎడమ చేతిలో రాడు వేసి. చికిత్స అందించారు. అనంతరం నెల తిరగకముందే చెయ్యి నొప్పి వేయడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించగా డాక్టర్ కిషోర్ గౌడ్ సర్జరీ చేసాం కదా అందులో స్క్రూ ఊడిపోయిందని తెలిపారు. మళ్లీ మీకు ఆపరేషన్ చేయాలని తెలపడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. మళ్లీ ఆరోగ్య శ్రీ ద్వారా రెండవసారి డాక్టర్ ప్రవీణ్ గౌడ్ సర్జన్ ఆపరేషన్ చేసి ప్లేటు మార్చి వైద్యం అందించారు. మళ్లీ అదే విధంగా నొప్పి రావడంతో మళ్లీ వైద్యులను సంప్రదించడం జరిగిందని అన్నారు. మీరు ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్నారు. ఇప్పుడు మళ్లీ



చేయాలంటే మాతో కాదు. వైద్యం చేయడానికి మా ఆసుపత్రిలో పరికరాలు అందుబాటులో లేవని వైద్యులు డాక్టర్ ప్రవీణ్ గౌడ్. డాక్టర్ తిరుపతిరెడ్డి. డాక్టర్ కిషోర్ గౌడ్ బాధితుడు సిద్ధ గౌడ్ కి తెలపడంతో మీరు హైదరాబాదులో వైద్యం చేయించుకోవాలని ప్రతిసారి వైద్యం అందించాలంటే మేము హాస్పటల్ ఉచితంగా నడపడం లేదని వైద్యులు అన్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నకిలీ ఏజెంట్లు నరహంతకులుగా మారుతున్న వైనం-దుబాయ్ అని ఆశ చూపి....

**దుబాయ్ అని వెళ్ళాడు.. బొంబాయిలో తప్పిపోయినా బీరవెల్లి గ్రామవాసి**

**4 నెలలు అయిన ఆచూకీ లభ్యంగాక భార్య పిల్లల ఎదురుచూపులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 30:- నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామానికి చెందిన తంబాకు శ్రీనివాస్ (39) తండ్రి పేరు చిన్న సాయన్న, ఇల్లు నిర్మాణం కోసం 13 లక్షలు అప్పులై చిట్టీలు మీద పడటంతో బట్టల షాప్ లో పని చేస్తున్న శ్రీనివాస్ మెరుగైన ఉపాధి అవకాశాల కోసం వలస బాట పట్టాలని నిర్ణయించుకున్నాడు దీంతో "బొడ్డు సాయి" అనే సబ్ ఏజెంట్ ను ఆశ్రయించాడు, తనకు దుబాయ్ లో హెల్పర్ ఉద్యోగం ఇప్పిస్తానని 75 వేల రూపాయలు తీసుకోని ముంబై ఏజన్సీ సాం ట్రావెల్ సర్వీసెస్ సహాయంతో ఆగస్ట్ 5 వ. తేదీన ఫ్లైట్ బుక్ చేసాడు.

ఆర్మూర్ నుండీ ముంబయి వెళ్లే బస్ లో ఆగస్టు 3 న బయలుదేరి 4 తారీఖున ముంబయి దిగిన సమాచారం భార్య లక్ష్మికి ఫోన్ చేసి చెప్పిన తర్వాత రోజు నుండి కుటుంబానికి ఎలాంటి సమాచారం లేదు, ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వస్తుంది, సదరు ఏజెంట్ సాయికి పదే పదే అడుగగా బోర్డింగ్ అయి ఫ్లైట్ ఎక్కలేదు మేము ఎం చేయగలం, ఆయనకు పోయేది ఇష్టం లేక అలా చేశాడేమే అని జవాబు ఇవ్వడంతో ఖంగుతిన్న కుటుంబ సభ్యులు బొంబాయి వెళ్లి గాలించినప్పటికి ఆచూకీ తెలియలేకపోవడంతో





వచ్చి సారంగాపూర్ పోలీస్ వారిని సంప్రదించారు. నేటికీ 4 నెలలు గడిచిన ఎలాంటి ఆచూకీ దొరకక తన ఇద్దరు పిల్లలతో కలిసి నేడు విషయాన్ని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల కు కుటుంబ సభ్యులు కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారికి వేరు వేరుగా ఫిర్యాదు చేశారు.

## '31' సందర్భంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ పట్టుబడితే కఠిన చర్యలు:సీఐ రాంబాబు



పెబ్బేరు వనపర్తి జిల్లా డిసెంబర్30 ( తెలంగాణ పత్రిక):డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలుం టాయని సోమవారం కొత్తకోట సీఐ రాంబాబు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కొత్తకోటతో పాటు వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు,శ్రీరంగాపూర్ పెద్దమందడి,ఖిల్లా ఘనపూర్ నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున 4 గంటల వరకు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 50 మంది ట్రాఫిక్ సిబ్బంది నాలుగు టీంలుగా ఏర్పడి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరూ మద్యం సేవించి వాహనం నడపరాదని, నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మద్యం తాగిన తర్వాత రాత్రి సమయంలో బయటికి వెళ్లాలి అనుకుంటే మద్యం సేవించని వారిని డ్రైవర్ గా పెట్టుకొని వెళ్లాలని సూచించారు. కొత్తకోట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ రాంబాబు సూచించారు.

## దళిత ఉపాధ్యాయుడిపై దాడి చేసిన అయ్యప్ప స్వాములపై చర్యలు తీసుకోవాలి

**- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములుపై అయ్యప్ప స్వాముల దాడిని ఖండిస్తున్నాం - డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బాకి చంద్రబాను**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక):దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన అయ్యప్ప స్వాములపై చర్యలు తీసుకొవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకిచంద్రబాను డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు దేవర మల్లయ్య, ఎనగందుల మనీష్ కుమార్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న రాములు పాఠాలు బోధిస్తున్న సందర్భంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి కాలు తాకినదనే సాకుతో అయ్యప్ప స్వాములు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిపై దాడి చేసి పిల్లవాడి కాళ్ళు మొక్కించడం హేయమైన చర్య అన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని చంద్రబాను డిమాండ్ చేశారు. పోలీసులు సుమోటగా స్వీకరించి కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. వివిధ విభాగాల విద్యార్థి సంఘాలు బాధితునికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థి



సంఘాలు, ప్రజలు ఈ సంఘటనను తీవ్రంగా ఖండించి బాధితుని అండగా నిలబడాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు పనిచేసే చోట ఉపాధ్యాయులకు భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని లేనిపక్షంలో డిటిఎఫ్ పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## క్రీడాకారులను,పిడిని అభినందించిన ఎంపిడివో,ఎంఈఓ



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్30(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల జట్టు సీఎం కప్ జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు క్రీడాకారులను, పీడీ గోవర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన రాయపోల్ మండల ఎంపీడీవో బాలయ్య, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసి అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించినప్పుడు భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదుగుతారని, క్రీడలు మానసిక ఎదుగుదలకు శారీరక అభివృద్ధికి దోహదపడతాయన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. క్రీడల ద్వారా నైపుణ్యత,
నాయకత్వ లక్షణాలుపెంపొందు తాయన్నా రు. జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలలో రాయపోల్ మండలానికి ద్వితీయ స్థానం వచ్చినందుకు క్రీడాకారులను మరియు పీడీ గోవర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని,రాబోయే రోజులలో జరిగే క్రీడా పోటీలలో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**- జాతీయ స్థాయికి ఎన్నికైన ధామరకుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): జాతీయ స్థాయికి ఎన్నికైన మర్కుక్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధామరకుంట గ్రామానికి చెందిన విద్యార్థులు ఆశ్వంత్ మరియు కార్తీక్ చారి 31 వ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్లో జరిగే సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొంటారు. యశ్వంత్ మరియు కార్తిక చారి నీ జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సోమవారం అభినందించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రాజెక్టు గురించి చెబుతూ శీతల పానీయాల డబ్బాల నుండి తీసినటువంటి సన్నటి దారాన్ని వ్యవసాయ క్షేత్రాలకు పెన్సింగ్ చేసుకోవడానికి అదేవిధంగా గృహపకరణాలు మంచాలు, కుర్చీలు, ఫ్రీ గార్డ్స్ అదేవిధంగా శుభ్రం చేసే పరికరాలను తయారు చేయడానికి ఉపయోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల పరిధిలోని మామిడియాల గ్రామంలో సోమవారం భవన నిర్మాణ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంట గణేష్ గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల మల్లేష్ సిఐటియు ఉపాధ్యక్షుడు తలారి మల్లేష్, కోశాధికారి మింద రమేష్, ప్రధాన కార్యదర్శి సిల్వేరి రఘుపతి, కార్యదర్శి రాయబండి రామకృష్ణ, సలహాదారు మింద బిక్షపతి, పల్లె కృష్ణ, తన్నీరు మల్లేష్, తలారి నర్సింలు, గంట నరేందర్, ముక్కెర నాగేష్, సిల్వేరు స్వామి, తలారి తిరుపతి, మిందే నాగేష్, సిలువేరు బాలయ్య, ముక్కెర మల్లయ్యలను నియమించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

## పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నాం:... జిల్లా ఎస్పీ సింధు శర్మ...



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:జిల్లాలో సంచలనం సృష్టించిన ముగ్గురు ఆత్మహత్యల ఘటనపై ఎస్పీ సింధూశర్మ స్పందించారు. ఆత్మహత్య చేసుకున్న సమయంలో ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరని తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏడాది క్రైమ్ నివేదికపై నిర్వహించిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఈ నెల 25న సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఆత్మహత్యలకు గల కారణాలను విచారణ చేస్తున్నామన్నా రు. అక్కడ జరిగిన ఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్ష్యులు లేరని, అవి ఆత్మహత్యలా, ప్రమాదకరంగా జరిగిందా.. కాపాడే క్రమంలో జరిగాయా అనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్ సంభాషణల ఆధారంగా ఆ ముగ్గురు చెరువు దగ్గరకు వచ్చారని తెలుస్తోందన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బైకుపై పొందుర్తి వరకు వచ్చారని తెలిపారు. కానిస్టేబుల్ శ్రుతి గర్భవతి అనే పుకార్లు వట్టివేనని.. పోస్టుమార్టం రిపోర్టులో ఏం రాలేదన్నారు. పోస్టుమార్టం నివేదిక, ముగ్గురి మొబైల్ ఫోన్లు, నీటి నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించామని తెలిపారు. కేసు విచారణ కొనసాగుతోందని స్పష్టం చేశారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శ్రీ భగవద్గీత కంఠస్థ పోటీలు

పెద్దపల్లి జిల్లా: : మంథని: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శ్రీభగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది కౌన్సిలర్ వేముల లక్ష్మీ సమ్మయ్య శిశు మందిర్ అధ్యాపకులు మరియు కమిటీ మెంబర్లు విశ్వహిందూ పరిషత్ మరియు సనాతన ధర్మ గీత ప్రచార సమితి నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సనాతన ధర్మ గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయస్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా కౌన్సిలర్ వేముల లక్ష్మీ సమ్మయ్య శిశు మందిర్ అధ్యాపకులు మరియు కమిటీ మెంబర్లు విశ్వహిందూ పరిషత్ మరియు సనాతన ధర్మ గీత ప్రచార సమితి నిర్వాహకులు కార్యక్రమం నిర్వహించడం జరిగినది గోదావరిఖని నిర్వాహకులు రాములు సత్యనారాయణ సమ్మయ్య యోగ మాస్టర్ మంథని నిర్వాహకులు కనుకుంట్ల స్వామి గర్రెపల్లి వెంకన్న కొత్త శ్రీనివాస్ గుప్తా ఇల్లందుల కిషోర్ మేడగొని రాజమౌళి గౌడ్ మరియు శిశు మందిర్ కృష్ణవేణి కాకతీయ ప్రభుత్వ గర్ల్స్ బాయ్స్ హై స్కూల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## బ్రహ్మశ్రీ బాల బ్రహ్మాచార్యులకి సన్మానం



కుకునూరుపల్లి, డిసెంబర్ 30,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం కుకునూరుపల్లి మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో సంఘ సభ్యులు భాలబ్రహ్మమును ఘనంగా సన్మానించి శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మా సంఘము సభ్యునికి రాష్ట్రస్థాయి కార్యదర్శిగా రావడం ఎంతో సంతోషంగా ఉన్నదని పలువురు పలువురు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహచారి, మండల అధ్యక్షుడు సుదర్శనచారి, నరసింహచారి, లక్ష్మణాచారి, ఆంజనేయులుచారి, సంతోష్ చారి, శ్రీనివాస్ ఆచారి, వెంకటేశంచారి రామదాసుచారి, రాజుచారి, శ్రీనివాస్ చారి సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నా... ఆశీర్వదించండి

### -ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి



నంగునూరు/సిద్దిపేట, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక):ఉపాధ్యాయుల ఆశీస్సులతో ఎమ్మెల్సీగా ఎన్నికైన తాను ఆరేళ్ల పాటు విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉపాధ్యాయుల ఆశీస్సులు కోరుతున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ రెడ్డి అన్నారు. గట్ల మల్యాల ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వ్యాసభట్టు దయానంద రాజు ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రఘోత్తమ రెడ్డి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి పోటీ చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఆరేళ్లుగా ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే కాక ప్రతి ఉపాధ్యాయునికి అందుబాటులో ఉన్నానని చెప్పారు. ఉపాధ్యాయుల తరపున, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసేందుకు మరోసారి తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

## మంచినీటి బోరింగ్ ని మర్మతు చేసి నిటి సమస్య తీర్చిన

### గామపంచాయతీ కార్యదర్శి-కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో మేకల నర్సయ్య ఇంటిముందు ఉన్న మంచినీటి చేతిపంపు చెడిపోవడం వలన నీటి సమస్యతో ఇబ్బంది పడుతుంటే గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మంచినీటి బోరును మరమ్మతు చేసినీటి సమస్యను తీర్చిన నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అజ్మీరా బాలు గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు ఏం డి.హస్సన్ కూడుతల గుణ శేఖర్ కోడూరు వినయ్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఏపూరి తిరుపతమ్మ

మునగాల - ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక )ఎట్టకేలకు కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక పూర్తయినది. ముందుగా వైఎస్ చైర్మన్ పదవిని ముస్లిమ్ అభ్యర్థి బషీర్ పేరు ఖరారు చేసినప్పటికీ చైర్మన్ ఖరారు కాకపోవడం విశేషం. గత కొంతకాలంగా కాళిగా ఉన్న చైర్మన్ పదవి ఈ సారి ఎస్సీ కి రిజర్వు కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో భారీఎత్తున తీవ్ర పోటీ నెలకొన్నప్పటికి నడిగూడెం మండలానికి చెందిన ఏపూరి తిరుపతమ్మను సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఆమె మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి కి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు పార్టీకి, కార్యకర్తలకు కట్టుబడి, రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నా.



## చలి తీవ్రత నుంచి నారుమడులను రైతులు రక్షించుకోవాలి

### :- మండల వ్యవసాయ అధికారి నరేష్



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్30(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి,అనాజీపూర్ గ్రామలలో సోమవారం వరి నారు మడులను మండల వ్యవసాయ అధికారి నరేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత చలి వాతావరణంలో వరి నారుమడులు చలి తీవ్రత వలన ఎరుపుగా మారటం, ఎదుగుదల సరిగ్గా లేకపోవటం వంటివి కనిపించే అవకాశం ఉంది.రైతులు వరి నారును చలి నుంచి కాపాడుకోవడానికి రాత్రి పూట నీళ్లు తీసి ఉదయం వేడి నీరు పెట్టటం ద్వారా నారు మడిని చలి నుంచి కాపాడుకోవచ్చు.రోజు ఉదయం నారు పై భాగాన తాడుతో గానీ కర్రతో గాని కదపటం ద్వారా మంచును తొలగించటం ద్వారా నారు ఎరుపు అవ్వటం తగ్గుతుందనీ పాలిథిన్ కవర్ ను నాలుగు కర్రల సయహ%శీ%తో నారును కప్పి ఉంచటం ద్వారా చలి తీవ్రత నుంచి నారు మడిని కాపాడుకోవచ్చన్నారు.చలి వలన నారు ఎరుపు అవ్వటం ,ఎదుగుదల సరిగ్గా లేకపోవటం జరుగుతుంది. నివారణ కోసం 19.19.19 ను 5 గ్రాములు లీటరు నీటిలో చెలమిన్ జింక్ సల్ఫేట్ ను 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం పొందవచ్చు. కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివారణ కోసం నాటు వేసే వారం ముందు ఒక ఎకర నారుమడికి ఒక కేజీ 3 జి గుళికలు మరియు 20-30 గ్రాముల కార్బెండేజిం కలిపి పలుచగా నీరువున్న నారు మడిలో చల్లి రెండు రోజులు నీరు తీయటం పెట్టడం గానీ చెయ్యవద్దుని తద్వారా నాటు వేసిన 20-30 రోజుల వరకు చీడ పీడలను నివారించవచ్చు ఇలాంటి సస్యరక్షణ చర్యలు చేపడితే నారుమడులను రక్షించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్,హా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల నైతిక అభివృద్ధి దేశాభివృద్ధి

### - క్రై స్వచ్ఛంద సంస్థప్రతినిధి జెర్ర ప్రతాప్, ఎంఈఓ సత్యనారాయణ



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్30(తెలంగాణ పత్రిక):మహిళల నైతిక అభివృద్ధి దేశ అభివృద్ధని,బాలికల చదువుతోనే సమాజ మార్పుకు నాంది, బాలికలు సామాజిక రుక్మాత్తులపై అవగాహన కలిగి ఉండాలని క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్, రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింలు, బాలల పరిరక్షణ అధికారి బూరుగుపల్లి రాజు అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో బాలల పరిరక్షణ, హక్కులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలలు మహిళ పై అనేక అరాచకాలు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నివారణ కోసం ప్రజలందరూ చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస అవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.అలాగే విద్యార్థులు, పిల్లలు మొబైల్ ఫోన్ చూడడం సర్వసాధారణమైందని వారు ఫోన్ లో ఏలాంటి యాప్ లు ఓపెన్ చేస్తున్నారు దేనికోసం ఉపయోగిస్తున్నారు ఫోన్ వలన అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. బాలలకు రాజ్యాంగం ప్రకారం వారికి హక్కులు చట్టాలు కల్పించబడ్డవి వాటిని పొందే అధికారం బాలలకు ఉన్నాయన్నారు. వారి హక్కులకు భంగం కలిగించకుండా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు.రాజ్యాంగం వారికి ముఖ్యంగా కొన్ని హక్కులను కల్పించింది. బాలలకుహాజీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు ,భాగస్వామ్యపు హక్కు వీటితోపాటు బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, చట్ట వ్యతిరేకంగాహా పిల్లల అమ్మకం కొనడం ,బాల్యవివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, జీవినియల్ జస్టిస్ యాక్ట్, పిల్లల రక్షణ కోసం వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే వరకు కష్టపడి చదవాలన్నారు.బాల కార్మికుల నిర్మూలన, బాల్యవివాహాలు జరిగితే కలిగే పరిణామాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని, మహిళల నైతిక అభివృద్ధే దేశాభివృద్ధి అని బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించారు. దేశంలో మొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే, అబ్దుల్ కలాంలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని పురుషులతో పాటు సమానంగ మహిళలు ఎదగాలని సూచించారు. కేజీబీవీ ఇన్చార్జి ఎస్ఓ శ్రీలత, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు కనక స్వామి, కొంగర శ్రీనివాస్, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి 15 వేల జరిమానా.. ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష..



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి 15,000 వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ తాను సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 25 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 25 మందికి 15,000 వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. జైలు శిక్ష పడిన అతని వివరాలు ఇలా ఉన్నాయి వర్గల్ మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన గోల్కొండ సత్యనారాయణ (52)కు రెండు రోజుల శిక్షను విధించినట్లు చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమకు సహకరించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సూచించారు.

### ప్రతి ఎకరాకు మానేరు సాగునీరు


## ఇవ్వకుంటే రైతుల పక్షాన యుద్ధమే

### - ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శీలం స్వామి



ముస్తాబాద్ డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక)సోమవరం రోజున మానేరు నీళ్లు రాని కాల్వ కింది రైతులందరిని తీసుకొని వెళ్లి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ముస్తాబాద్ మండల చివరి ఆయకట్ట గ్రామాలకు నీరు అందించి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని కోరారు.ముస్తాబాద్ మండలంలోని పంటలకు మానేరు నీళ్లు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శీలం స్వామి మాట్లాడుతూ..రైతులు కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని రైతుల ఇబ్బంది పెట్టొద్దని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు నీళ్ల ఇబ్బంది ఉండేది కాదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరం కాలం లోనే అన్నదాతలు సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.కడుపునిండా కాలమైన కాలువ ద్వారా అందరికీ నీరు ఇవ్వని పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది.నర్మల ఎగువ మానేరు కుడి కాల్వదార ముస్తాబాద్ మండల కెనాల్ చివరి ఆయకట్టు ప్రతి ఎకరానికి నీరు ఇవ్వకుంటే రేవంత్ రెడ్డి సర్కార్ కు వ్యతిరేకంగా రైతు ఉద్యమము ముస్తాబాద్ నుండి ప్రారంభమవుతుందని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు అక్కపెల్లి నారాయణ, సుంచు దేవయ్య, చెవుల బాలేల్లు, జంగం పెద్దులు, లోకం శ్రీను, బాలయ్య, రాజయ్య, బాబు, నర్సిలు, ఎడ్ల రాజు, పెద్దూరి యాదగిరి, లక్కిరెడ్డి యాదగిరి, బిట్ల రవి, లింగం, నారాయణ, బాలరాజు, పాల్గొన్నారు.

## పడి పూజకు రావాల్సిందిగా మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం



సంగారెడ్డి తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 30:- సదాశివపేట లో అయ్యప్ప దేవాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఇరుముడి ,అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి రావాల్సిందిగా మాజీ మంత్రి హరీష్ రావును సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , నాయకులు శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గురు స్వామి కోరారు మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో సోమవారం కలసి జనవరి 1 తారీఖున జరిగే మహా పడిపూజ కార్యక్రమం , చింత గోపాల్ గురు స్వామి షష్టిపూర్తి కార్యక్రమానికి రావాల్సిందిగా హరీష్ రావు ను కోరారు అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి హరీష్ రావు కు అందజేశారు కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యనారాయణ గౌడ్ స్వామి ,ప్రకాష్ స్వామి ,నాయుడు గురు స్వామి , సోమ శేఖర్ గురు స్వామి, రాము గురు స్వామి, సాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల,డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)సోమవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్ సేఫ్టీ ఆర్అండ్ బి,రవాణా, ఎన్.హెచ్ 63, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా సేఫ్టీ చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్పాట్ లను గుర్తించి సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదం నివారణ చర్యలు తీసుకొని ప్రమాదాలను తగ్గించాలని తెలిపారు.హైవే రోడ్లలో గాని ఆర్ అండ్ బి రోడ్డులో ప్రమాదాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్డు గుంతలను బావులను పూర్తిస్థాయిలో పూడ్చాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో టౌన్ లో స్ట్రీట్ లైట్లు సీసీ టీవీ కెమెరాలను స్పాట్లను గుర్తించి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు, బి ఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు ,రవాణా, మున్సిపల్ కమిషనర్ అధికారులు తదిరులు ,పాల్గొన్నారు.

## రిత్విక ఏషియన్ పెయింట్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఏఎంసి చైర్మన్



కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక):రిత్విక ట్రేడర్స్ వారి రిత్విక ఏషియన్ పెయింట్స్ నూతన క్యాలెండర్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆవిష్కరించారు .కేసముద్రం లోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో నిర్వాహకులు పులిగిల్ల ప్రశాంత్ నిర్వహిస్తున్నటువంటి రిత్విక ఏషియన్ పేరెంట్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ను సంజీవరెడ్డి ఆవిష్కరించి, వ్యాపారం లావాదేయకంగా సాగాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి,దామర కొండ ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్ల గౌడ్,చందా గోపి,పెద్ద గోనె శ్రీను మరియు అంబేద్కర్ సంఘం మండల వర్కింగ్ ఏలియా, యాదగిరి,బనిశెట్టి సత్తి,సామల ఉపేందర్,అసిన్, రాపాక సురేష్,వేల్పుగొండ అనిల్,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలు నేపథ్యంలో హత్య నిందితునికి జీవిత ఖైదు, ఐదు వేల రూపాయల జరిమాన

జగిత్యాల,డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బార్లపాటి రాజేశ్వర్ అదే గ్రామానికి చెందిన బెల్లా పల్లె పోశెట్టీ కి మధ్యలో పాత కక్షలు ఉండేవి . విటిని మనుసులో పెట్టుకొని బార్లపాటి రాజేశ్వర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితుడు ఆయన పల్లె పోశెట్టీ ఒంటరిగా ఉన్న బార్లపాటి రాజేశ్వర్ ను గమనించిన తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన బార్లపాటి రాజేశ్వర్ మెట్పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. మృతుని బార్య పధ్మ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిదితుడు అయన బెల్లాల పల్లె పోశెట్టీ ని కోర్టులో హాజరు పరచడం జరిగింది. కేస్ ను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి నీలమ జిల్లా జడ్జి గారు నిదితుని కు జీవిత ఖైదు పాటు 5000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను ,ఎస్.ఐ వెంకట్ రావు కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## కొండపాక మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టులో సిరిసినగండ్ల విద్యార్థుల ప్రభంజనం



కొండపాక, డిసెంబర్ 30, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల స్థాయిలో నిర్వహించిన సాంఘిక సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభంజనం 30.12.2024 రోజు జరిగిన కొండపాక మండల స్థాయిలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసినగండ్ల విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ ,ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో వరుసగా పాశం నక్షత్ర, ఇరుకుళ్ల హేమ మరియు పుల్ల ఐశ్వర్య మరియు తెలుగు మాధ్యమంలో ప్రథమ, స్థానములో ఉళ్లెంగెల అనురాధ ద్వితీయ స్థానములో వంపు కావ్య మరియు సముద్రాల రవళి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీ పెద్ది విట్టల్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ యం రాజిరెడ్డి ,శ్రీ పి తిరుపతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 30:– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదిమంది ఐపీఎస్ అధికారులను అడిషనల్ ఎస్పీలుగా బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసిన నేపథ్యంలో నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా ను ప్రభుత్వం ప్రకటించింది. రాజేష్ మీనా ప్రస్తుతం రాజస్థాన్ రాష్ట్రం జోద్పూర్ కి చెందిన ఈయన 2022 ఐపీఎస్ బ్యాచ్ గా తెలంగాణకి వచ్చారు. హైదరాబాదులో తన సేవలను మరియు శిక్షణను పూర్తిగా అందిస్తున్న సమయంలో నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా ను ప్రభుత్వం నియమిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేసింది.

# వినోదం విషాదంగా మారకూడదు

## - జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తాం
## - నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి







సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలని.. వినోదం విషాదంగా మారకూడదని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ తెలిపారు. రాబోయే నూతన సంవత్సరం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ అధికారులు ప్రజలకు, పిల్లలకు వారి తల్లిదండ్రులకు సోమవారం తగు సూచనలు చేశారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ ,బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ , అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మైనర్ వాహనాలు నడిపి పట్టుబడితే వారి పైన వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని చెప్పారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై డాగ్స్ కార్డ్స్ మరియు ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. – అదేవిధంగా రాత్రి రోడ్ల పై కేకులు కట్ చేసినా, డిజే లు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై తగు చర్యలు తీసుకోబడును. – నూతన సంవత్సరం సందర్భంగ అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు మరియు నష్టపరిహారం పై చర్యలుంటాయి – నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటోలు పంపించిన, అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును. – ఈ నూతన సంత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకొనుటకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో 31 నాడు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నిర్వహించడం జరుగుతుంది. – ఈ నూతన సంత్సర వేడుకలలో భాగంగా తల్లి దండ్రులకు విజ్ఞప్తి ఏమనగా మీమీ పిల్లలతో యుక్తముగా కుటుంబ సమేతముగా ,మి మి ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలి. క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా అది మీ కుటుంబంలో తీరని దుఃఖం మిగులుస్తుంది మరియు ఏదైనా జరగరానిది జరిగితే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుంది ఇది గమనించగలరు. – మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దు. – ఒకరోజు ఆనందానికి భవిష్యత్తు అందాకారం చేసుకోవద్దు. – వేడుకలు ప్రశాంతంగా జరగడానికి



ప్రజలందరూ సహకరించాలి. – న్యూ ఇయర్ వేడుకల్లో డీజేలు నిషేధించడం జరిగింది, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం– మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించేవారిని గుర్తించేందుకుగాను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రధాన రోడ్డు మార్గాలు మరియు ఇతర రోడ్డు మార్గాలపై పోలీస్ బృందాలచే ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

## వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల,డిసెంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు.సోమవారం రోజు వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు.పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని సంఘటన స్థలానికి నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన పెంచాలన్నారు. తరుచూ రోడ్డు



ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా,బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ కి అనుసంధానం చేసే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ఎస్పీ ప్రారంభించారు,పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, బీసీ ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు కిరణ్ కుమార్, మన్మధరావు, గీత, మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి నీరు నిలువ ఉండడంపై ప్రజావాణిలో ఫిర్యాదు..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30:నిజామాబాద్ నగరంలోని 10వ వార్డు నాగారానికి సంబంధించిన టైలర్స్ కాలనీ లో మురికి నరు సరఫరా లేక ఎక్కడికి అక్కడ నిలువ ఉండడం వల్ల అక్కడే ఉంటున్న దాదాపు 50 కుటుంబాలు అనారోగ్యం పాలు అవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని ప్రజావాణిలో అందించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. ఈ సమస్యపై వార్డు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి గతంలో చాలా సార్లు తీసుకువెళ్లినట్టు స్థానికులు చెబుతున్నారు. అలాగే మంచినీటి కొరత ఉండడం వల్ల బోరు ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి కాబట్టి మున్సిపల్ అధికారులు టైలర్స్ కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ ప్రజల్ని ఈ సమస్యల నుంచి విముక్తి కలిగిస్తారని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్థానికులు లత, రేఖ, సుగుణ, లక్ష్మి, కవిత, జ్యోతి, దేవి, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు సహాయం

## దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు





తెలంగాణ పత్రిక,వేములపల్లి డిసెంబర్ 30: నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ.నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన లొండ.తిరుపతమ్మభర్త శ్రీరాములు (లేట్) అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ పేదరికం, దుర్భర స్థితిలో జీవన కొనసాగిస్తుంది.వారి కుటుంబానికి పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, టివిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్ల వెంకటేశ్వర్లు 50 కేజీల బియ్యం,రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కుటుంబాన్ని అండగా నిలిచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో అనేకమంది ఉన్నత స్థాయిలో ఉండి నిరుపేదలకు కనీస సహాయం చేయని పరిస్థితిలోఉన్నారు.ఆమనగల్లు గ్రామ వాసి మధ్యతరగతి కుటుంబానికి చెందిన దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు తాను పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని దృఢ సంకల్పంతో గత ఐదు సంవత్సరాల నుండి గ్రామంలో అనేక సేవలు...మహమ్మారి కరోనా సమయంలో గ్రామంలోని ప్రతి కుటుంబానికి కూరగాయలు,స్కూల్ విద్యార్థులకు షూ,అంగన్వాడి పాఠశాలకు సామాగ్రి, గ్రామంలోని యువత, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పేదరికం నిర్మూలించిన లక్ష్యంతో గ్రంథాలయం కట్టించారు, గ్రామంలో రాజకీయాలకు మతాలకతీతంగా అనేకమంది నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నా తాళ్ల వెంకటేశ్వర్లు కుటుంబానికి భగవంతుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో దీవించాలని కోరారు.తాజా మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీ ప్రవీణ్ కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు.అనిల్ కుమార్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోల సైదులు వార్డు మెంబర్ వల్లంపట్ల వెంకన్న (పటేల్) ముండ్ల లింగరాజు గోపి ఏర్కచర్ల ప్రేమ్ సాగర్ కొండ సాయి మధ్యబోయిన రామకృష్ణ కొడదల శంకర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు జానయ్య,మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి కళాశాలలో మాదకద్రవ్యాల వ్యసనం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## పాల్గొన్న చెన్నారావుపేట ఎస్సై రాజేశ్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి): జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల లో ఈరోజు 30-12-2024 సోమవారం రోజున నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యసనం మరియు సైబర్ నేరాల ప్రమాదాలపై విద్యార్థులకు మరియు కాలేజీ సిబ్బందికి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజేశ్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి పోకుండా, సరైన మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగానికి గల దుష్పరిణామాలు మరియు దీనికి సంబంధించిన చట్టాలను వివరించి, ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కుటుంబాలు, విద్యాసంస్థలు మరియు సమాజం కలిసి పనిచేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రసంగిస్తూ, డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తగా ఉండాలని, పాస్‌వర్డ్ భద్రత, వ్యక్తిగత సమాచారం రక్షణ, మరియు అనైతిక ఆన్‌లైన్ ప్రవర్తనలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం కలిగించి, సమాజాన్ని సురక్షితంగా మరియు ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంపై పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ , కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, వి. జానకి , వైస్ ప్రిన్సిపాల్ ,పి. శ్రీనివాసరావు , డీన్ అఫ్ అకాడమిక్ హమీద్ పాషా, వివిధ విభాగల ఆధిప తులు డాక్టర్ జోస్ మెర్రి, డాక్టర్ గౌతమి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. సందీప్, మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మురికి నీరు నిలువ ఉండడంపై ప్రజావాణిలో ఫిర్యాదు..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 30నిజామాబాద్ నగరంలోని 10వ వార్డు నాగారానికి సంబంధించిన టైలర్స్ కాలనీ లో మురికి నరు సరఫరా లేక ఎక్కడికి అక్కడ నిలువ ఉండడం వల్ల అక్కడే ఉంటున్న దాదాపు 50 కుటుంబాలు అనారోగ్యం పాలు అవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని ప్రజావాణిలో అందించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. ఈ సమస్యపై వార్డు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి గతంలో చాలా సార్లు తీసుకువెళ్లినట్టు స్థానికులు చెబుతున్నారు. అలాగే మంచినీటి కొరత ఉండడం వల్ల బోరు ఉన్న వాళ్ళ ఇంటికి వెళ్లి నీరు తీసుకురావాల్సిన పరిస్థితి కాబట్టి మున్సిపల్ అధికారులు టైలర్స్ కాలనీ పై ప్రత్యేక దృష్టి పెట్టి అక్కడ ప్రజల్ని ఈ సమస్యల నుంచి విముక్తి కలిగిస్తారని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేదంటే



ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లత,రేఖ,సుగుణ, లక్ష్మి,కవిత, జ్యోతి, దేవి పాల్గొన్నారు.

# అర్థరాత్రి వేడుకలకు అనుమతుల్లేవు.. హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు..

## ఎస్సైలు మురళీధర్-రమేష్ బాబు

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి/నెల్లికుదురు డిసెంబర్ 30: న్యూ ఇయర్ వేడుకలకు నేటి అర్థరాత్రి ఆరుబయట జరుపుకోవడానికి అనుమతుల్లేవని ఇనుగుర్తి నెల్లికుదురు ఎస్సైలు మురళీధర్- చిర్ర రమేష్ బాబులు తెలిపారు.ఈ మేరకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశించారన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన,మద్యం మత్తు లో అల్లర్ ల కు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.144 సిఆర్ పిసి అమలు లో ఉన్నందున బహిరంగ ప్రదేశాల లో ఐదుగురు అంతకన్న ఎక్కువ వ్యక్తులు గుమి గూడటం నిషేధమన్నారు.డిజె లు,ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టం ను వాడడం,నడి రోడ్ పై కేక్ లు కోసి అల్లర్లు చేయొద్దు.ద్వి చక్ర వాహనాల కు సైలెన్సర్ తీసేసి శబ్దాల తో హోరెత్తించడటం,బాణా





సంచా పేల్చడం తొ ప్రశాంత తకు భంగం కలిగి వృద్ధుల కు,చిన్న పిల్లల కు,రోగులకు,ఇబ్బంది కలుగుతుందని చెప్పారు.మహిళ ల పట్ల అసభ్యకరం గా ప్రవర్తించిన,ఈవ్ టీజింగ్ కు పాల్పడిన చర్యలు ఉంటాయన్నారు.తల్లిదండ్రులు పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# అత్యవసర సమయం మానవత్వం చాటుకున్న రమేష్ చల్గల్ రక్తదాతకు కృతజ్ఞతలు తెలిపిన చింత సుదీర్

జగిత్యాల జిల్లా తెలంగాణ దినపత్రిక ప్రతినిది జగిత్యాల మత శిశు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పుష్పలత బోత్కూర్, గ్రా మం దాస్తురాబాద్.మా, జన్నారం. కి చెందిన డెలివరి పెషేంట్ కి అత్యవసరంగా 2 యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం కావాలని జగిత్యాల బ్లడ్ బ్యాంక్ లో స్టాక్ లేకపోవడం తో చింత సుదీర్ ని సప్రదించంగా వెంటనే తమా గ్రూప్ లో వేయడం తో చల్గల్,గ్రామం. జగిత్యాలకు చెందిన రమేష్ అనే వ్యక్తి తన అమూల్యమయినా ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడటానికి సహాయ పడినదుకు చింత సుదీర్ తరపున పుష్పలత వారి కుటుంబ సభ్యుల తరపున జగిత్యాల జిల్లా రక్తదాతల తరపున మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తరపున లిరమేష్,చల్గల్ కి కృతజ్ఞతలు తెలిపారు.-రక్తదానం మహా ప్రాణదానం -రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

